## హర్మూజ్ మీదుగా వెళ్లే నౌకలపై టోల్ ఛార్జీ...
# స్పందించిన భారత్‌లోని ఇరాన్ ఎంబసీ

ఢిల్లీ: హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకల నుంచి 2 మిలియన్ డాలర్ల చొప్పున టోల్ ఫీజు విధించనున్నట్లు వస్తున్న వార్తలపై భారతదేశంలోని ఇరాన్ ఎంబసీ స్పందించింది. ఈ ప్రచారాన్ని ఇరాన్ దౌత్య కార్యాలయం ఖండించింది. ఫీజులకు సంబంధించి తమ అధికారులు ఎవరూ ఎటువంటి ప్రకటన చేయలేదని స్పష్టం చేసింది. కొందరు వ్యక్తులు చెప్పిన వ్యక్తిగత అభిప్రాయాన్ని ఇరాన్‌కు ఆపాదించారని తెలిపింది. ఈ మేరకు భారతదేశంలోని ఇరాన్ రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. కొంతమంది చెప్పిన వ్యక్తిగత అభిప్రాయాలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇలాంటి నిరాధారమైన వార్తలను ఎవరూ విశ్వసించవద్దని పేర్కొంది. వ్యక్తిగత అభిప్రాయాలతో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌కు సంబంధం లేదని తెలిపింది. హర్మూజ్ మీదుగా వెళ్లే నౌకల నుంచి 2 మిలియన్ డాలర్ల చొప్పున టోల్ ఫీజు వసూలు చేయనున్నట్లు ఇరాన్ పార్లమెంట్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యుడు అలాయుద్దీన్ బరూజెర్దిని ప్రకటించారని స్థానిక మీడియాలో వార్తలు వచ్చాయి. యుద్ధం కారణంగా ఖర్చులు పెరగడంతో ఈ ఛార్జీలు వసూలు చేయాల్సి వస్తోందని తెలిపింది.

## అదే జరిగితే సీమైన్స్ పెడతాం: అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్

ఢిల్లీ: అమెరికాకు ఇరాన్ మరోసారి గట్టి వార్నింగ్ ఇచ్చింది. అగ్రరాజ్యం భూతల దాడులకు దిగే అవకాశముందని, ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనంలోకి తీసుకోచ్చనే ప్రచారం సాగుతోంది. ఈ ప్రచారంపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ తీరం లేదా ద్వీపాలపై దాడి చేస్తే పర్షియన్ గల్ఫ్ అంతటా సీమైన్స్ పరుస్తామని ఇరాన్ డిఫెన్స్ కౌన్సిల్ హెచ్చరించింది. దీనితో గల్ఫ్ షిప్పింగ్ మార్గాలు, కమ్యూనికేషన్ లైన్లకు తీవ్ర అంతరాయం కలగవచ్చని రాయిటర్స్ కథనం పేర్కొంది. తమ తీరం నుంచే పర్షియన్ గల్ఫ్ ప్రాంత జలాల్లోకి సీమైన్స్ ప్రవేశపెట్టగలమని ఇరాన్ హెచ్చరించింది. దీనితో సుదీర్ఘకాలం గల్ఫ్ ప్రాంతమంతటా హర్మూజ్ జలసంధిలో నెలకొన్న పరిస్థితి ఉంటుందని పేర్కొంది. 1980లలో స్వల్ప సంఖ్యలో పరిచిన సీమైన్స్‌ను తొలగించడానికి 100 మైన్ స్వీపర్లు ప్రయత్నించి విఫలమైన విషయం మరిచిపోకూడదని ఇరాన్ గుర్తు చేసింది. ఇరాన్ చమురు ఎగుమతులకు ఖర్గ్ ప్రాంతం ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో ఖర్గ్‌ను ఆక్రమిస్తే ఇరాన్‌పై ఒత్తిడి తేవచ్చని అమెరికా భావిస్తోందని తెలుస్తోంది. ఇప్పటికే 4,500 మంది సెయిలర్లు, మెరైన్లను అమెరికా మోహరించింది. హెలికాప్టర్లు, ఎఫ్-35 ఫైటర్ జెట్స్, సాయుధ ల్యాండింగ్ వెహికిల్స్‌తో కూడిన బెటాలియన్‌ను కూడా పంపించింది.

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం
## డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నామని ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నామని వెల్లడించారు. ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు. "గత రెండు రోజులుగా అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు సానుకూలంగా జరిగాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇరుదేశాల మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని ఆదేశించాను" అని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో తాము శాంతికోసం కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. మరోవారం రోజుల పాటు చర్చలు జరిగే అవకాశం ఉందని అన్నారు. చర్చల ఫలితంపై ఆధారపడి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

## ఆ 30 నిమిషాల జూమ్ కాల్
## ఏపీ తలరాతనే మార్చేసింది: నారా లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న తన ప్రయత్నాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను. కానీ ఆయన నాకు సమయం ఇవ్వలేదు. అయినా పట్టువదలలేదు. టాటా గ్రూప్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన్ను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టకూడదని అడిగాను. అప్పటికే తాము ఇతర రాష్ట్రాలను పరిశీలిస్తున్నామని ఆయన వినయంగానే అయినా నిక్కచ్చిగా చెప్పారు. అయినా నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను. అది కేవలం ఆత్మవిశ్వాసం కాదు, మాకున్న దృఢ సంకల్పం" అని లోకేశ్ వివరించారు. సంవత్సరాలు గడిచాయని, 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయాన్ని అందించి, మరోసారి సేవ చేసే అవకాశం కల్పించారని లోకేశ్ తెలిపారు. "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం. 2024 సెప్టెంబర్ 22, ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఆదిత్య మిట్టల్‌తో నేను చేసిన 30 నిమిషాల జూమ్ కాల్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును శాశ్వతంగా మార్చివేసిందని నేను నమ్ముతున్నాను. ఆ కాల్ ఫలితంగానే, భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడులలో ఒకదాన్ని మనం సాధించగలిగాం. ఇదే వ్యాపార సౌలభ్యం అంటే.. ఇదే నూతన ఆంధ్రప్రదేశ్" అని లోకేశ్ గర్వంగా ప్రకటించారు. తన పాదయాత్ర అనుభవాన్ని పంచుకుంటూ, "2023లో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశాను. గంగాధర నెల్లూరులో మోహన అనే రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకునే మహిళను కలిశాను. ఆమె గత 30 ఏళ్లుగా అక్కడే బజ్జీలు అమ్ముతూ, భర్తను మద్యానికి కోల్పోయినా, సంపాదించిన ప్రతి రూపాయిని కూడబెట్టి ఇద్దరు పిల్లలను చదివించింది. 'మీకు నేనేం చేయాలి?' అని అడిగితే, 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని మేం ఇచ్చిన హామీకి ఆ తల్లే స్ఫూర్తి" అని లోకేశ్ భావోద్వేగంగా చెప్పారు. ఈ భూమిపూజ కార్యక్రమం తనకు చాలా ప్రత్యేకమని, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోగలుగుతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. "కఠోర శ్రమ, పట్టుదల, నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పుడు మనం ఇప్పటికే స్థిరపడిన రాష్ట్రాలతో పోటీ పడుతూ, దేశంలోనే నంబర్ వన్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారాం. ప్రపంచ స్థాయి కార్పొరేట్లను ఆకర్షించి, రికార్డు సమయంలో భూములు అప్పగించి, ప్రాజెక్టులు ప్రారంభించే మా సామర్థ్యానికి ఈ భూమిపూజే నిదర్శనం. అత్యాధునిక టెక్నాలజీ, హై-గ్రేడ్ స్టీల్ ఉత్పత్తిలో ప్రత్యేకత కలిగిన ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి వస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఒకటి" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు
## హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్: ఏవైనా ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన శాసనసభలో మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని అన్నారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్క సీజన్‌కే ఇస్తున్నారని ఆరోపించారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత రెండు బడ్జెట్‌లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బడ్జెట్‌లలో పెట్టారని గుర్తు చేశారు. కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్‌ను త్వరలో ప్రారంభిస్తామని చెప్పి గత బడ్జెట్‌లో చెప్పి ఈసారి ఆ ప్రస్తావన కూడా తేలేదని విమర్శించారు.

## అసెంబ్లీలో 'బియ్యం' రాజకీయం: ఎగుమతులపై
## హరీశ్ రావు సంచలన ఆరోపణలు..
## దీటుగా బదులిచ్చిన మంత్రి ఉత్తమ్!

హైదరాబాద్: రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందంటూ తెలంగాణ అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ఆరోపణలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వేల కోట్ల బ్యాంక్ ఫ్రాడ్, బంగారం స్మగ్లింగ్ వంటి సీబీఐ, ఈడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్ అనే వ్యక్తిని ప్రభుత్వానికి అడ్వైజర్‌గా ఎలా నియమించుకుంటారని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై తక్షణమే 'హౌస్ కమిటీ' వేయాలని డిమాండ్ చేసిన హరీశ్ రావు... ప్రభుత్వం చెబుతున్న పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి లక్ష్యం కేవలం 22,750 టన్నుల వద్దే ఎందుకు ఆగిపోయిందని నిలదీశారు. ఏడాది కాలంగా సుమారు 7,500 టన్నుల బియ్యం కాకినాడ పోర్టులో నిలిచిపోయి పురుగులు పడుతున్నాయని, వాటాల బేరసారాలు కుదరకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. ఒకవేళ ప్రభుత్వం పారదర్శకంగా ఉంటే తాము చేసే ఆరోపణలపై విచారణకు సిద్ధపడాలని సవాల్ విసిరారు. హరీశ్ రావు చేసిన ఈ ఆరోపణలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిప్పికొట్టారు. ఇవన్నీ కేవలం నిరాధారమైన ఆరోపణలని, ప్రతిపక్ష నేతలు సిఫార్సు చేసిన వారికి పదవులు దక్కలేదనే అక్కసుతోనే సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. హరీశ్ రావు ప్రస్తావించిన ప్రేమ్ చంద్ గార్గ్‌కు ఫిలిప్పీన్స్ బియ్యం ఎగుమతులకు ఎటువంటి సంబంధం లేదని, ఇది పూర్తిగా తెలంగాణ, ఫిలిప్పీన్స్ ప్రభుత్వాల మధ్య జరిగిన అధికారిక ఒప్పందమని స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం కారణంగానే ఎగుమతుల్లో కొంత జాప్యం జరిగిందని, అయితే అక్కడ అన్ని దిగుమతులపై ఆంక్షలు ఉన్నప్పటికీ కేవలం తెలంగాణ బియ్యానికి మాత్రమే మినహాయింపు లభించిందని వివరించారు. కేవలం ఒక షిప్‌మెంట్ మాత్రమే కాకినాడ పోర్టులో నిలిచిపోయిందని, అంతకు మించి అక్రమాలు ఏవీ జరగలేదని మంత్రి సభలో స్పష్టమైన వివరణ ఇచ్చారు.

## పశ్చిమాసియా సంక్షోభంతో భారత్‌కు
# ఊహించని సవాళ్లు ఎదురయ్యాయి

ఇప్పటికే సభకు వివరించారని గుర్తుచేశారు. ఈ సంక్షోభానికి త్వరగా పరిష్కారం కనుగొనాలని ప్రపంచ దేశాలన్నీ కోరుకుంటున్నాయని తెలిపారు.

ఇంధన సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

భారత్‌కు అవసరమైన ముడిచమురు, గ్యాస్, ఎరువులు వంటివి పెద్ద మొత్తంలో హర్మూజ్ జలసంధి నుంచే వస్తాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. యుద్ధం కారణంగా ఈ మార్గంలో నౌకల రాకపోకలు సవాలుగా మారాయని అన్నారు. "అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడకుండా మా ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది" అని ఆయన వివరించారు. దేశం తన ఎల్పీజీ అవసరాల్లో 60 శాతం దిగుమతి చేసుకుంటున్నందున, సరఫరాలో అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని దేశీయ వినియోగదారులకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని కూడా పెంచుతున్నట్లు చెప్పారు.

వ్యూహాత్మక చర్యలతో పెరిగిన ఇంధన భద్రత

గత 11 ఏళ్లలో ఇంధన భద్రత కోసం తమ ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక చర్యలను ప్రధాని మోదీ వివరించారు. గతంలో కేవలం 27 దేశాల నుంచి ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ వంటివి దిగుమతి చేసుకోగా, నేడు 41 దేశాల నుంచి దిగుమతి చేసుకునే స్థాయికి చేరామని తెలిపారు. సంక్షోభ సమయాల కోసం ముడి చమురు నిల్వలకు ప్రాధాన్యత ఇచ్చామని, ప్రస్తుతం దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని 64 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పెంచేందుకు పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఇవి కాకుండా ఆయిల్ కంపెనీల వద్ద ఉండే నిల్వలు అదనమని అన్నారు. చమురు, గ్యాస్ సరఫరాలు నిరంతరాయంగా కొనసాగేలా వివిధ దేశాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, గల్ఫ్, ఇతర సముద్ర మార్గాలను నిశితంగా గమనిస్తున్నామని మోదీ పేర్కొన్నారు.

పరిస్థితులు ఆందోళనకంగా ఉన్నాయి

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ సంక్షోభం భారత్‌కు ఆర్థిక, జాతీయ భద్రత, మానవతా పరమైన సవాళ్లను సృష్టిస్తోందని వివరించారు. "యుద్ధంలో చిక్కుకున్న దేశాలతో, దాని ప్రభావానికి గురైన దేశాలతో భారత్‌కు విస్తృతమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. మనకు అవసరమైన ముడి చమురు, గ్యాస్‌లో సింహభాగం ఈ ప్రాంతం నుంచే దిగుమతి అవుతోంది. ఇతర దేశాలతో మన వాణిజ్యానికి ఈ ప్రాంతం ఒక ముఖ్యమైన మార్గం కూడా. అందువల్ల, ఈ యుద్ధం మనపై తీవ్ర ప్రభావం చూపుతోంది" అని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సుమారు కోటి మంది భారతీయులు నివసిస్తూ, పనిచేస్తున్నారని, అలాగే వాణిజ్య నౌకల్లో పనిచేసే భారత సిబ్బంది సంఖ్య కూడా చాలా ఎక్కువని, ఈ కారణాల వల్ల భారత్ ఆందోళన సహజంగానే ఎక్కువగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

ప్రవాస భారతీయుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం

సంక్షోభ ప్రాంతాల్లోని భారతీయుల భద్రత, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. "యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ప్రభావిత దేశాల్లోని ప్రతి భారతీయుడికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నాం. నేను స్వయంగా రెండు దఫాలుగా చాలా పశ్చిమాసియా దేశాల అధినేతలతో ఫోన్‌లో మాట్లాడాను. భారతీయులకు పూర్తి భద్రత కల్పిస్తామని వారంతా హామీ ఇచ్చారు" అని తెలిపారు. దురదృష్టవశాత్తు కొందరు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు గాయపడ్డారని చెబుతూ, వారి కుటుంబాలకు అవసరమైన మద్దతు అందిస్తున్నామని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూస్తున్నామని వివరించారు.

ఇప్పటికే 3,75,000 మందికి పైగా భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని, ఒక్క ఇరాన్ నుంచే 700 మంది మెడికల్ విద్యార్థులతో సహా వెయ్యి మంది వచ్చారని తెలిపారు. గల్ఫ్ దేశాల్లోని భారతీయ పాఠశాలల్లో 10, 12వ తరగతి పరీక్షలను సీబీఎస్ఈ రద్దు చేసిందని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

### రైతులపై ప్రభావం పడకుండా చర్యలు

పశ్చిమాసియా సంక్షోభం రైతులపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. "రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలు దేశంలో పుష్కలంగా ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు వేయడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం. గత కొన్నేళ్లుగా మేం తీసుకున్న చర్యల వల్ల వివిధ మార్గాల్లో ఎరువుల దిగుమతి సాధ్యమైంది. రైతులకు 'మేక్ ఇన్ ఇండియా' ఎరువుల ప్రత్యామ్నాయాన్ని కూడా ఇచ్చాం" అని ఆయన వివరించారు. డీజిల్‌పై ఆధారపడటాన్ని తగ్గించేందుకు రైతులకు 22 లక్షలకు పైగా సోలార్ పంపులను అందజేసినట్లు గుర్తుచేశారు.

ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రత్యామ్నాయాలు

ఇలాంటి క్లిష్ట సమయాల్లో ఇథనాల్ బ్లెండింగ్‌పై భారత్ దృష్టి సారించడం సత్ఫలితాలనిస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. "ఇథనాల్ బ్లెండింగ్ కారణంగా మనం ఇప్పుడు ఏటా 4.5 కోట్ల బ్యారెళ్ల చమురు దిగుమతిని ఆదా చేస్తున్నాం" అని వెల్లడించారు. ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలకు 15,000 ఈ-బస్సులను అందజేశామని తెలిపారు. పశ్చిమాసియా ఇంధన అవసరాలకు ప్రధాన వనరు అయినప్పటికీ, అక్కడి అంతరాయాల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, భారత ఆర్థిక వ్యవస్థ పునాదులు చాలా బలంగా ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రసాయనాలు, ఫార్మా, పెట్రోకెమికల్స్ వంటి రంగాలకు అవసరమైన దిగుమతుల కోసం ప్రత్యామ్నాయ వనరులను అన్వేషిస్తున్నట్లు, అలాగే భారతీయ వస్తువులను ప్రోత్సహించడానికి కొత్త ఎగుమతి మార్గాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

## గ్యాస్ సంక్షోభానికి చెక్... ఎల్పీజీకి బదులు పీఎన్జీ!

అమరావతి: రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న సమస్యలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించడమే సరైన మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ అందించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టం, టెక్నాలజీ వినియోగం వంటి అంశాలపై ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, గ్యాస్ సంక్షోభాన్ని విద్యుత్ రంగానికి ఒక అవకాశంగా మలుచుకోవాలని, ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్ల వంటి వాటి వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణకు 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం 60 వేల మంది మాత్రమే వినియోగించుకుంటున్నారని అధికారులు వివరించగా.. దీనిని 100 శాతం వినియోగంలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం 10 వేల కొత్త పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా లక్ష్యం నిర్దేశించారు. నిలిచిపోయిన శ్రీకాకుళం - కాకినాడ పైప్‌లైన్ పునరుద్ధరణ కోసం కేంద్ర మంత్రికి తక్షణమే లేఖ రాయాలని చెప్పారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు అవసరమైన ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలన్నారు. వాణిజ్య రంగంలో సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు 'నేచురల్ గ్యాస్ పాలసీ'ని వచ్చే కేబినెట్ సమావేశం ముందుకు తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీలు, అన్న క్యాంటీన్లు, హోటళ్లకు ప్రాధాన్యతా క్రమంలో ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేయాలన్నారు. గత ఐదు రోజులుగా గృహావసరాలకు రోజుకు సగటున 1.80 లక్షల సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని, మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు.

### పంట నష్టంపై మార్చి 26లోగా నివేదిక

అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో జరిగిన పంట నష్టంపై ప్రాథమిక వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 26వ తేదీలోగా పంట నష్టంపై పూర్తిస్థాయి అంచనాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో జీఎస్‌డీపీ 40 శాతం, ఉత్పాదన 71 శాతం పెరిగిన నేపథ్యంలో పంటల నిర్వహణ, పంటల మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

### పాలనలో టెక్నాలజీ వినియోగంపై ప్రశంస

టెక్నాలజీ వినియోగంతో అన్ని రంగాల్లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని, దీనికి తిరుమలలో పెరిగిన దర్శనాల సంఖ్యే నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో తిరుమలలో క్యూలైన్ల నిర్వహణ మెరుగుపడిందని, భక్తుల నిరీక్షణ సమయం తగ్గి దాదాపు 20 శాతం అదనపు దర్శనాలు సాధ్యమయ్యాయని వివరించారు. అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటుతో ప్రసాదం నాణ్యత పెరిగిందని, భక్తులు, శ్రీవారి సేవకుల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన శాఖలు కూడా మెరుగైన ప్రజా సేవల కోసం ఏఐ ఇంటిగ్రేషన్‌పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీటీవీల ద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంతో సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెంచేలా చూడాలని, ఇందుకు పొరుగు రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్రంలో బ్యాండ్ విడ్త్ పెంచాలని, ప్రభుత్వ శాఖలు డేటాను సమర్థంగా వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో
# మరో కీలక ముందడుగు

మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దీని ద్వారా ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభించడం అనేది ఈ ప్రాంత యువతకు గొప్ప వరం. ఆంధ్రప్రదేశ్‌పై, మా ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇంత భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, సీఈఓ దిలీప్ ఉమెన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కర్బన ఉద్గారాలను (కార్బన్ ఫుట్‌ప్రింట్) పరిమితం చేసేలా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారని తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న సంస్థలను మేం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం" అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, హోం మంత్రి అనిత, ఇతర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే
# రూ. 4,571 కోట్లు ఉంది

మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ చేయబోతున్నట్లు ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని, అందులో ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే రూ. 4,571 కోట్లు ఉందని భట్టి విక్రమార్క వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బకాయిలను మానవతా కోణంలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రిటైర్మెంట్ ప్రయోజనాలను కూడా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, వాటిని కూడా త్వరలోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అలాగే ఉద్యోగుల కోసం క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కూడా అందజేశామని గుర్తుచేశారు.

## హైదరాబాద్ ను మూడు ప్రత్యేక
# జోన్లుగా విభజిస్తున్నాం

మొదటి పేజి తరువాయి



నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు మరియు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యంగా శామీర్‌పేట, మేడ్చల్ వైపు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక కారిడార్లు నిర్మిస్తామని, దీని కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలతో మాట్లాడి భూసేకరణ చేస్తున్నామని పేర్కొన్నారు. మెట్రో రైలు విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ ముందుకు రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వమే రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకుందని, త్వరలోనే మరో 76 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తామని భరోసా ఇచ్చారు. నగర సుందరీకరణలో భాగంగా మూసీ నది పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరిస్తే మూసీ సుందరీకరణ వేగంగా పూర్తవుతుందని రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే 30 వేల ఎకరాల్లో అత్యాధునిక 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని, గతంలో గుజరాత్ అభివృద్ధి కోసం అన్ని పార్టీలు ఎలాగైతే కలిశాయో, హైదరాబాద్ అభివృద్ధి కోసం కూడా ప్రతిపక్షాలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## విజయమ్మ లేఖ నిజం..
## దమ్ముంటే జగనే సమాధానం చెప్పాలి

మొదటి పేజి తరువాయి

వివేకానంద రెడ్డి హత్య కేసును పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఆస్తుల వివాదాన్ని తెరపైకి తెస్తున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి వైఎస్ విజయమ్మ విడుదల చేసిన లేఖలోని ప్రతి అక్షరం నిజమని, దమ్ముంటే ఆ లేఖపై జగనే నేరుగా మాట్లాడాలని సవాల్ విసిరారు. సోమవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైసీపీ నేతలపై అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఆస్తుల కోసం కాదు.. న్యాయం కోసమే పోరాటం

వివేకానంద రెడ్డిది హత్య అని తాను నిజం మాట్లాడటమే నేరమైందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. "నిజం చెప్పినందుకే నాపై ఇంతగా విరుచుకుపడుతున్నారు. వివేకా హత్య కేసులో సాక్షి మీడియా ఏడు గంటల పాటు గుండెపోటు అని ఎందుకు ప్రచారం చేసిందో చెప్పే ధైర్యం వైసీపీ నేతలకు లేదు. దానికి సమాధానం చెప్పాల్సింది అవినాష్ రెడ్డి, సాక్షిని నడుపుతున్న భారతీ రెడ్డి. ఆ విషయంపై మాట్లాడలేక, ఆస్తులంటూ కొత్త వివాదాన్ని సృష్టిస్తున్నారు," అని షర్మిల విమర్శించారు. తాను ఆస్తుల కోసం పాకులాడుతున్నట్టు, చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారినట్టు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని అన్నారు. తన పోరాటం ఆస్తుల కోసం కాదని, ఒకవేళ అదే తన అజెండా అయితే తెలంగాణలో కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోనే పార్టీ పెట్టేదాన్నని స్పష్టం చేశారు. జగన్‌తో తాను సంతకం చేసిన ఎంఓయూ పత్రాలను ఇన్నాళ్లూ కోర్టుకు సమర్పించలేదని, కేవలం జగన్ తన తల్లిపై కేసు వేయడం వల్లే ఆ పత్రాలు బయటకు వచ్చాయని వివరించారు.

విజయమ్మ లేఖ వాస్తవం.. దమ్ముంటే కాదనమనండి

తన తల్లి విజయమ్మ విడుదల చేసిన లేఖపై వైసీపీ సైతాన్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారాన్ని షర్మిల తిప్పికొట్టారు. "విజయమ్మ అంటే రాజశేఖర్ రెడ్డి గారిలో సగం. ఆయన ఆశయాలకు సజీవ రూపం. అలాంటి వ్యక్తి, నలుగురు బిడ్డలకు ఆస్తి సమానంగా పంచాలన్నది రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశమని, జగన్ అన్యాయం చేస్తున్నాడని లేఖలో స్పష్టంగా రాశారు. ఈ గోబెల్స్ ప్రచారం ఆపాలని కూడా చెప్పారు. ఇకనైనా డీసెన్సీ ఉన్నవాళ్లు ఎవరూ ఈ విషయం మాట్లాడరు. ఇంకా మాట్లాడుతున్నారంటే, మొరగడం కుక్కల నైజం అనుకోవాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ లేఖలోని సంతకం తన తల్లిది కాదని, ఒత్తిడితో పెట్టించానని వైసీపీ ప్రచారం చేస్తోందని, నిజంగానే ఆ సంతకం ఆమెది కాకపోతే విజయమ్మే స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. జగన్ అయినా తన తల్లితో మాట్లాడించి నిజానిజాలు చెప్పించొచ్చు కదా అని నిలదీశారు.

దమ్ముంటే జగనే మాట్లాడాలి

ఈ ఆస్తుల వివాదం పూర్తిగా వ్యక్తిగతమైనదని, దీనిపై మాట్లాడాల్సింది జగన్మోహన్ రెడ్డి అని షర్మిల అన్నారు. "ఇది జగన్ వ్యక్తిగత, ఆస్తులకు సంబంధించిన విషయం. దీనిపై ఆయన పార్టీ నేతల చేత, సోషల్ మీడియా సైన్యం చేత ఎందుకు మాట్లాడిస్తున్నారు? రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశం, ఇద్దరం కలిసి సంతకాలు చేసిన ఎంఓయూ గురించి తెలిసిన జగన్ మాట్లాడాలి కదా? అంటే, ఆయనకు మాట్లాడే దమ్ము లేక ఇతరుల వెనుక దాక్కుంటున్నారని అనుకోవాలా?" అని షర్మిల ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం ప్రత్యేక హోదాను, పోలవరాన్ని తాకట్టు పెట్టి మోదీకి దత్తపుత్రుడిగా మారింది జగనేనని, తాను కాదని ఆమె ఆరోపించారు.

వైసీపీ నేతలపై తీవ్ర వ్యాఖ్యలు

రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసమే తాను, తన తల్లి రాజకీయాల్లో ఉన్నామని, జగన్‌లా స్వార్థ రాజకీయాలు చేయడం లేదని షర్మిల అన్నారు. ఫ్రంట్ పేజీలో రాజశేఖర్ రెడ్డి గారి ఫోటో వేసుకుని సత్యమేవ జయతే అని చెప్పుకునే సాక్షి పత్రికకు నిజం పట్ల గౌరవం లేదని విమర్శించారు. జగన్‌కు నిజం వైపు నిలబడే ధైర్యం లేకపోవడం వల్లే తన పార్టీలోని నాయకులతో తనపై విమర్శలు చేయిస్తున్నారని షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వాళ్లను నాయకులు అనాలో, కుక్కలు అనాలో మీరే అనుకోండి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్నది జగనే అని, ఆయన దర్శకత్వంలోనే ఈ నాటకం నడుస్తోందని ఆమె ఆరోపించారు.

# సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటమే భగత్ సింగ్ ఘనమైన నివాళి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 23. (లోకల్ గైడ్). బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ దేవ్ ల ఆశయ సాధన లో యువత ముందు ఉండడమే ఘనమైన నివాళి అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్ అన్నారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో నెహ్రూగంజ్ అమాలి యూనియన్ కార్యాలయం దగ్గర షహీద్ భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవ్ 95 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాణాలను దేశం కోసం తృణ ప్రాయంగా అర్పించిన రోజు అని అన్నారు. అంతరాలు, వివక్షతలు లేని,శ్రమ దోపిడీ లేని సమ సమాజం కావాలని పోరాడి ఒరికొయ్యలకు ఊయల లూగిన విప్లవ వీర కిశోరాలు , నిజమైన దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ గురు , సుఖదేవ్ లు అని కొనియాడారు.ఏదైనా నమ్మే ముందు దానిని ప్రశ్నించాలని, విచక్షణతో ఆలోచించడం ముఖ్యమని, మతం అనేది మనిషి బలహీనతకు సంకేతం అని, మనుషులను విడదీసే వ్యవస్థను భగత్ సింగ్ తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు. నిజమైన స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలకులు వెళ్ళిపోవడం కాదు, సామాన్యుడు, కార్మికుడు, రైతు... ప్రతి ఒక్కరూ దోపిడీకి గురికాకుండా జీవించగలగడం అని నమ్మిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు.వారి ఆశయాల కొనసాగింపులో పనిచేద్దాం. ప్రజలను దోపిడీ చేస్తున్న పాలకుల విధానాలపై పోరాడుదామని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. వారి స్ఫూర్తితో నేడు అమెరికన్ సామ్రాజ్యవాదం కు వ్యతిరేకంగా యుద్ధాలు వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో యువతను కదిలించి ఉద్యమాలకు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు సలివోజు సైదాచారి హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఆవురేష్ మారయ్య కార్యదర్శి లక్ష్మీపతి సభ్యులు వీరబాబు, దూదిమెట్ల వెంకన్న జగదీష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థలంపై ఆక్రమణ అధికారుల నిర్లక్ష్యం పై గ్రామస్తుల ఆగ్రహం



మిడ్జిల్ మార్చి 23(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం రాణిపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలం ఆక్రమణకు గురవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పాఠశాల భూమిని అక్రమంగా ఆక్రమించి, ఆ ప్రాంగణంలో కాంపౌండ్ గోడ నిర్మించడంతో పాటు ఇల్లు, హోటల్ నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పాఠశాల ఆవరణ ఇలా కుదించబడటం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పిల్లలకు ఆడుకునే స్థలం లేకుండా పోవడం, భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉండడం వంటి అంశాలు పరిస్థితిని మరింత ఆందోళనకరంగా మారుస్తున్నాయి.సోమవారం రాణిపేట గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు మండల అధికారులకు ఫిర్యాదు చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో గీతాంజలి స్పందించి, సంబంధిత అధికారులతో స్థలాన్ని సర్వే చేయించి, ఖచ్చితమైన హద్దులను నిర్ణయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.అలాగే ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, పాఠశాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని విద్యాసంస్థకు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే ఇటువంటి ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.




# కల్లూరులో రన్ ఫర్ జీసస్ పోస్టర్ ఆవిష్కరణ విశ్వాస సందేశంతో ర్యాలీకి పిలుపు

**ఏప్రిల్ 4న "రన్ ఫర్ జీసస్" భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చిన రెవరెండ్ ఏనోష్ కుమార్**



కల్లూరు, మార్చి 23 :లోకల్ గైడ్ :మండల ఐక్య క్రైస్తవ సమైక్య, అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోష్ కుమార్ సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కల్లూరులోని టిజిఎం వర్షిప్ సెంటర్‌లో మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన క్రైస్తవ నాయకులు సమావేశమై రన్ ఫర్ జీసస్ కార్యక్రమం విజయవంతానికి చర్చలు జరిపారు. ముఖ్య అతిథిగా హాజరైన రెవరెండ్ ఏనోష్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం యేసుక్రీస్తు సిలువ వేయబడిన త్యాగం, మరణం మరియు పునరుత్థానం సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటడం అని తెలిపారు. సమాజంలో ప్రేమ, శాంతి, సేవా భావం పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 4వ తేదీన నిర్వహించనున్న ఈ ర్యాలీ కల్లూరు ఎన్ఎస్పి క్రాస్ రోడ్ నుండి నూతన బస్టాండ్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో క్రైస్తవులు మాత్రమే కాకుండా అన్ని మతాల ప్రజలు పాల్గొని ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. విశ్వాసం, సోదరభావం, సమైక్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమం నిలవాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, నియోజకవర్గ అధ్యక్షులు పి.డి దాసు, కన్వీనర్ కెనడి రాజు, గౌరవ సలహాదారు టి. సంజీవరావు, కల్లూరు మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్, పెనుబల్లి మండల అధ్యక్షులు కోట దేవదానం, వేంసూర్ మండల అధ్యక్షులు మోదుగు ఓనేసిమ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, వైస్ ప్రెసిడెంట్ సుందర్ రాజు, జాన్ పరంజ్యోతి, ప్రధాన కార్యదర్శి రాయల తిమోతి, కోశాధికారి జీవన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కట్టా మహేష్, యెహోషువతో పాటు పలువురు దైవ సేవకులు హాజరయ్యారు.కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని నాయకులు సూచించారు. రన్ ఫర్ జీసస్ ద్వారా యేసుక్రీస్తు బోధనలు ప్రజలకు చేరవేయడమే కాకుండా సమాజంలో సానుకూల మార్పులకు దారితీయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.మొత్తంగా, కల్లూరులో జరగనున్న రన్ ఫర్ జీసస్ కార్యక్రమం విశ్వాసం, సమైక్యత మరియు సేవా భావానికి ప్రతీకగా నిలవనుందని స్థానిక క్రైస్తవ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గోపనపల్లిలో అక్రమ నీటి తరలింపు తీవ్ర తాగునీటి సంక్షోభం, ఎమ్మార్వోకు గ్రామస్థుల ఫిర్యాదు



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి మండలం పరిధిలోని గోపనపల్లి గ్రామంలో భూగర్భ జలాల అక్రమ వినియోగం, ట్యాంకర్ల ద్వారా నీటి తరలింపుల కారణంగా తీవ్ర తాగునీటి సంక్షోభం నెలకొంది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఈ సమస్యపై గ్రామస్థులు పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ పరిస్థితి మరింత విషమించిందని తెలిపారు. గ్రామ పరిధిలో పెద్దఎత్తున బోర్లు ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని వాణిజ్య అవసరాల కోసం తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ప్రభావంతో భూగర్భ జల మట్టాలు గణనీయంగా పడిపోయి బోర్లు ఎండిపోయాయి. ప్రస్తుతం 1200 నుంచి 2000 ఫీట్లు బోర్లు వేసినా నీరు అందని పరిస్థితి నెలకొంది. ఫలితంగా గ్రామ ప్రజలు రోజువారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు గ్రామస్థులు ట్యాంకర్లను అడ్డుకుని నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ తాత్కాలిక చర్యలకే పరిమితమైందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిపై సోమవారం (23-03-2026) గోపనపల్లి గ్రామస్థులు శేరిలింగంపల్లి ఎమ్మార్వో మహిపాల్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసి అక్రమ నీటి తరలింపును అరికట్టడంతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి విచారణ జరిపి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజు నాయక్, మూలగిరి శ్రీనివాస్, సురేందర్, శివకుమార్, వేణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు వేదికగా సీవా ఉగాది, వార్షికోత్సవ సంబరాలు

**బిసీవా వ్యవస్థాపకురాలు పారా జ్యోతి ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించారు.**



కుత్బుల్లాపూర్ మార్చి 23 (లోకల్ గైడ్ ప్రతినిధి)మహిళల సామాజిక ఆర్థిక సాధికారత సంఘం ఆధ్వర్యంలో ఉగాది పండుగతో పాటు వార్షికోత్సవ వేడుకలు రెండు రోజుల పాటు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మార్చి 21, 22 తేదీలలో ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన ఈ కార్యక్రమాలు మహిళల భాగస్వామ్యంతో విజయవంతంగా సాగాయి.ఈ వేడుకలను సీవా వ్యవస్థాపకురాలు పారా జ్యోతి ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నంది అవార్డు గ్రహీత రామ్‌కీ గరిగపాటి హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ఇతర అతిథులుగా శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షుడు నాగు, డాక్టర్ హరి నారాయణ, టి. రామకృష్ణ, నాగరాజు, ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుసుమ భోగరాజు, డాక్టర్ సీత సోమరా, జి. రవికుమార్, డాక్టర్ మెడిది వెంకటేశ్వర రావు మేడిది సుబ్బయ్య ట్రస్ట్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాటలు, నృత్యాలు, నాటికల ద్వారా మహిళలు మరియు బాలబాలికలు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమం అంతటా ఉత్సాహభరిత వాతావరణం నెలకొని, ప్రేక్షకులు సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు.అదేవిధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లలో హస్తకళా వస్తువులు, గృహ వినియోగ ఉత్పత్తులు ప్రదర్శించబడి సందర్శకులను ఆకట్టుకున్నాయి. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడంలో ఈ స్టాళ్లు ఉపయోగపడ్డాయి.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన వైద్య శిబిరం కూడా మంచి స్పందన పొందింది. మహిళలు, వృద్ధులు, స్థానిక ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఈ శిబిరం కీలక పాత్ర పోషించింది.ఇక వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలను సత్కరించి పురస్కారాలు అందజేశారు. తమ కృషితో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను గౌరవించడం ద్వారా సంఘం వారి సేవలను గుర్తించింది.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధి సమాజ పురోగతికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించి కుటుంబానికి, సమాజానికి తోడ్పడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సంఘం చేపడుతున్న కార్యక్రమాలు మహిళల సాధికారతకు దోహదపడుతున్నాయని అభినందించారు.ఈ వేడుకలు మహిళలలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా వారి ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచాయని పాల్గొన్న వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు సంఘం ప్రతినిధులు సంకల్పం వ్యక్తం చేశారు.సంబరాలు పురస్కరించుకుని నిర్వహించిన రెండు రోజుల కార్యక్రమానికి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నంది అవార్డు గ్రహీత. రామ్ కి గరగపర్తి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. మరియు అతిదులు శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షుడు నాగు ఈ సందర్భంగా మాట్లాడుతూ. పారా జ్యోతి వ్యవస్థాపకురాలు, సంస్కృతిక కార్యక్రమాలు పిల్లల లో సృజనత్మకట, ఆత్మవిశ్వాసం పెంపోందేస్తాయి అన్నారు దేశ సంస్కృతి నీ భవిష్యత్ తరాలకు అందించడానికి సంస్కృతి క కార్యక్రమలు చేపడతాము అన్నారు మహిళల సామాజికఆర్థిక సాధికారత సంఘం సీవ జి. ప్రియాంక ప్రోగ్రామ్ డైరెక్టర్,కె. దుర్గా దేవి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కరే నీరజ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలుసి. లక్ష్మీ శారద ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు,సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు

# అరెస్టులు అప్రజాస్వామికం బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పడుడాకుల




నారాయణపేట మార్చి 23(లోకల్ గైడ్):అసెంబ్లీ ముట్టడికి వెళు తున్న బిజెపి నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని నారాయణపేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షు డు పగుడాకుల శ్రీనివాసు లు,జిల్లా ఉపాధ్యక్షుడు కంచె శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారం టీలు 420 హామీలను ఆమ లు చేయాలనీ రాష్ట్ర అధ్యక్షు లు రామచందర్ రావు చేప ట్టిన దీక్షకు మద్దతుగా బయ లుదేరే బిజెపి నాయకులను సోమవారం ఉదయమే ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రభుత్వం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అవుతుందన్నా రు.ఇచ్చిన మాట నిలుపు కోవడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశా రు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా నిరంకుశంగా అరెస్టు లను వ్యతిరేకిస్తు న్నామని అన్నారు.ప్రతి ఒక్కరు ఖండిం చాలని కోరారు. అరెస్ట్ అయి న వారిలో నాయకులు పగుడాకుల శ్రీనివాసులు, కెంచే శ్రీనివాసులు, ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్, అబంగాపూర్ నర్సిములు, జాజాపూర్ విట్టల్‌రావు,మాజీ ఎంపీటీసీ ప్రభా కర్, బొమ్మన్ పాడ్ శ్రీనివాసు లు, నర్సిములు, కొల్లంపల్లి నాయకులు అంతారం భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి. ఎస్పీ వినీత్



నారాయణపేట మార్చి 23:(లోకల్ గైడ్):పదవ తరగతి పరీక్షల సంద ర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ స్కూల్, గర్ల్స్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చబడుతున్న తీరును సమీక్షించారు., పరీక్ష కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 43 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు వెళ్లే సమయం లో క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిం చాలని పరీక్ష కేంద్రాలకి సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించ రాదని, పరీక్షలు సజావుగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (సెక్షన్ 144) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో పరిసర ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడ కుండా చూడల న్నారు. పరీక్షల్లో అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలోని (100 మీటర్ల పరిధిలో) అన్ని ఫోటోకాపీ (జిరాక్స్) ఇంటర్నెట్ సెంటర్లను పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ కేంద్రాలు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.ఎస్పీ వెంట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు,ఎస్ బి.ఎస్సై నరేష్ సిబ్బంది ఉన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నారాయణపేట మార్చి 23:(లోకల్ గైడ్:నారాయణ పేట జిల్లా కేంద్రం లోని శ్రీ సాయి స్కూల్ పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో కొనసాగుతున్న పరీక్షా సరళిని ఆయన పరిశీలించా రు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా విద్యా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. సోమవారం నాటి పరీక్షకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని ఆరా తీశారు.

# గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులకు శిక్షణకు ఆదరణ కరువు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 23 : గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణకు ఆదరణ కరువైంది. పంచాయతీ వార్డు సభ్యులకు పరిపాలన అంశాలతో పాటు గ్రామాభివృద్ధి, ప్రభుత్వ పథకాలు, పంచాయతీ విధులు, నిధులపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల వారిగా ఎంపిక చేసి వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి) మండల పరిధిలోని అప్పాయిగూడెం రైతు వేదికలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు వార్డు సభ్యులు నామమాత్రంగా హాజరు కావడంతో అధికారులు శిక్షణ తరగతులను మ..మ.. అనిపిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులను మూడు గ్రూపులుగా విభజించి, ఒక్కో గ్రూపులో 116 మందికి పైగా చొప్పున వార్డు సభ్యులను చేర్చి మూడు విడతలుగా ఐదు రోజులు శిక్షణ ఇస్తున్నారు.మొదటి విడతలో భాగంగా సోమవారం నిర్వహించిన శిక్షణకు 116 మంది వార్డు సభ్యులు హాజరు కావాల్సి ఉండగా సగం మందికి అటు ఇటుగా మాత్రమే హాజరయ్యారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల పాలన పరమైన శిక్షణకు ఐదు రోజులు సమయం కేటాయించని వార్డు సభ్యులు ఐదు సంవత్సరాలు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంత చిత్తశుద్ధితో పని చేయగలుగుతారో అని వివిధ గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వార్డు సభ్యుల శిక్షణకు సభ్యులు హాజరు కాకపోవడం అంటే అది శిక్షణ లోపమా? శిక్షకుల లోపమా? అధికారుల లోపమా? అనే ప్రశ్న తలెత్తుతున్నాయి. నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలక మండలి సభ్యులతో అధికారులు సమన్వయం చేసుకుని శిక్షణ తరగతులను జయప్రదంగా నిర్వహించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# తెలంగాణలో నవోదయ విద్యాలయాల విస్తరణ పరిస్థితి ఏంటి..?

**పెద్దపల్లి, మంచిర్యాలపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



న్యూఢిల్లీ:లోకల్ గైడ్ :న్యూ ఢిల్లీ: దేశంలోని ప్రతి జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని కేంద్రం ప్రకటించినప్పటికీ, తెలంగాణలో ఆ లక్ష్యం ఇంకా పూర్తిగా అమలు కాలేదని, కొత్త జిల్లాల్లో నవోదయాల ఏర్పాటు ఎందుకు జరగడం లేదని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో ప్రతిపాదనలు ఉన్నాయా? ఉంటే అవి ఏ దశలో ఉన్నాయో వివరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో సోమవారం ప్రశ్నించారు. దీనికి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి సమాధానం ఇస్తూ దేశవ్యాప్తంగా నవోదయాల ప్రస్తుత పరిస్థితిని వివరించారు. తెలంగాణలో పరిమిత విస్తరణదేశంలో 689 జవహర్ విద్యాలయాలు ఉండగా..తెలంగాణలో మాత్రం ఈ పథకం విస్తరణ పూర్తి కాలేదు. రాష్ట్రంలో 16 నవోదయ విద్యాలయాలు మాత్రమే మంజూరై, వాటిలో 15 ప్రస్తుతం పనిచేస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, సిద్దిపేట తదితర జిల్లాల్లో ఇవి కొనసాగుతున్నాయి. అయినప్పటికీ మరికొన్ని జిల్లాలు ఇంకా ఈ అవకాశానికి దూరంగా ఉన్నాయి.

### కొత్త నవోదయాల మంజూరుపై కేంద్ర మంత్రి స్పష్టత ఇస్తూ..

రాష్ట్ర ప్రభుత్వాలు భూమి ఉచితంగా కేటాయించడం, తాత్కాలిక భవనాలు ఏర్పాటు చేయడం, మౌలిక వసతులు కల్పించడం వంటి షరతులు నెరవేరితేనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రతిపాదనలు కూడా ఈ ప్రమాణాలపైనే ఆధారపడి ఉన్నాయని వివరించారు.

# ప్రజలను చైతన్య పరిచిన స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు భూక్య సాయికుమార్ నాయక్ అధ్యక్షతన భగత్ సింగ్ 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . తోలుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . భారత స్వాతంత్ర్య సమర యోధుడు , ప్రఖ్యాత ఉద్యమకారుడు , ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచి విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చి భారత స్వాతంత్ర్యోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో భగత్ సింగ్ ఒకడు అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో తేజ సాయి కృష్ణ , రవికుమార్ , వంశీ , వినోద్ , నవీన్ , మహేష్ , యమునా , శృతి , కల్పన , జ్యోతి , ప్రియాంక , నాగమణి , శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు .

# చిన్నారులను ఆశీర్వదించిన సింగరేణి సర్పంచ్ - మేదరి టోనీ




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 23 : కారేపల్లి మండల కేంద్రంలోని కరెంట్ డీబి సెంటర్ లో గల చింతల రాము - రమ ల కుమార్తెల వోణి ల ఫంక్షన్ కి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కారేపల్లి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ ( టోనీ ). చిన్నారులు, వారి తల్లిదండ్రులతో సరదాగా కాసేపు ముచ్చటించి వారు ఏర్పాటు చేసిన అతిధ్యాన్ని స్వీకరించిన సర్పంచ్ టోనీ.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ భర్త పెద్దమ్మ సత్యం , గ్రామపంచాయతీ సెక్రటరీ నెహ్రూ , గ్రామ పెద్దలు తురక రాంబాబు , తురక నారాయణ , తాజుద్దీన్ , పెద్దమ్మ మల్లేష్ , గంగరబోయిన మురళి , మురళి సిద్దు , బోల్ల లచయ్య , ఆటో ప్రభాకర్ , స్థానికులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

మంగళవారం -24-మార్చి-2026

## కారేపల్లి మండలం లో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ విస్తృతపర్యటన

-పలు కుటుంబాలకు పరామర్శ



ఖమ్మం జిల్లా,కారేపల్లి:లోకల్ గైడ్, మార్చి 23 : ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన మాజీ జడ్పీటీసీ వాంకుడొత్ జగన్ నాయక్ సతీమణి జమున ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది. వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పాత కమలపురంలో గుండెపోటుతో మృతి చెందిన సర్పంచ్ తేజవత్ బాబురావు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆదే గ్రామానికి చెందిన కట్ల భద్రమ్మ ఇటీవల మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట ఎంపీటీసీల సంఘం మండల మాజీ అధ్యక్షుడు ధరవత్ పాండ్య నాయక్, మండల రైతుబంధు మాజీ కన్వీనర్ గుగులోత్ శ్రీను, ఇల్లెందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేశ్, టీడీపీ పాత కమలాపురం గ్రామ పంచాయతీ అధ్యక్షుడు కొత్త తిరుపతయ్య, కాటన్నీ రామారావు, తోటకూరి తిరుపతయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు, కొడిమళ్ల వెంకన్న, కొర్ర నాగేశ్వరరావు, తేజవత్ కిషన్, సపావట్ కోటి, పాతకమలాపురం యూత్ అధ్యక్షుడు భూక్య నందు, భూక్య రవి, శ్రావణ్, రాజేష్, కోటి, దారావత్ వెంకట్, గిరిజన సంఘం నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, బానోతు రాజేష్ నాయక్, ఎన్టీఆర్ సేవా సమితి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త వెంకట్ చౌదరి పాల్గొన్నారు.

## అంగోత్ రమేష్ కు సర్పంచ్ మత్రు నాయక్ సంతాపం

-క్వింట 25 కేజీ లా బియ్యం వితరణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 23 : సింగరేణి మండలం దుబ్బతండా గ్రామ పంచాయతీ లోని మేకలతండా గ్రామం నందు ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి మృతి చెందిన బానోత్ రమేష్ కు సర్పంచ్ మత్రు నాయక్ పూల జల్లులతో సంతాపం తెలియజేసినాడు. రమేష్ దశ దిన కార్యక్రమానికి సర్పంచ్ మత్రు నాయక్ తన దాతృత్వాన్ని చాటుకున్నాడు రమేష్ కుటుంబ సభ్యులకు " క్వింట 25 కేజీ లా " బియ్యన్ని వితరణ గా అందజేసినాడు. రమేష్ మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటును మిగిల్చింది, మన గ్రామ పంచాయతీ ప్రజలు ఒక్క మంచి వ్యక్తి నీ కోల్పోయినం అంటూ సర్పంచ్ వ్యాఖ్యణించినాడు. అలాగే భద్రాచలం కు చెందిన బానోత్ కృష్ణ తనవంతు గా రమేష్ కుటుంబానికి 25 కేజీ లా బియ్యన్ని సర్పంచ్ చేతులమీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేసినారు.అలాగే కార్యనిర్వహణ కార్యక్రమనీకి వచ్చిన బంధు మిత్రులు, గ్రామ ప్రజలనుండి యూవత ఒక్క చక్కని ఆలోచనతో " సేవ్ ది ఫండ్ కలెక్షన్ " పేరుతో దాతల నుండి విరాళాలు సేకరించి కుటుంబ సభ్యులకు అండగా నీలిచినా దుబ్బతండా గ్రామ పంచాయతీ యూవకులు. సేవ్ ద ఫండ్ కార్యక్రమన్నీ నిర్వహించినందుకు గాను యూవత ను సర్పంచ్ మత్రు ప్రత్యేక అభినందనలు తెలిపినాడు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ భూక్యా బాబీ, నాగ బాలాజీ, బాబురావు, బానోత్ రవి, అంగోత్ విజయ్, వినోద్, చక్రి, బిచ్చు, లచ్చిరామ్, గుగులోత్ చిట్టి బాబు, సాములు, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

-ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)

-తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలా లక్ష్మీనారాయణ




ఖమ్మం జిల్లా, కామేపల్లి : లోకల్ గైడ్, మార్చి 23 : ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా దేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ మరణించి 95 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో నిజమైన స్వాతంత్ర్యం లేదన్నారు. భగత్ సింగ్ లాంటి పోరాట చైతన్యం కలిగిన యువతరం ఈ దేశానికి అవసరం అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న తప్పుడు చట్టాల మూలంగా దేశ సంపద మొత్తం కార్పోరేట్ శక్తుల చేతిలోకి వెళ్లిందన్నారు. దేశ వనరులను, దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారులకు గంప గుత్తగా అప్పగించే దళారీ ప్రభుత్వాలను యువతరం ప్రశ్నించాలన్నారు. ఒకపక్క సామ్రాజ్యవాదం, మరొక పక్క పెట్టుబడిదారీ విధానం వారి మధ్య జరుగుతున్న ఆధిపత్యం మూలంగా మూడో ప్రపంచ యుద్ధానికి పరిస్థితులు దారితీస్తున్నాయన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించాల్సిన భారత ప్రభుత్వం అమెరికాకు తొత్తుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో చమురు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతూ ప్రజల జీవనం స్తంభించే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మరో పక్క రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతుందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలను చేసి అమలు జరపడంలో విఫలం అవుతున్నారన్నారు. దేశంలో స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం మరో స్వాతంత్ర్య ఉద్యమానికి యువత సిద్ధం కావాలన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాడి దేశ భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఖమ్మం జిల్లా నాయకులు కోల దర్గయ్య, కోటేష్, శేఖర్, గోపి, నాగులుమీరా, వెంకన్న, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో సీతారామ ప్రాజెక్టు కు అవసరమైన నిధులు కేటాయించాలి

-రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు భారీ నిరసన



ఖమ్మం జిల్లా, కామేపల్లి : లోకల్ గైడ్, మార్చి 23 : ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఏడు లక్షల ఎకరాల కు సాగు నీరు అందించే సామర్థ్యం ఉన్న సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన 11 వేల కోట్ల రూపాయల నిధుల్లో 2026-27 ఆర్థిక బడ్జెట్ లో కేటాయించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భూ నిర్వాసితులకు పరిహారం అందించాలి అని, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేస్తూ రైతులు భారీ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ రంగం కు నిధులు కేటాయింపులు తక్కువ చేయుడం, సీతారామ ప్రాజెక్టు కేవలం మూడు వందల ముప్పై ఆరు కోట్ల రూపాయలు కేటాయించడం దారుణం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నీటి పారుదల ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం లో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు 11 వేల కోట్ల రూపాయలు అంచనా వేసి రాష్ట్ర బడ్జెట్లో మాత్రం గత సంవత్సరం కేటాయింపులు 699 కోట్ల రూపాయల ఉంటే ఈ బడ్జెట్లో కేవలం మూడు వందల ముప్పై ఆరు కోట్ల రూపాయలు కేటాయించడం ప్రాజెక్టు పూర్తి చేయుటకు ప్రభుత్వం కు ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుంది అని అన్నారు, వ్యవసాయ రంగం కు కూడా గత బడ్జెట్ కంటే నిధులు కేటాయింపులు తక్కువ చేశారు అని బడ్జెట్ ప్రతిపాదనలు సవరించి సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు కేటాయింపులు పెంచాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సినీయర్ నాయకులు ఇంజం నాగభూషణం, అంబటి శ్రీనివాస్ రెడ్డి బాదావత్ శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు రాయల సత్యనారాయణ, కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు, నిర్వాసితుల సంఘం నాయకులు షేక్ షరీఫ్,, అర్జ రమేష్,, గడ్డం వీరన్న, వెంకట్రామిరెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు ధర్నాలు,సభలు, ర్యాలీలు, డీజే సౌండ్‌పై నిషేధం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చ్23:సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో మార్చి 24 ఉదయం 6 గంటల నుంచి ఏప్రిల్ 8 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఈ కాలంలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందుగా సంబంధిత ఏసీపీ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహించినా లేదా బంద్ పేరుతో సంస్థలను బలవంతంగా మూసివేయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు డీజే సౌండ్ వినియోగంపై పూర్తిగా నిషేధం విధించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మైక్ వినియోగానికి కూడా అనుమతి తీసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

## అశ్వారావుపేటలో 'బూడిద' రాజకీయం? కాలుష్యం సాకా? కక్ష సాధింపా? మున్సిపల్ ఎన్నికల ముగింపు - వేధింపుల ఆరంభం!

అధికార పార్టీ కనుసన్నల్లో ప్రభుత్వ యంత్రాంగం!

సామాన్యుడి బ్రతుకుదెరువుపై దెబ్బ!

ఒకే కంపెనీని మూసివేస్తే కాలుష్యం పోతుందా?




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అంటే అభిప్రాయ భేదాలు ఉండటం సహజం. కానీ, ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఆ పగను మనసులో పెట్టుకుని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని సామాన్యుల పొట్ట కొట్టడం అశ్వారావుపేట మున్సిపాలిటీలో చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో తమకు వ్యతిరేకంగా పనిచేశారన్న ఏకైక కారణంతో 'కాలుష్యం' పేరుతో ఒక సామాన్యుడి ఫ్లై యాష్ బ్రిక్స్ కంపెనీని మూసివేయించడం వెనుక ఉన్న 'బూడిద రాజకీయం' ఇప్పుడు బహిర్గతమైంది. కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట, అల్లూరి సీతారామరాజు నగర్‌కు చెందిన ఒక వ్యక్తి పేరాయిగూడెంలో ఎన్నో ఏళ్లుగా ఫ్లై యాష్ బ్రిక్స్ కంపెనీ నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. అయితే, ఇటీవలి మున్సిపల్ ఎన్నికలలో అధికార పార్టీకి మద్దతు ఇవ్వలేదన్న నెపంతో, మున్సిపల్ అధికారులను పావులుగా వాడుకుని ఆ కంపెనీకి నోటీసులు ఇచ్చి మూసివేయించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దుమ్ము, ధూళి వస్తోందన్నది అధికారుల సాకు. కానీ, అసలు కారణం రాజకీయ విద్వేషమేనని స్థానికులు బాహాటంగానే విమర్శిస్తున్నారు.నిబంధనలు సామాన్యుడికేనా? బడా కంపెనీలకు వర్తించవా?అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో కేవలం ఈ ఒక్క ఫ్లై యాష్ బ్రిక్స్ కంపెనీ వల్లే కాలుష్యం వస్తోందా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీలో ఉన్న పెద్ద పెద్ద పేపర్ బోర్డులు, విద్యుత్ తయారీ కేంద్రాలు, రసాయన కాలుష్యలతో కూడిన కెమిలాయిడ్స్, రైతుల పంట పొలాలను ఆగం చేస్తున్న హెర్బిక్స్ వంటి భారీ పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం అధికారుల కళ్లకు కనిపించడం లేదా? ఏళ్ల తరబడి సాగుతున్న సెంట్రల్ లైటింగ్ రోడ్డు పనుల వల్ల రేగుతున్న దుమ్ము ధూళి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే కమిషనర్ గారు ఎందుకు మౌనంగా ఉన్నారు? అధికార పార్టీ నాయకుల అండదండలున్న ఇతర ఫ్లై యాష్ కంపెనీలు యధేచ్ఛగా నడుస్తుంటే, కేవలం వ్యతిరేక గళం వినిపించిన వ్యక్తి కంపెనీనే లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇది అధికారిక బానిసత్వమా? రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ ప్రకారం ఎవరికైనా నచ్చిన పార్టీకి ఓటు వేసే హక్కు ఉంటుంది. కానీ, అధికారం చేతిలో ఉంది కదా అని అధికారులను ప్రభావితం చేస్తూ సామాన్యుల బ్రతుకుతెరువును దెబ్బతీయడం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది. మున్సిపల్ అధికారులు ప్రజలందరికీ సమానంగా సేవ చేయాలి తప్ప, అధికార పార్టీ నాయకుల చెప్పుచేతల్లో ఉండి 'కక్ష సాధింపు' చర్యలకు ఊతమివ్వడం సిగ్గుచేటని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ప్రజల డిమాండ్ ఇదేనిజంగా అధికారులకు ప్రజల ఆరోగ్యంపై చిత్తశుద్ధి ఉంటే, అశ్వారావుపేటలో కాలుష్యాన్ని వెదజల్లుతున్న అన్ని పెద్ద కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పక్షపాత ధోరణి వీడి, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా చిన్న, పెద్ద అనే తేడా లేకుండా నిబంధనలు అమలు చేయాలి. ఒకరి పొట్ట కొట్టి మరొకరికి మేలు చేసే ఈ 'బూడిద రాజకీయం' సాగనివ్వబోమని, న్యాయం అందరికీ సమానంగా ఉండాలని అశ్వారావుపేట వాసులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## వర్గల్ గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీభోజన నాణ్యతపై దృష్టి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చ్23:సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని మహాత్మా జ్యోతి బాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆహార నాణ్యత, మెనూ అమలుపై వివరాలు తెలుసుకున్నారు. కలిసి భోజనం చేసి, అందుతున్న ఆహారంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం టిఫిన్, భోజనం, స్నాక్స్, డిన్నర్ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని చిన్నపాటి మరమ్మతుల అవసరం ఉందని విద్యార్థులు తెలియజేయగా, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఆహారాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. వంట సిబ్బందికి నాణ్యంగా వంట చేయాలని ఆదేశించడంతో పాటు, స్టోర్‌రూమ్‌లోని సరుకులను తనిఖీ చేసి, నాణ్యమైన పదార్థాలనే ఉపయోగించాలని ప్రిన్సిపల్‌కు సూచించారు.




## జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన రామూర్తి నాయక్

-ఘనంగా సన్మానించిన అడ్డగోడ ఐలయ్య, మండల సర్పంచుల్లు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 23 : కారేపల్లి మండలకేంద్రంలో ఇటీవల ఎన్నికైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన బానోత్ రామూర్తి నాయక్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తన నివాసం లో రామూర్తి నాయక్ ను ప్రేమతో ఆహ్వానించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువతో సత్కరించినాడు. ఈ సందర్భంగా అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ నా చిన్ననాటి స్నేహితుడు, ఎన్నో దశబ్దలుగా కాంగ్రెస్ పార్టీ నీ విడకుండా ఎన్నీ అడ్డంకులు ఎదురోడి నీలిచి ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ లో జిల్లా పదవీనీ, బాధ్యతను దక్కించుకున్నందుకు రామూర్తి నాయక్ ను చూస్తుంటే చాలా గర్వాంగా ఉంది అనీ సంతోషం వ్యక్తం చేసినాడు. ఈ సందర్భంగా కారేపల్లి మండల సర్పంచ్ లు మాట్లాడుతూ నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ ప్రతీ ఒక్కరికీ న్యాయం చేకూరుస్తుంది, రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో మంచి పదవులను చవిచూడాలని, పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతూ వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వం లో పార్టీ నీ మరింత బలోపేతం చెయ్యాలని సర్పంచులు ఆశభావం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో సర్పంచులు హనుమంతరావు, ప్రవీణ్ కుమార్, పార్టీ నాయకులు బీ సీ సెల్ అధ్యక్షులు బోళ్ల రమేష్, ధరవత్ భాస్కర్, వీరన్న, శ్రీకాంత్, ఎస్ ఎన్. నాయక్,లోకేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలానికి ఎం పీ నిధులనుండి 4 బోర్లు మంజూరు

-హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 23 : కారేపల్లి మండలం లో వేసవికాలన్ని దృష్టిలో పెట్టుకోని ముందస్తుగానే నిధులను మంజూరు చేసిన ఖమ్మం జిల్లా ఎం పీ రామసహాయం రఘురాం రెడ్డి. ఈ సంవత్సరం ఫిబ్రవరి నేలకరు నుండే భానుడి ప్రతాపం తో ఉస్నోగ్రత్తలు 37 డి నమోదు అవుతున్నాయి, రానున్న రోజుల్లో ప్రజలు ఎండతీవ్రతతో నీటి సమస్య లు తలెత్తుతాయి అనీ గ్రహించి ఎం పీ రఘురాం రెడ్డి ముందస్తు చర్యగా ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడవద్దాని జిల్లా మొత్తం 14 హ్యాండ్ పంపులను మంజూరు చెయ్యగా అందులో సుమారు 4 బోర్లు కారేపల్లి మండలానికి మంజూరు కావటం విశేషం.(1)మాదారం (2)గుంపేళ్లగూడెం (3)పేరేపల్లి (4)చిన్న మాడెంపల్లి. ఈ సందర్భంగా కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రజలు ఎం పీ రామసహాయం రఘురాం రెడ్డి కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు . ఈ 4 బోర్లు శాంక్షన్ కావడం కోసం ప్రత్యేక చొరవచూపిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరులు కారేపల్లి మండలం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇమ్మడి తిరుపతి రావు,మాదారం కాంగ్రెస్ నాయకులు అజ్మీరా ఉమా నరేష్ కుమార్ , మండల సర్పంచులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును దశలవారిగా పరిష్కరిస్తాం -జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ, దశల వారిగా వాటిని పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ



సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబందించిన 53 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 10, ఇతర శాఖలకు 43, మొత్తం 53 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముంగిట 'ఆదివాసీ' ఆకలి కేకలు?

## న్యాయం కోసం భిక్షాటన!

అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ఆ నేల వారిది, ఆ గాలి వారిది, కానీ అక్కడ బతికే హక్కు మాత్రం వారికి దక్కడం లేదు. దశాబ్దాలుగా తమ భూముల కోసం పోరాడుతున్నా, పాలకుల చెవికి ఆ అరణ్య రోదన చేరడం లేదు. ఎనిమిది రోజులుగా ఆకలితో అలమటిస్తున్నా అధికారుల్లో చలనం లేదు. ఫలితంగా, ఆత్మగౌరవం కోసం పోరాడే ఆదివాసీలు, బతుకుదెరువు కోసం జిల్లా కేంద్రంలో జోలె పట్టాల్సిన దుస్థితి ఏర్పడింది.






### ఎనిమిది రోజుల దీక్ష, ఎగతాళి చేస్తున్న యంత్రాంగం!

అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామ ఆదివాసీలు తమ భూములను తమకు అప్పగించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ సాక్షిగా నిరవధిక నిరాహార దీక్ష చేపట్టి నేటికి ఎనిమిది రోజులు. చంటి పిల్లలు, వృద్ధులు, మహిళలు అని కూడా చూడకుండా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వారు చేస్తున్న పోరాటం ప్రభుత్వ కార్యాలయాల గోడలకు వినిపిస్తోంది కానీ, లోపల ఉన్న అధికారులకు మాత్రం వినబడటం లేదు. అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరడంతో, దీక్షా శిబిరంలో తినడానికి తిండి లేక నేడు కొత్తగూడెం వీధుల్లో ఆదివాసీలు భిక్షాటనకు దిగారు.జోలె పట్టిన ఆదివాసీ మహిళలు, చిన్నారులు తమ భూమి కోసం పోరాడుతూనే, ఆకలి తీర్చుకోవడానికి దారి పక్కన ఉన్న షాపుల దగ్గర ఆదివాసీ మహిళలు మడకం స్వరూప, మాడి లక్ష్మి, కోర్స కావేరి, మడకం సత్యవతి తమ చిన్నారులతో కలిసి భిక్షాటన చేశారు. మా భూములు మాకు ఇచ్చే వరకు ఈ పోరాటం ఆగదుఅవసరమైతే భిక్షమెత్తుకునైనా మా దీక్షను కొనసాగిస్తాం" అంటూ వారు కన్నీటి పర్యంతమయ్యారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ఆదివాసీలు ఇలా రోడ్డున పడటం నాగరిక సమాజానికే సిగ్గుచేటు.ప్రభుత్వానిది మొద్దునిద్రా? ముందస్తు వ్యూహమా?రామన్నగూడెం భూ సమస్యపై దశాబ్దాలుగా వినతులు అందుతున్నా పరిష్కారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. ఎనిమిది రోజులుగా దీక్ష చేస్తున్నా, కనీసం వారి వద్దకు వచ్చి మాట్లాడే తీరిక జిల్లా యంత్రాంగానికి లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. చిన్న పిల్లలు సైతం రోడ్డుపై భిక్షాటన చేస్తున్నా పాలక పక్షం ఎందుకు మౌనం వహిస్తోంది? మా పూర్వీకుల నుంచి వస్తున్న భూమిని అడిగితే మమ్మల్ని ఆకలితో అలమటించేలా చేస్తున్నారు. భిక్షాటన చేసినైనా సరే మా భూములను సాధించుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని ఆదివాసీలు నినదిస్తున్నారు.ప్రభుత్వం ఇకనైనా మొద్దునిద్ర వీడాలి. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును గౌరవించి, రామన్నగూడెం ఆదివాసీల భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలి. లేదంటే, ఈ 'భిక్షాటన' ఉద్యమం కాస్తా ప్రభుత్వ పునాదులను కదిలించే ప్రజా ఉద్యమంగా మారకముందే కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఉంది.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు.



మిర్యాలగూడ మార్చి 23 (లోకల్ గైడ్ తెలంగాణ)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఊరి కంభం మిక్కి నా విప్లవ వీరుడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 95 వ వర్ధంతి ఏఐఏవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని వారన్నారు భగత్ సింగ్ ఆయన మరణానికి 50 రోజుల ముందు విప్లవకారులు నిరార్ధిక వ్యక్తిగత ఆత్మ త్యాగాల విష వలయంలో దెబ్బలు తింటూ తిరగడం అంతా మంచి పని కాదు ఒక్కొక్క కార్యకర్తకు లక్ష సాధన కోసం మరణించడం ప్రేరణతో కూడిన ఆదర్శం కాదు పైగా లక్ష సాధన కోసం వారు జీవిస్తూనే ఉండాలి అంతేకాకుండా ఉపయోగకరమైన స్వార్థపరమైన పద్ధతిలో వారు జీవిస్తూ ఉండాలి టెర్రరిస్టుల కార్యచరణ మనం ఏమాత్రం అంగీకరించడం లేదని వేరే వేరే చెప్పలేదు అనుకుంటాం మనం శ్రామికంగా దృక్పథంతో టెర్రరిజాన్ని సరిగ్గా విశ్లేషిస్తున్నామని వారు తెలిపినారు యువత చెడతోవా పడకుండా భగత్ సింగ్ ఆదర్శాలని తీసుకుని మీరు ముందుకు పోవాలని వారన్నారు కేంద్ర ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తానని చెప్పటం నేటికీ ఆచరణలో పెట్టకపోవడం యువతను నిర్లక్ష్యం చేస్తుందని వారన్నారు కేంద్ర ప్రభుత్వం యువతతో పెట్టుకుంటే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని వారు జోష్యం చెప్పినారు ఈ వర్ధంతి సభలో పాల్గొన్న నాయకులు.సిపిఐ పార్టీ వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, ఏఐవైఎఫ్ నాయకులు గువ్వల శేఖర్,బంటు రాము, వెంకన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా యశ్వంత్, సంతోష్, మహమ్మద్ రఫీ, బంటు దేవి, వరప్రసాద్ అభిషేక్ రాఘవ సంజయ్, గౌతమ్,దీపక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుకు అధికారుల తక్షణ స్పందన.. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయింపు

పేద కుటుంబానికి అండగా నిలిచిన జిల్లా అధికార యంత్రాంగం



ఖమ్మం, మార్చి -23:లోకల్ గైడ్ :గత ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుపై అధికారులు స్పందించి, మానవీయ కోణంలో చర్యలు చేపట్టారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేటకు చెందిన రాయల రమేశ్, సులోచన దంపతులు 20 ఏళ్ళ క్రితం ఖమ్మం నగరానికి వలస వచ్చారని, వీరి చిన్న కుమారుడు అజయ్ (18) మెదడు ఎదుగుదల లోపించి మంచానికే పరిమితమయ్యాడని, తమకు సొంత ఇల్లు లేని కారణంగా కిరాయి ఇండ్లు లభించక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు దరఖాస్తు



చేసుకోవడం జరిగింది.ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, ఆ కుటుంబం నివాస సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు.దీనిపై స్పందించిన అధికారులు, ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనం కలిగించేలా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించారు. ఇట్టి విషయంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అల్లిపురంలోని డబుల్ బెడ్ రూంల సముదాయంలో బ్లాక్ నెంబర్ 5 నందు జి7 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తూ ఉత్తర్వులను రమేష్-సులోచన దంపతులకు సోమవారం అందజేశారు.జిల్లా పరిపాలన తక్షణ స్పందనతో ఆ కుటుంబానికి నూతన ఆశలు కలిగినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలపై జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవకు ప్రజలు అభినందనలు తెలిపారు

## భగత్ సింగ్ బలిదానం నేటికీ స్ఫూర్తిదాయకం



మిర్యాలగూడ మర్చి 23(లోకల్ గైడ్ తెలంగాణ )భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు అమరులైన రోజు. మన దేశాన్ని, రాజ్యాంగాన్ని కలిసికట్టుగా కదలాలని ఈ సందర్భంగా ప్రతిన పూనాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు . సోమవారం నాడు స్థానిక ఎఫ్ సి ఐ గోడౌన్స్ వద్ద జరిగిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో తమ చివరి శ్వాస వరకు స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడిన భగత్ సింగ్ జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం కావాలని అన్నారు. భగత్ సింగ్ పుట్టినప్పటినుంచి స్వతంత్ర భావజాలం ఉన్న వ్యక్తి తన తండ్రి స్వతంత్ర ఆలోచన లు ఆయన రక్తంలోనే ఉన్నాయని అన్నారు. ఆయనతో పాటు పనిచేసిన రాజ్ గురు సుఖదేవులు కూడా అదే భావాలు కలిగి స్వాతంత్రం కావాలని పోరాటం చేసిన వీరులని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గౌతమ్ రెడ్డి రామ్మూర్తి రవి నాయక్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు 95వ వర్ధంతి సందర్భంగా -దుబ్బాక పట్టణం లో భారీ ర్యాలీ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు 95వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో,కార్మిక,రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగుతూ దేశభక్తి నినాదాలతో మార్మోగింది. యువత,సామాజిక సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు.తరువాత నిర్వహించిన సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు



మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు చేసిన త్యాగాలు ఎన్నటికీ మరవలేనివని పేర్కొన్నారు. యువత దేశభక్తి భావంతో ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి ఆలోచనలు, సిద్ధాంతాలు నేటికీ ప్రాసంగికమని, అవి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అన్నారు.ఈ సందర్భంగా నాయకులు అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ ర్యాలీ లో దుబ్బాక పట్టణం వివిధ ప్రజాసంఘాల నాయకులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుకు అధికారుల తక్షణ స్పందన.. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయింపు

పేద కుటుంబానికి అండగా నిలిచిన జిల్లా అధికార యంత్రాంగం



ఖమ్మం, మార్చి -23:లోకల్ గైడ్ :గత ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుపై అధికారులు స్పందించి, మానవీయ కోణంలో చర్యలు చేపట్టారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేటకు చెందిన రాయల రమేశ్, సులోచన దంపతులు 20 ఏళ్ళ క్రితం ఖమ్మం నగరానికి వలస వచ్చారని, వీరి చిన్న కుమారుడు అజయ్ (18) మెదడు ఎదుగుదల లోపించి మంచానికే పరిమితమయ్యాడని, తమకు సొంత ఇల్లు లేని కారణంగా కిరాయి ఇండ్లు లభించక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, ఆ కుటుంబం నివాస సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు.దీనిపై స్పందించిన అధికారులు, ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనం కలిగించేలా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించారు. ఇట్టి విషయంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అల్లిపురంలోని డబుల్ బెడ్ రూంల సముదాయంలో బ్లాక్ నెంబర్ 5 నందు జి7 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తూ ఉత్తర్వులను రమేష్-సులోచన దంపతులకు సోమవారం అందజేశారు.జిల్లా పరిపాలన తక్షణ స్పందనతో ఆ కుటుంబానికి నూతన ఆశలు కలిగినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలపై జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవకు ప్రజలు అభినందనలు తెలిపారు.

## గజ్వేల్ మాతా శిశు కేంద్రంలో కలెక్టర్ తనిఖీ సహజ ప్రసవాలు పెంచాలని ఆదేశం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి23:సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సహజ ప్రసవాల సంఖ్యను పెంచుతూ గర్భిణీలకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆదేశించారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సమర్థంగా వినియోగిస్తూ డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతగా సేవలు అందించాలని సూచించారు. వార్డులను సందర్శించి గర్భిణీలు, నవజాత శిశువులకు అవసరమైన వైద్య సేవలు, టీకాలు సక్రమంగా అందించాలని ఆదేశించారు.గర్భిణీలలో మనోధైర్యం పెంచుతూ సరైన ఆహారం, యోగా వంటి కార్యకలాపాలపై అవగాహన కల్పించాలని, అవసరమైతే తప్ప ఆపరేషన్లు చేయకుండా సహజ ప్రసవాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గమనించి, పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి, పై అధికారుల అనుమతి లేకుండా సెలవులు తీసుకోకూడదని, తప్పనిసరిగా లీవ్ లెటర్ సమర్పించాలని సిబ్బందికి సూచించారు.

## ఎక్కడికక్కడే బిజెపి నేతల అరెస్ట్ చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలి నామాజీ డిమాండ్



నారాయణపేట మార్చి 23(లోకల్ గై:ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలనీ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ డిమాండ్ చేశారు.సోమ వారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా బిజెపి నాయకుల ను ఎక్కడికక్కడే ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కుతరలించారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో నాగు రావు నామాజీ తో పాటు రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్,కౌన్సిలర్లను,జిల్లా పట్టణ నాయకులను పోలీ సులు సోమవారం తెల్లవారు జామునే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా నాగురావు నామా జీ మాట్లాడుతు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు.నేడు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తే అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గు చేటని అన్నారు. చేత కాని ప్రభుత్వం వెంటనే గద్దె దిగా లని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులతో గొంతు నొక్కలేర ని స్పష్టం చేశారు.అక్రమ అరె స్టులను ప్రజాస్వామ్య వాదు లందరూ ఖండించాలని రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.

## రసాయన శాస్త్రంలో ఎస్ఆర్.జితేష్ కుమార్ కు పీహెచ్.డీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎస్.ఆర్.జితేష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైఫనేటెడ్ విశ్లేషణాత్మక పద్ధతులు, క్యూబీడీ వినియోగించి కోలెసెవెలామ్ హెచ్సీఎల్, బిక్టెగ్రావిర్, ఎల్విటెగ్రావిర్, వోరికోనజోల్ లలో కొత్త మలినాల నిర్ధారణ, ధ్రువీకరణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన వినూత్నమైన, తక్కువ ఖర్చుతో కూడిన, నియంత్రణలకు అనుగుణమైన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వెల్లడించారు. ఈ అధ్యయనం, ఉత్పరివర్తన ప్రమాదాలకు సంబంధించిన కీలకమైన భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరిస్తూ, ముఖ్యమైన ఫార్మాస్యూటికల్ మందులలోని నూతన, జన్యువిషపూరిత మలినాలను గుర్తించి, వాటి పరిమాణాన్ని నిర్ధారించడానికి హెచ్ పీ ఎల్ సి, ఎంఎస్/ఎమ్ ఎస్, ఎల్ సి-ఎంఎస్ అండ్ జిసి- ఎంఎస్ వంటి అధునాతన సాంకేతిక పద్ధతులతో పాటు, ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), రూపకల్పన ద్వారా నాణ్యత (క్యూబీడీ) సూత్రాలను ఉపయోగిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, సంక్లిష్ట ఔషధ పదార్థాలలో మలినాల నిర్ధారణ కోసం పటిష్టమైన, ధ్రువీకరించిన పరిష్కారాలను అందిస్తూ, ఔషధ నాణ్యత, భద్రతకు గణనీయంగా దోహదపడుతుందన్నారు. డాక్టర్ జితేష్ కుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం, శేరిలింగంపల్లిలో టీఆర్పీ ఆధ్వర్యంలో భారీ నిరసన

-నల్ల బ్యాడ్జీలు ధరించి ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీ వర్గాలు, పార్టీ శ్రేణులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి ఆల్విన్ చౌరస్తాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ వర్గాలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తగిన నిధులు కేటాయించలేదని ఆరోపిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమం టీఆర్పీ చీఫ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు నిర్వహించారు. బీసీ వర్గాల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఇచ్చిన పిలుపుకు అనుగుణంగా శేరిలింగంపల్లిలో కూడా విస్తృత స్థాయిలో రాస్తా రోకో నిర్వహించారు. నిరసనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపులు జరగలేదని, బీసీ సబ్ ప్లాన్ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అలాగే, ఎన్నికల సమయంలో ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయకపోవడం ద్వారా బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండారు రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం జరగాలంటే జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపులు తప్పనిసరిగా చేయాలని, బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసనల భాగంగా శేరిలింగంపల్లిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, టీఆర్పీ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

# మధిరలో మారిపోతున్న వ్యాపారాలు ఆందోళన చెందుతున్న వ్యాపార వర్గాలు




ఖమ్మం, మధిర, లోకల్ గైడ్ : మధిర అంటేనే ఒకప్పుడు వేరుశనగ నూనె కి ఎంతో ప్రాముఖ్యత ఉండేది. 1962 లో ప్రారంభమైన మధిర పరిసర ప్రాంతాల్లో వేరుశనగ పంటతో ఆయిల్ మిల్లులు పెట్టడం ద్వారా వేరుసెనగ నూనెను ఉత్పత్తి చేసి ఇతర ప్రాంతాలకు పింగళి వారి ఆధ్వర్యంలో రైల్వే ట్యాంకర్ల ద్వారా వ్యాపారం చేసిన చరిత్ర పట్టణానికి ఉంది. ఈ ప్రాంతంలో వరి సాగుతో పాటుగా ఇతర పంటలు కందులు, పెసలు, మినప, మొక్క జొన్న లాంటి వ్యవసాయం చేయడంతో 1996 నుండి 2010 వరకు పప్పుల మిల్లులు, రైస్ మిల్లులు కందిపప్పు, పెసరపప్పు, బియ్యం ఇతర ప్రాంతాలకు ప్రతిరోజు సుమారు 15 నుండి 20 లారీల తో ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసిన పరిస్థితి ఉండేది. ఆ రోజుల్లో ప్రత్యేక ఆదాయం రైస్ మిల్లులు, దాల్ మిల్లులు ఆయిల్ మిల్లులు ద్వారా ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం మధిర ప్రాంతం నుండి ఉండేది. మారుతున్న వ్యవసాయ పరిస్థితులు అనంతరం రైతులు వాణిజ్య పంటలైన మిరప, పత్తి పంటకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ 2000 సంవత్సరం నుండి గుంటూరు కి వెళ్లవలసిన అవసరం లేకుండానే మిర్చి మధిర లోనే నిల్వలు చేయడం కోసం కోల్డ్ స్టోరేజీలు రావడం ఈ ప్రాంత అభివృద్ధికి దోహద పడింది. ఇది ఇలా ఉండగా జగ్గయ్యపేట బంగారం తర్వాత మధిర బంగారానికి కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం వ్యాపారాలు లేక ఇబ్బంది పడుతున్నారు. మదిర పట్టణానికి సుమారుగా చుట్టుపక్కల ఉన్న 30 గ్రామాల నుండి గంపలగూడెం వైపు నుండి, వత్సవాయి వైపు నుండి, నందిగామ వైపు నుండి, ఎర్రుపాలెం వైపు నుండి, బోనకల్ వైపు నుండి, నెమలి వైపు నుండి ప్రజలు నిత్యం వచ్చి వారికి కావలసిన వస్తువుల్ని ఖరీదు చేసుకోవడం ఆనవాయితీగా మారింది. మధిర అదృష్టమో దురదృష్టమో రైలు మార్గం ఉండడం వల్ల వ్యాపారం వెయ్యి రూపాయల పైబడి ఖరీదు చేయాలంటే విజయవాడ గాని ఖమ్మం గాని వెళ్లే పరిస్థితి వచ్చేసింది. మిర్చి వ్యాపారం కోసం కోల్డ్ స్టోరేజ్ లు పత్తి రైతుల కోసం జిన్నింగ్ మిల్లులు కూడా ప్రారంభించి అనంతరం నష్టపోవడం జరిగింది. తర్వాత క్రమంలోరైతులు ఎక్కువమంది కూలీల కొరత వల్ల జామాయిల్, సుబాబుల్ పంట ని పండిస్తూ మూడు సంవత్సరాలకు ఒకసారి దిగుబడి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పరిస్థితిని చనున్నాం. దేశవ్యాప్తంగా వచ్చిన మార్పులో భాగంగా ఆన్లైన్ వ్యాపారం వల్ల పట్టణంలోని చిరు వ్యాపారస్తులకు కూడా వ్యాపారం లేక చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి చూస్తున్నాం. మధిర పట్టణానికి రిలయన్స్, ట్రెండ్స్, మాల్స్ రావడంతో మధ్యతరగతి వ్యాపారం చేసే వాళ్ళకి ఎంతో ఇబ్బంది కలిగింది. దీనితో పాటుగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన మార్వాడీలు, రాజస్థానీ లు ఇప్పటికే ఎలక్ట్రికల్ ప్లే వుడ్ హార్డ్వేర్ రంగాల్లో ప్రవేశించి మధిర పట్టణాన్ని ఆక్రమించుకున్నారు. ఒకప్పుడు సీజన్ బాయ్ ల ద్వారా వ్యాపారం సాగించిన పరిస్థితి ఇప్పుడు లేదు. మధిర ప్రాంతంలో జరుగుతున్న వ్యాపారాన్ని పరిశీలిస్తే మధిర లో అత్యధికంగా ఇప్పుడు ఉన్న టర్నోవర్ గల వ్యాపారం మిర్చి వ్యాపారం మాత్రమేనని చెప్పక తప్పదు. రెండవ స్థానం సుబాబుల్ వ్యాపారానికి చెందుతుంది. మధిర లో మూడో వ్యాపారంగా రియల్ ఎస్టేట్, అపార్ట్మెంట్లు, గృహ నిర్మాణం రంగం. పత్తి, ధాన్యం వ్యాపారం( రైస్ మిల్లు), పెద్ద వ్యాపారం బార్లు, వైన్స్ సిండికేట్లు. ప్రైవేట్ హాస్పటల్లో హోల్ సేల్ ఫార్మ లో జరిగే వ్యాపారం. హోల్సేల్ కిరాణా సరుకులు సిగరెట్లు బీడీలు. సూటికల్ వ్యాపారం. గ్యాస్ కంపెనీలు పెట్రోల్ బంకులు. మాల్స్ ఎరువులు పురుగు మందులు విత్తనాల వ్యాపారం. సిమెంటు ఐరన్ హార్డ్వేర్ ఎలక్ట్రికల్. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు. అనుమతి లేని చిట్టీలు వడ్డీ వ్యాపారం. వ్యాపారస్తులు వారు నష్టపోతూ కూడా వ్యాపారాలు కొనసాగిస్తూ ఉన్న ఈ పరిస్థితుల్లో కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదం అందరినీ ఆలోచింపజేసే విధంగా ఉంది. మధిర అభివృద్ధి చెందాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వారి యొక్క వ్యాపార నిర్వహించాలి. రైతులకు నష్టం కలగకుండా చూడాల్సిన అవసరం ఉంటుంది, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రమాదాలు జరిగినా ఈ ప్రాంత రైతులు నష్టపోతారు. నిర్లక్ష్యం చేయకుండా బాధ్యత తో వ్యాపారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మధిర పరిసర ప్రాంతాల్లో కొత్తగా ఫ్యాక్టరీలు రావాలి ఎంతోమందికి ఉపాధి కలగాలని ఆశిద్దాం మరి.

## ప్రజావాణికి 37 ఫిర్యాదులు
## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట మార్చి 23:(లోకల్ గైడ్ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచిం చారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 37 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షహీద్ భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో శాంతి కోసం యువత పోరాడాలి

-యుద్ధ విధానాల వల్ల ప్రజలపై భారాలు పెరుగుతున్నాయ్..వనం సుధాకర్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ క్రాస్ రోడ్ వద్ద తాంద్ర కుమార్ విగ్రహం సమీపంలో ఏఐఎఫ్ డివై ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ శివరాం రాజుగారు సుక్కుదేవ్ తపార్ ల 95వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాయకులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ మాట్లాడుతూ..ప్రపంచంలో మతం, ఆధిపత్యం, వనరుల పేరుతో జరుగుతున్న యుద్ధాలు అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్నాయని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద విధానాలు బలహీన దేశాలను యుద్ధాల వైపు నెట్టుతున్నాయని ఆరోపించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో భారత్‌లో గ్యాస్, పెట్రోల్, డీజిల్ వంటి నిత్యావసరాల ధరలు పెరిగి ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని తెలిపారు. షహీద్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం త్యాగం చేశారని, వారి ఆశయాలను కొనసాగిస్తూ శాంతి కోసం యువత పోరాడాలని పిలుపునిచ్చారు.ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో సాధించిన స్వేచ్ఛను నేడు కార్పొరేట్ శక్తులు దెబ్బతీస్తున్నాయని, విద్య, వైద్యం వంటి హక్కులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. భగత్ సింగ్ ఆశయాలు నెరవేరే వరకు పోరాటం కొనసాగాలని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ టి.మధుసూదన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ దశరథ్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి సుల్తానా బేగం, రాష్ట్ర కమిటీ సభ్యులు డి శ్రీనివాసులు, కే షరీష్, రంగస్వామి, దేవనూర్ నర్సింహా, ఆకుల రమేష్, ఎస్ కే ఇక్రాన్, డి నర్సింహా, ఏఐఎఫ్ డిబ్ల్యు నాయకురాలు జి శివాని, లలిత, ఎల్లమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం నిత్య చైతన్య ప్రవాహం..
## ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు




సెంట్రల్ యూనివర్సిటీ, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ప్రముఖ సాహితీవేత్త, దార్ల వెంకటేశ్వరరావు ప్రధాన ప్రసంగం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి అంతర్జాలం ద్వారా పాల్గొన్న ఆయన, తెలుగు సాహిత్యం సమకాలీన సమాజాన్ని చైతన్యపరుస్తూ భిన్న స్రవంతులుగా తన ప్రత్యేక అస్తిత్వంతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తూర్పుగోదావరి ప్రాంతం తెలుగు సాహిత్యానికి ప్రాచీన కేంద్రంగా నిలిచిందని, ముఖ్యంగా రాజమహేంద్రవరం ప్రాంతంలో ఆంధ్ర మహాభారతా నికి శ్రీకారం చుట్టబడిందని వివరించారు. అలాగే ఆ ప్రాంతంలో మహాకవి శ్రీనాథుడు సంచరించినట్లు, సమీపంలోని ద్రాక్షారామం పుణ్యక్షేత్రానికి సాహిత్యంలో విశిష్ట స్థానం ఉందని తెలిపారు. తెలుగు సాహిత్య వికాసానికి కందుకూరి వీరేశలింగం, శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, బోయి భీమన్న వంటి మహానుభావులు విశేష సేవలందించారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ ప్రభావంతో సంస్కరణోద్యమ స్ఫూర్తితో రచనలు వెలువడినట్లు తెలిపారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో భావోద్యమ, అభ్యుదయ, విప్లవ, దళిత, స్త్రీవాద, మైనారిటీ, ప్రాంతీయ, డయస్పోరా సాహిత్య ధోరణులు తెలుగు భాషను మరింత సంపన్నం చేశాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సదస్సులో వివిధ విశ్వ విద్యాలయాల నుండి పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆచార్య జి.లక్ష్మీకాంతరావు, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆచార్య ఎస్.వి.ఎస్.ఎస్.ఎన్. రాజు, డా. ఎం.మధు, శ్రీ భరత్ గుప్త, డా. సిహెచ్. కృష్ణ, డా.పి.వి.కృష్ణాజీ, కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్. రామకృష్ణ, ఆచార్య జి.వి. రత్నాకర్, ఆచార్య శేషుబాబు, డా.సుంకర గోపాల్, సదస్సు కన్వీనర్లు డా.ఎన్. లక్ష్మి, డా. ఎన్.వి.రమణ, డా.ఎన్. సుజాత, షహజాదీ బేగమ్, డా. కె.శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సు తెలుగు సాహిత్యంలోని వైవిధ్యాన్ని, సమకాలీన ప్రాసంగికతను ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది.

## కొండాపూర్‌లో సీసీ రోడ్ల పనుల పర్యవేక్షణ..నాణ్యతపై హమీద్ పటేల్ దృష్టి

-హమీద్ పటేల్‌కు రంజాన్ శుభాకాంక్షలు..ప్రేమ్ నగర్ నాయకుల సన్మానం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్‌లో జరుగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్వయంగా పర్యవేక్షించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లకు పనులను సమయానికి, ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని దీర్ఘకాలికంగా మన్నికైన రహదారులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులతో స్థానికులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడ నుందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, ప్రేమ్ నగర్ బీ బ్లాక్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ని కలిసి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా అందజేసి అభినందనలు తెలిపిన నాయకులు, రంజాన్ పండుగ ఐక్యత, శాంతి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కొండాపూర్ అభివృద్ధికి హమీద్ పటేల్ సేవలను ప్రశంసిస్తూ, ఆయన మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమాలలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల అర్ధరాత్రి అరెస్టుల ను ఖండించాలి

బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య



నారాయణపేట మార్చి 23:(లోకల్ గైడ్ ): తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఇచ్చిన పిలుపు మేరకు "చలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమానికి వెళ్లకముందే, పార్టీ ఆదేశాల ప్రకారం సిద్ధమవుతున్న నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం పై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.ప్రజల కోసం ఎన్నిసార్లైనా అరెస్టులకు సిద్ధం. ప్రజల కోసం మాపై ఎన్ని కేసులు పెట్టినా వాటిని ఎదుర్కొనేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ప్రజలకు అండగా నిలవడమే బీజేపీ లక్ష్యం" అని స్పష్టం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, ముఖ్యంగా "ఆరు గ్యారెం టీలు" అమలు చేయ డంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజలకు సరైన పరిపాలన అందించడంలో విఫలమైన ఈ చేతగాని ప్రభుత్వం, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకు నేందుకు బీజేపీ నాయకుల ను లక్ష్యంగా చేసుకుని అక్ర మ అరెస్టులకు పాల్పడు తోందని అన్నారు.అర్ధరాత్రి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టులు చేయడం ప్రజాస్వా మ్యానికి విరుద్ధమని, పోలీస్ వ్యవస్థను కూడా దుర్వి ని యోగం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.అక్రమంగా అరెస్టు చేయబ డిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య, కర్ని స్వామి, బాల్చేడ్ మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ రాశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ పీకే నరసింహ, కౌన్సిలర్ కృష్ణ, టైలర్ నరేందర్, బ్యాటరీ రాజు, లక్ష్మీపతి, అశోక్ తదితరులు ఉన్నారు.ఈ అక్రమ అరెస్టుల పై మక్తల్ బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడుతూ, ఇలాంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మార్చి 23:(లోకల్ గైడ్ ): నారాయణపేట జిల్లా పరిధి లోని అన్ని పోలీస్ స్టేషన్లలోకి వచ్చే ప్రజా ఫిర్యాదులను ఎలాంటి ఆలస్యం చేయకుం డా తక్షణమే పరిష్కరించాల ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సిఐలు, ఎస్ఐలకు ఆదేశించారు.సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంగా తీసుకోవాలని, వారి సమస్యలను శ్రద్ధగా వినాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు రావడం అనేది వారి సమస్యకు పరిష్కారం దొరకాలనే ఆశతోనేనని, అందువల్ల ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా తీసుకొని వెంటనే చర్యలు తీసుకోవా లని తెలిపారు.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదా రులు తమ ఫిర్యాదులను స్టేషన్‌లో నమోదు చేసిన వెంటనే పరిష్కారం లభించ కపోతే ఇంత దూరం రాకుం డా సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. సర్కిల్5 స్థాయిలో కూడా సమస్య పరిష్కారం కాకపోతే సంబంధిత డీఎస్పీని, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.అదేవిధంగా, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. ప్రజలకు న్యాయం చేయడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, అందులో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.పోలీస్ స్టేషన్లలో పారదర్శకత, బాధ్యతాయుత విధానం పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని, ప్రతి ఒక్కరూ తమ విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని ఎస్పీ ఆదేశించారు.జిల్లా ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీస్ శాఖను సంప్రదించి న్యాయం పొందాలని ఎస్పీ సూచించారు.

## ఉరికొయ్యను చిరునవ్వుతో ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్

అశ్వారావుపేటలో ఘనంగా వర్ధంతి వేడుకలు




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో తన రక్తాన్ని ధారపోసి, 23 ఏళ్ల చిన్న ప్రాయంలోనే "ఇంక్విలాబ్ జిందాబాద్" అంటూ ఉరికొయ్యను చిరునవ్వుతో ముద్దాడిన విప్లవ కిశోరం షహీద్ భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు అశ్వారావుపేటలో ఘనంగా జరిగాయి. సోమవారం అశ్వారావుపేట మండల కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి కావడిగుండ్ల సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, పి వై ఎల్ మండల కార్యదర్శి కుంజా అర్జున్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ కేవలం విప్లవకారుడు మాత్రమే కాదని, ఆయన గొప్ప మేధావి మరియు సామాజిక సిద్ధాంతకర్త అని కొనియాడారు. జైలు గోడల మధ్య ఉండి కూడా వందలాది పుస్తకాలు చదివి జ్ఞానమే ఆయుధం అని చాటిన భగత్ సింగ్, నేటి యువతకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. నాడు తెల్లదొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడితే, నేడు కార్పొరేట్ శక్తుల దోపిడీపై యువత గళం విప్పాలని పిలుపునిచ్చారు. బ్రిటీష్ వారు తెచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో బాంబులు వేసి, భయపడకుండా లొంగిపోయి కోర్టు ద్వారా తన వాదనను ప్రపంచానికి వినిపించిన ధైర్యశాలి భగత్ సింగ్ అని గుర్తుచేశారు. దేశభక్తి అంటే కేవలం జెండా పట్టుకోవడం కాదు, సమాజంలోని పేదరికం, వివక్ష మరియు అవినీతిపై పోరాడటమే అసలైన స్వాతంత్ర్యమని వారు స్పష్టం చేశారు. చివరి నిమిషం వరకు లెనిన్ జీవిత చరిత్రను చదువుతూ ఒక విప్లవకారుడు మరో విప్లవకారుడితో మాట్లాడుతున్నాడు అని జైలర్‌తో అన్న భగత్ సింగ్ మాటలు నేటికీ రోమాంచితం కలిగిస్తాయని నాయకులు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొంటూ ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాలతో సభను ముగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కంగాల కల్లయ్య, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, కంగాల కన్నయ్య, సోడెం ముత్యాలు, మద్దులమడ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ శ్యామల సావిత్రి, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు తెల్లం సత్యం, జోడె సుధాకర్, మడివి వెంకటరావు, సోయం కామరాజు, కొడిమి రాజు, మోసం సుబ్బారావు, శ్యామల సీతయ్య కార్యకర్తలు మరియు స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రివేణి లో ఘనంగా మార్టిర్స్ డే




ఖమ్మం: లోకల్ గైడ్:స్థానిక త్రివేణి పాఠశాలలో మార్టీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరంలో అత్యంత సాహసోపేతమైన విప్లవ వీరులుగా పేరొందిన భగత్ సింగ్, సుఖదేవ్,శివరాం రాజ్ గురులని ఉరి తీసిన దినంగా ఈ రోజున వారిని, వారి త్యాగాలని స్మరించుకుని, వారి చిత్రపటాలకు పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. వీరు బ్రిటిష్ పాలనకి వ్యతిరేకంగా "విప్లవం వర్ధిల్లాలి" అనే నినాదంతో యువతలో మరియు సమాజంలో స్వాతంత్ర కాంక్షను రగిలించారు అని వారి యొక్క దేశభక్తిని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ లాహోర్ కుట్ర కేసులో మరియు అసెంబ్లీలో దాడికి నిరసనగా ఈ ముగ్గురిని మార్చి 23 1931 న లాహోర్ జైల్లో ఉరి తీయడం జరిగింది. ఈ అమరవీరుల త్యాగాలను విద్యార్థిని విద్యార్థులతో పంచుకుంటూ వారి యొక్క దేశభక్తిని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ ఖమ్మం..




ఖమ్మం: లోకల్ గైడ్:భూదాన్ భూముల కేసులో మరో నలుగురు కీలక నిందుతులు అరెస్ట్: టౌన్ ఏసీపీ ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలకు, ఆక్రమణలకు పాల్పడిన వారి పై జతీ. చీశీ. 101/2026, ఖ/రా 111 (1) (ఱఱ), 318(4) తీ/ష 3(5) శీట దీచీూ 2023 క్రింద గతంలో ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసులో మరో నలుగురు కీలక నిందుతులైన 1.కల్తీ రామచంద్రయ్య 2. బాణాల లక్ష్మణ చారి 3. చిప్పనపల్లి వీరయ్య 4. కుంజా కృష్ణయ్య ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఆయా కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా ఈ కేసు లో ప్రధాన నిందుతులైన 1) పోలెబోయిన ముత్తయ్య, 2)బల్లి శ్రీనివాస్, 3)కొప్పెర వెంకన్న, 4)కొట్టే బసు,5) సంపంగి వెంకటాచలం, లను మెజిస్ట్రేట్ అనుమతి తో పోలీస్ కస్టడీపై తీసుకొచ్చి విచారించిన అనంతరం సోమవారం తిరిగి జ్యుడీషియల్ రిమాండుకు తరలించడం జరిగిందని అన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు పదహారు (16) మంది నిందుతులను అరెస్ట్ చేయడం జరిగిందని, నిందుతుల అక్రమ అస్తులను గుర్తించి వాటిని చట్ట ప్రకారంగా స్వాధీనం పర్చుకొనుటకు ప్రక్రియ కొనసాగుతుందని ఏసీపీ తెలిపారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం..
## పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లను అభినందించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం: లోకల్ గైడ్:వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుళ్లుగా బాధ్యతలు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు బదిలీపై వెళ్తున్న సిహెచ్.రవీంద్రనాథ్,పి.ప్రకాశరావు,జి.శ్రీనివాస్,పి.కృష్ణమోహన్ రావు లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని ఖమ్మం లోకల్ గైడ్ మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులుజిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఇటీవల ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాలతో సత్కరించి,ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్,ప్రధాన కార్యదర్శులు వల్లూరి పట్టాభి,కిలారి అనిల్ కుమార్,కార్యదర్శులు చితమల్ల రవికుమార్, దేవత్ శంకర్ నాయక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాటి నర్సయ్య,యాసబోయిన శ్రీశైలం మరియు తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని



ఖమ్మం లోకల్ గైడ్: మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఇటీవల ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాలతో సత్కరించి,ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్,ప్రధాన కార్యదర్శులు వల్లూరి పట్టాభి,కిలారి అనిల్ కుమార్,కార్యదర్శులు చితమల్ల రవికుమార్, దేవత్ శంకర్ నాయక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాటి నర్సయ్య,యాసబోయిన శ్రీశైలం మరియు తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శోభాయాత్ర ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు: సీపీ సజ్జనార్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శ్రీరామ నవమి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీరాముని శోభాయాత్రను ఈసారి కూడా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..గత 16 సంవత్సరాలుగా శోభాయాత్ర విజయవంతంగా, ప్రశాంతంగా జరుగుతోందని తెలిపారు. ఈసారి కూడా అదే విధంగా పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామని చెప్పారు. నిర్వాహకులు సూచించిన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శోభాయాత్ర భద్రత కోసం సుమారు 3000 మంది పోలీసులను మోహరించ నున్నట్లు తెలిపారు. చైన్ స్నాచింగ్ వంటి ఘటనలు నివారించేందుకు ప్రత్యేక క్రైమ్ టీమ్స్, షీ టీమ్స్‌ను రంగంలోకి దింపుతామని చెప్పారు. యాత్ర మార్గాలపై డ్రోన్లతో పర్యవేక్షణతో పాటు సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తామని వివరించారు. గత సంవత్సరం వాహనాల బ్రేక్‌డౌన్ కారణంగా యాత్ర ఆలస్యమైన నేపథ్యంలో, ఈసారి అలాంటి సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శోభాయాత్రను నిర్ణీత సమయానికి పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు సీపీ స్పష్టం చేశారు.

## కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ : సోమవారం లోక్‌సభలో కార్పొరేట్ చట్టాల (సవరణ) 2026 బిల్లును కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. సమగ్ర పరిశీలన కోసం ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపాలన్న తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం 2008, కంపెనీల చట్టం 2013లకు మరిన్ని సవరణలను కోరుతోంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను వివరించే ఫైనాన్స్ బిల్లు 2026ను కూడా పరిశీలన కోసం ఆర్థికమంత్రి ప్రవేశపెట్టనున్నారు. కాగా, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టడానిన కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 245-246ను ఉల్లంచి ఈ బిల్లులో ముఖ్యమైన శాసన విధులను మితిమీరి అప్పగించారు. కంపెనీల వర్గీకరణ, మినహాయింపులు, పాటించాల్సిన నిబంధనల నిర్ధారణ, కార్పొరేట్ సామాజిక బాధ్యతకు సంబంధించిన పరిమితి, ఆడిట్ బాధ్యతలు, జరిమానాల చట్రాలు వంటి కీలక విధానపరమైన అంశాలను తగిన శాసన మార్గదర్శకత్వం లేకుండా అనుబంధ శాసనలకు వదిలివేశారని మనీష్ తివారీ విమర్శించారు.

## ప్రపంచంలో 1970ల నాటికన్నా తీవ్రమైన చమురు సంక్షోభం



సిడ్నీ : 1970ల నాటి రెండు సంక్షోభాల కన్నా తీవ్రమైన చమురు సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొంటోందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) చీఫ్ ఫతిహ్ బిరోల్ హెచ్చరించారు. కాన్‌బెర్రాలోని నేషనల్ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఆస్ట్రేలియాలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభం, 1973, 1979 నాటి చమురు సంక్షోభాలు మరియు 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగా తలెత్తిన గ్యాస్ కొరతను కూడా మించిపోయిందని అన్నారు. వాస్తవ పరిస్థితుల ప్రకారం.. ఈ సంక్షోభం ప్రస్తుతం రెండు చమురు సంక్షోభాలు మరియు గ్యాస్ పతనం కలిసినట్లుగా ఉందని అన్నారు. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం మరియు ఇంధన సౌకర్యాలపై జరిగిన దాడుల కారణంగా ప్రపంచ చమురు సరఫరా రోజుకి సుమారు 11 మిలియన్ బ్యారెళ్ల (బిపిడి) మేర తగ్గిందని, ఇది 1970ల నాటి రెండు సంక్షోభాల కొరత కంటే రెట్టింపును దాటిందని బిరోల్ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన అనంతరం ఏర్పడిన 75 బిలియన్ క్యూబిక్ మీటర్ల కొరతతో పోలిస్తే, లిక్విడ్ సహజవాయువు (ఎల్ఎన్‌జి) సరఫరా సుమారు 140 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేర తగ్గిందని అన్నారు. తొమ్మిది దేశాల్లోని సుమారు 40 చమురు సౌకర్యాలు దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అతిపెద్ద ముప్పును ఎదుర్కొంటుందని, వీలైనంత త్వరగా ఈసమస్య పరిష్కారమౌతుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. అవసరమైతే వ్యూహాత్మక చమురు నిల్వలను విడుదల చేయాల్సిందిగా పలు దేశాలతో తాను చర్చిస్తున్నానని అన్నారు. అయితే ఈ సంక్షోభానికి ఏకైక అత్యంత ప్రధానమైన పరిష్కారం హోర్ముజ్ జలసంధిని తెవరడమేనని స్పష్టం చేశారు.

## కెన్యాలో వర్షాలు వరదల వల్ల 80 మందికిపైగా మృతి



నైరోబి : కెన్యాలో వర్షం బీభత్సం సృష్టించింది. వర్షాలు వరదల వల్ల 81 మంది మృతి చెందారని కెన్యా నేషనల్ పోలీస్ సర్వీస్ (ఎన్‌పిఎస్) ఆదివారం వెల్లడించింది. ఈ వర్షాలకు అత్యధికంగా దేశ రాజధాని నైరోబి తీవ్ర ప్రభావితమైంది. నైరోబిలో అత్యధిక ప్రాణ నష్టం జరిగింది. ఈ వర్షాలకు నైరోబిలో 37 మంది చనిపోయారు. ఇక తూర్పు ప్రాంతంలో 21, తీర ప్రాంతంలో 5, న్యాంజా ప్రాంతంలో 7, రిఫ్ట్ వ్యాలీలో 8, కెన్యాలోని మధ్య ప్రాంతంలో 3 మరణాలు సంభవించాయని ఎన్‌పిఎస్ ప్రకటన పేర్కొంది. కాగా, వరదల వల్ల పలు ప్రాంతాల్లో రోడ్లు, మార్కెట్లు, రహదారులు, నీరు, విద్యుత్ మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. 2,690 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే 48 గంటల్లో కూడా నైరోబి, కెన్యా మధ్య, తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కెన్యా వాతావరణ శాఖ (కెఎండి) హెచ్చరించింది.

## కుకీజోచైర్మన్‌పై సాయుధ దుండగుల దాడి..

# భద్రతా దళాల కాల్పులు

ఇంఫాల్ : మణిపూర్‌లోని కుకీజో కమ్యూనిటీ చైర్మన్ హెచ్.థాంగ్లెట్‌పై దాడికి యత్నించిన సాయుధ దుండుగలపై కాల్పులు జరిపినట్లు అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం.. మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ జిల్లా కేంద్రంలోని చైర్మన్ నివాసంలో ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపిస్తూ ఆదివారం మధ్యాహ్నం ఆయుధాలు ధరించిన కొందరు యువకులు ఆయన నివాసంపై రాళ్లు రువ్వడంతో పాటు లోపలికి చొరబడేందుకు యత్నించారు. భద్రతా దళాలు టియర్‌గ్యాస్ ప్రయోగించి, వారిని చెదరగొట్టాయి. వెనక్కి వెళ్లిన దుండుగులు ఆదివారం రాత్రి తిరిగి చైర్మన్ నివాసంలోకి చొరబడేందుకు యత్నించగా, వారిని అడ్డుకునేందుకు కాల్పులు జరిపినట్లు భద్రతా దళాలు పేర్కొన్నాయి. చురాచంద్‌పూర్ జిల్లా సమీపంలోని తుయిబాంగ్ ప్రాంతంలో కొందరు ఆందోళనకారులు టైర్లను తగులబెట్టారని, టియర్‌గ్యాస్‌తోవారిని చెదరగొట్టారని అన్నారు.

## ఓబీసీ సెల్ చైర్మన్ గా నియమితులైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



జిల్లెడు చౌదరి గూడెం , (లోకల్ గైడ్ ): తెలంగాణ రాష్ట్ర ఓబీసి సెల్ చైర్మన్ నియమితులైన షాద్‌నగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు జిల్లెడు చౌదరి గూడెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జిల్లేడు చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలివేంద్రం పల్లి రాజు మాట్లాడుతూ అర్ధరాత్రి అయినా అన్నా అంటే నేనున్నాను అని పలికే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అంకితభావం, పట్టుదల, ప్రజల మనిషి, అనునిత్యం ప్రజాసేవకే అంకితమైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పనితనాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆధారంగా ఓబీసీ సెల్ చైర్మన్ గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శంకరన్నకు జిల్లేడు చౌదరి గూడెం మండలం కాంగ్రెస్ పార్టీ, ప్రజల తరపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుక గూడెం సర్పంచ్ బందయ్య, రావిర్యా ల నీలయ్య, ఉప సర్పంచ్ ముసిరిగళ్ళ జంగయ్య, పద్మారం మాజీ చెనిగారి నర్సిములు, వీరన్న పేట్ సలీమ్, గాలిగూడ మాజీ సర్పంచ్ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్ నర్సింహా రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంచిని సమాజానికి చేరవేయడం మా లక్ష్యం

## - గిరీష్ మల్పాని




హైదరాబాద్, 23 మార్చి (లోకల్ గైడ్) : మన సమాజానికి మంచిని చేరవేయడమే లక్ష్యంగా "సింపోజియం" అనే తటస్థ జ్ఞాన వేదికను ఏర్పాటు చేశామని ఆ సంస్థ ప్రతినిధి గిరీష్ మల్పాని తెలిపారు. ఈ వేదిక ఎలాంటి లాభాపేక్షలేని జ్ఞాన వేదిక అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తో కలిసి స్థాపించామన్నారు. ఈ వేదికను తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ సమక్షంలో సీనియర్ బ్యూరోక్రాట్లు, పరిశ్రమ ప్రముఖులు, హెచ్‌ఎన్ఐలు, ఐఎస్బీ అలుమ్ని, ట్రస్టీలు, సలహాదారులు కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ట్రస్టీలుగా మాజీ ముఖ్య కార్యదర్శి డా. సమీర్ శర్మ , ఎమ్‌పిఎం గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి శ్రుతి మల్పాని, ఐఎస్బీ ప్రొఫెసర్ అశ్విని ఛాత్రే, శ్రీకాంత్ పోరికా మద్దతు అందిస్తున్నారని గిరీష్ మల్పాని అన్నారు. ఈ వేదికకు సలహాదారులుగా హరీశ్ చంద్ర ప్రసాద్, కేకే మహేశ్వరి, రాహుల్ మిత్రా, శ్రీమతి శుభ్ర మహేశ్వరి ఉంటారని తెలిపారు. యువతను అన్ని రంగాల్లో రాణించేలా వేదిక కృషి చేస్తుందని చెప్పారు. అంతే కాకుండా మెరుగైన సమాజం కోసం పని చేస్తామన్నారు గిరీష్ మల్పాని. ఇక పలు అంశాలపై నిరంతర అధ్యయన వేదికగా సింపోజియం రూపుదిద్దుకుంది. విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడం, అలాగే సాంకేతిక అనుభవాలతో విద్యను అనుసంధానం చేయడం వేదిక లక్ష్యమన్నారు గిరీష్ మల్పాని. పాఠ్య విద్యకు తోడుగా ఓపెన్ చర్చల ద్వారా సమగ్ర అవగాహన పెంపొందించడంపై దృష్టి సారిస్తోంది. ఈ సందర్భంగా శ్రీ గిరీష్ మల్పాని మాట్లాడుతూ, సింపోజియం డిగ్రీలు ఇచ్చే సంస్థ కాదని, ఆలోచనా విధానం, నిర్ణయ సామర్థ్యం, అవగాహనను పెంపొందించే క్లబ్ తరహా వేదిక అని తెలిపారు. అపోహలు, తప్పుడు సమాచారాన్ని తగ్గించేందుకు నిపుణుల అనుభవాలను సమాజానికి చేరవేయడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. అనేక అంశాలపై చర్చలకు సీనియర్ అధికారులు కూడా చురుకుగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ శర్మ, అజయ్ మెహ్రా, సునీల్ శర్మ, అంజనీ కుమార్, అమిత్ గార్గ్, విక్రమ్ సింగ్ మాన్ లు పాల్గొన్నారు.




# అమెరికా తర్వాత మనమే..

## సైబర్ బాధిత దేశాల్లో రెండో స్థానంలో భారత్

## ఏఐని ఆయుధంగా మలుచుకుంటున్న నేరస్తులు..

## కృత్రిమ మేధ సాయంతో కొత్త తరహా నేరాలకు శ్రీకారం



పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్, నకిలీ జాబ్ ఆఫర్స్.. తీరు ఏదైనా సైబర్ మోసాలు ఇప్పుడు నిత్యకృత్యం అయ్యాయి. ఇంటర్నెట్ వినియోగం అధికం అవుతున్న కొద్దీ నేరాల సంఖ్య పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సైబర్ మోసాలకు అత్యధికంగా గురవుతున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో నిలిచిందంటే ముప్పు తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సైబర్ నేరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం గణనీయంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. సైబర్ నేరగాళ్ల లక్ష్యంగా ఉన్న దేశాల్లో అమెరికా తర్వాత భారత్ నిలిచింది. భారత్‌లో ఆంగ్లం మాట్లాడే డిజిటల్ వినియోగదారులు అధికంగా ఉండటం, ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీలు వేగంగా విస్తరిస్తుండటమే ఇందుకు ప్రధాన కారణమని అమెరికాకు చెందిన టెక్నాలజీ దిగ్గజం మెటా పేర్కొంది. ప్రస్తుతం ఈ ముఠాలు ఒక ప్రొఫెషనల్ వ్యాపార సంస్థల తరహాలో అత్యంత వ్యవస్థీకృతమై పనిచేస్తున్నాయని తెలిపింది. వీరు తమ లక్ష్యిత వ్యక్తులను గుర్తించడానికి, భారీ స్థాయిలో మోసాలకు పాల్పడటానికి సోషల్ మీడియా, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్స్, ఇతర డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తున్నారని 2026 ప్రథమార్థానికి సంబంధించిన అడ్వర్సరియల్ థ్రెట్ రిపోర్ట్‌లో వెల్లడించింది.

### కోట్లాది ఖాతాలకు చెక్..

కంపెనీ విధానాలను ఉల్లంఘించిన, అలాగే మోసాలు, మోసపూరిత పద్ధతులు అవలంబించిన వ్యక్తులు, ప్రమాదకరమైన సంస్థలకు చెందిన 15.9 కోట్ల పైచిలుకు అడ్వర్టై?టజింగ్ ఖాతాలను, 1.09 కోట్ల కంటే ఎక్కువ ఫేస్‌బుక్, ఇన్‌స్ట్?రగామ్ ఖాతాలను, 6,00,000 ఫేస్‌బుక్ పేజీలను 2025లో తొలగించినట్టు మెటా ప్రకటించింది. గత ఏడాది మోసపూరిత అడ్వర్టై?టజింగ్ ఖాతాల్లో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రాకముందే 92% తొలగించినట్టు తెలిపింది.

### కొత్త తరహా మోసాలు..

ప్రజల బలహీనమైన పరిస్థితులను, మానసిక ఆందోళనను ఆసరాగా చేసుకుని కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని మెటా తెలిపింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి తక్కువ ధరలో అద్దె ఇళ్ల కోసం వెతికే వారిని లక్ష్యంగా చేసుకుని నకిలీ అద్దె ఇళ్ల ప్రకటనలను పోస్ట్ చేసే నెట్‌వర్క్‌లను పరిశోధకులు కనుగొన్నారు. మరో కలవరపరిచే ధోరణి ఏమంటే నకిలీ అంత్యక్రియల లైవ్‌స్ట్రీమ్ మోసాలు. ఇందులో అంత్యక్రియల సేవా నిర్వాహకులుగా నటిస్తూ ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను సైబర్ నేరగాళ్లు సంప్రదిస్తారు. లేని స్మారక సేవలను ప్రత్యక్ష ప్రసారం చేస్తామని చెప్పి అందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని మెటా తెలిపింది.

### సులభంగా నేరాలు..

భారత్‌లో సైబర్ నేరాలకు సంబంధించిన ఆర్థిక నష్టాలు భారీగా పెరిగాయి. 2024లోనే అంచనా వేసిన నష్టాలు రూ.22 వేల కోట్లు దాటాయి. ఇది సైబర్ దాడుల తీవ్రతను నొక్కిచెబుతోంది. ప్రస్తుతం అనేక ఫిషింగ్ మోసాలు ఏఐ ద్వారా రూపొందించిన సందేశాలతో జరుగుతున్నాయి. దీనివల్ల వాటిని గుర్తించడం మరింత కష్టతరంగా మారుతోంది. జెనరేటివ్ ఏఐ వల్ల మోసగాళ్లకు నేరం చేయడం సులభతరమైంది.

### ఏఐ ఆధారిత యాప్స్‌తో..

వాస్తవికమైనవిగా భ్రమించేలా సందేశాలను, నకిలీ ప్రొఫైల్స్‌ను, అత్యంత క్లిష్టమైన ఫిషింగ్ వెబ్‌సైట్స్‌ను సృష్టించడానికి నేరగాళ్లు ఏఐని ఉపయోగిస్తున్నారు. డీప్‌ఫేక్ సాంకేతికత అసలైన కంటెంట్‌కు, మార్చిన కంటెంట్‌కు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని కనుగొనడం మరింత క్లిష్టతరం చేసింది. అశ్లీల చిత్రాలను రూపొందించే ఏఐ ఆధారిత యాప్స్ వెల్లువెత్తడం కూడా ఒక పెద్ద ముప్పుగా మారింది. ఈ సాధనాలతో వ్యక్తుల సమ్మతి లేకుండా నకిలీ నగ్న చిత్రాలను సృష్టిస్తున్నారు. వీటి ద్వారా వ్యక్తుల గోప్యతకు, వ్యక్తిగత భద్రతకు తీవ్రమైన ముప్పును కలిగి స్తున్నారు. వీటిని బహిర్గతం చేస్తామంటూ బెదిరించి వేధింపులకు, బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇటువంటి యాప్స్‌ను అరికట్టడానికి, వీటిని ప్రచారం చేసే లక్షలాది ప్రకటనలను తొలగించామని, ఆ సేవలను ప్రోత్స హించే అనేక ఖాతాలు, నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకున్నామని మెటా నివేదించింది.

### ఆగ్నేయాసియా నుంచి..

భారతీయ వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్న అనేక నెట్‌వర్క్‌లు ఆగ్నేయాసియాలోని మయన్మార్, కంబోడియా, లావోస్ వంటి ప్రాంతాల్లో వ్యవస్థీకృత స్కామ్ కేంద్రాల నుంచి పనిచేస్తున్నాయి. మోసగాళ్ల ముఠాలు ఒకే చోట స్థిరంగా ఉండటం లేదు. వీరు నిరంతరం తమ ప్రాంతాలను మారుస్తూనే మోసపూరిత విధానాలను మరింత మెరుగుపరుస్తున్నారని మెటా వెల్లడించింది.

# గ్యాస్ తంటాలు.. విద్యుత్ మంటలు

## సెంచరీ(మి.యూ.)కి చేరువలో ఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగం

## మార్చి మొదటి వారంలోనే రికార్డు స్థాయికి చేరిన కరెంట్ వాడకం

## ఈపీడీసీఎల్ పరిధిలో 16 శాతం పెరిగిన విద్యుత్ డిమాండ్

## 34 డిగ్రీల ఉష్ణోగ్రతలే వినియోగ పెరుగుదలకు ఒక కారణం

## గ్యాస్ కొరతతో ఎలక్ట్రిక్ స్టౌలు, ఇండక్షన్‌ల వినియోగం మరో కారణం



విశాఖపట్నం: ఎక్కడో విదేశాల్లో బాంబు దాడులు జరుగుతుంటేం ఇక్కడ విద్యుత్ మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. సాగర నగరంలో ఒకవైపు భానుడు నిప్పులు చెరుగుతుంటేం మరోవైపు అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ మేఘాలు ఇళ్లల్లో 'విద్యుత్ మంటలు' రేపుతున్నాయి. ఈ అసాధారణ పరిస్థితుల ప్రభావంతో నగరంలో విద్యుత్ వినియోగం గతంలో ఎన్నడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. మండుతున్న ఎండల నుంచి ఉపశమనం కోసం ఓవైపు ఏసీలు, కూలర్లు గిర్రున తిరుగుతుండగాం మరోవైపు యుద్ధం కారణంగా ఏర్పడిన గ్యాస్ కొరతకు ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టౌవ్‌ల వినియోగం ఊపందుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో గతేడాదితో పోలిస్తే ఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయికి చేరుకుంది. గత పది రోజులుగా రోజువారీ వినియోగంలో సుమారు 16 శాతం అదనపు లోడు నమోదవుతోంది.

### మార్చిలోనే మండుతున్న ఎండలు

నగరంలో ఎండల ప్రభావం మంటపుట్టిస్తోంది. నడివేసవి రాకముందే ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరుకుంటున్నాయి. దీంతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయికి చేరుతోంది. గాలిలో ఉష్ణోగ్రతలు 32--34 డిగ్రీల లోపే నమోదవుతున్నా.. ఉక్కబోత మాత్రం 40 డిగ్రీల ప్రభావాన్ని చూపిస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి వేసవి మరింత ఇబ్బందికరంగా ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలు ప్రజల్లో ఇప్పుడే గుబులు పుట్టిస్తున్నాయి. వేడి నుంచి ఉపశమనం పొందడానికి అంతా ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను విపరీతంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈపీడీసీఎల్ పరిధిలో మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ మొదటి వారం నుంచి విద్యుత్ వాడకం పెరుగుతుంది. కానీ ఈసారి మార్చి మొదటి వారం నుంచే డిమాండ్ గరిష్ట స్థాయికి చేరింది.

### 16 మిలియన్ యూనిట్లు అదనం

ఈపీడీసీఎల్ పరిధిలో మార్చి నెలలో ప్రతి రోజూ సగటున 78 నుంచి 81 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతుంటుంది. అయితే భానుడి ప్రతాపంతో ఈ వినియోగం గణనీయంగా పెరిగిపోయింది. గత కొద్ది రోజులుగా రోజువారీ సగటు విద్యుత్ వినియోగం కంటే 14 నుంచి 16 మిలియన్ యూనిట్లు అధికంగా నమోదవుతోంది. ప్రతి రోజూ వినియోగం సెంచరీకి (100 మిలియన్ యూనిట్లు) చేరువలో ఉండటం గమనార్హం. ఈ నెల 7వ తేదీన 96.50 మిలియన్ యూనిట్లు, 12వ తేదీన 96.37 మిలియన్ యూనిట్లుగా నమోదుకావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

### 'ఇండక్షన్' వినియోగం పెరుగుదల

విద్యుత్ వినియోగం పెరగడానికి కేవలం ఎండలు మాత్రమే కారణం కాదు.. విదేశాల్లో జరుగుతున్న యుద్ధం కూడా పరోక్షంగా ఈపీడీసీఎల్‌పై భారం వేసింది. యుద్ధం కారణంగా వంటగ్యాస్ సరఫరాలో అనిశ్?చతి, పెరిగిన సిలిండర్ ధరల ప్రభావం నేరుగా సామాన్యుడి వంటగదిపై పడింది. చాలామంది వినియోగదారులు వంటగ్యాస్‌కు బదులుగా ఇండక్షన్ స్టౌవ్‌లు, ఎలక్ట్రిక్ స్టౌవ్‌లు, ఇమ్మెర్షన్ హీటర్లను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా గృహ వినియోగంలో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. ఒక్కో ఇంట్లో వినియోగించే ఇండక్షన్ స్టౌవ్‌లు గ్రిడ్‌పై తీవ్రమైన అదనపు భారాన్ని మోపుతున్నాయి.

### అధికారుల కసరత్తు

శ్రీకాకుళం, విజయనగరం, రాజమండ్రి, ఏలూరు జిల్లాలతో పోలిస్తే విశాఖ నగరంలో డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. సాధారణంగా విశాఖలో ఈ సమయంలో 25 నుంచి 28 మిలియన్ యూనిట్ల వినియోగం ఉండాలి.. కానీ ఈసారి అది 31 మిలియన్ యూనిట్లు దాటుతోంది. పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడానికి ఏపీఈపీడీసీఎల్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. సాయంత్రం వేళల్లో (పీక్ అవర్స్) గరిష్ట డిమాండ్ 4800 మెగావాట్ల మార్కును దాటుతోంది. ఈ పరిస్థితుల్లో ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు తలెత్తకుండా తనిఖీలు చేపట్టడంతో పాటు, నిరంతర సరఫరా కోసం గ్రిడ్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించారు.

### విద్యుత్ పొదుపు పాటించాలి

డిమాండ్ పెరుగుతున్నా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. నిరంతరం సర్కిల్స్ వారీగా సమీక్షలు నిర్వహిస్తూ.. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. వినియోగదారులు కూడా అనవసరమైన విద్యుత్ వాడకాన్ని తగ్గించి సహకరించాలి.

# విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి.

- మార్కుల కోసం కాకుండా సబ్జెక్టు పైన పూర్తి పట్టు సాధించాలి.
- అభ్యాసనమే మనిషిని పరిపూర్ణుణి చేస్తుంది.
- విద్యార్థులకు అభ్యున్నతికి ఆర్బిఓఎల్ ఎల్లప్పుడు అండగా ఉంటుంది.
- ఆర్బిఓఎల్ ఎండీ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి.






లోకల్ గైడ్/తాండూర్: విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా, సబ్జెక్టు పైన పూర్తి పట్టు సాధిస్తూ ఏకాగ్రతతో చదివి ఉన్నతంగా రాణించాలని ఆర్బిఓఎల్ ఎండి సరళ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమవారం బాలికల కోసం తాండూర్ పట్టణ పరిధిలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో హిందూ ధార్మిక పరిషత్ నిర్వహిస్తున్న ఈప్ సెట్(ఈఏపీసిఈటి) కోచింగ్ తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం ఆమె మాట్లాడుతూ...విద్యార్థులు మార్కుల కోసమే కాకుండా, విషయ పరిజ్ఞానం పెంచుకొని పోటీ పరీక్షలో విజయం సాధించాలన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు నిర్దేశించిన ప్రణాళికను తూచ తప్పకుండా పాటిస్తూ ముందుకెళ్లాలని తెలిపారు. తద్వారా విద్యార్థులు తప్పకుండా విజయం సాధిస్తారని స్పష్టం చేశారు. అయితే గత సంవత్సరం తాండూరులో మొదటి సారిగా హిందూ ధార్మిక పరిషత్ శిక్షణ నిర్వహించి... అనేక మంది విద్యార్థినీల భవిష్యత్తుకు పునాదులు వేశారని అన్నారు. ఈ సంవత్సరం కూడా బాలికల కోసం ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని ఇందుకు మా వంతు సహకారం కూడా తప్పకుండా అందిస్తాం అని హామీ ఇచ్చారు.ముఖ్యంగా ఆర్బిఓఎల్ నుంచి అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తున్నాం. ఇక ముందు కూడా అందిస్తాం అని అన్నారు.కాబట్టి విద్యార్థులు ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక పరిషత్ గౌరవ అధ్యక్షులు కరణం పురుషోత్తం రావు, తాండూరు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జి. నరేందర్, ఈఏపిసిఈటి కోచింగ్ కన్వీనర్ పర్యాద రామకృష్ణ,హిందూ ధార్మిక పరిషత్ సభ్యులు ఓం ప్రకాష్, సోమాని,వినోద్ జైన్, పటేల్ విజయ్ కుమార్, జయంత్,అధ్యాపకులు,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి మాకు ఇప్పించండి.

- పలుమార్లు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లిన పట్టించుకోని అధికారులు.
- న్యాయం చేయాలంటూ కలెక్టర్ ను ఆశ్రయించిన రైతు.



లోకల్ గైడ్ / బంట్వారం:మా భూమి మాకు రికార్డులలోకి ఎక్కించాలంటూ ఓ రైతు జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించాడు. రైతు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. బంట్వారం గ్రామానికి చెందిన జంగంగారి ప్రతాప్ కు సర్వే నంబర్ 29లో రెండు ఎకరాల భూమి ఉంది. 2010 సంవత్సరంలో తన తండ్రి జంగంగారి రాములు మరణించిన తర్వాత ఆ భూమిని వరాసత్వంగా 2013లో తన తల్లి జంగంగారి అమృతమ్మ పేరుపై 2 ఎకరాల భూమి పట్టా చేయించుకున్నట్లు చెప్పారు. అయితే ఆ భూమి 2017 వరకు భూ రికార్డుల్లో సక్రమంగా ఉండగా, 2018లో ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన తర్వాత భూ రికార్డుల్లో కనిపించడం లేదని తెలిపారు. ఆర్ఎస్ఆర్ సమస్య కారణంగా భూమి డిలీట్ అయిందని తెలిపారు. దాన్ని సరిదిద్దాలని 2018 నుంచి బంట్వారం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాళ్లు సైతం మొక్కిన కూడా సమస్యను పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోసోమవారం వికారాబాద్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా తన భూమిని రికార్డుల్లోకి ఎక్కించి సమస్యను పరిష్కరించి, న్యాయం చేయాలని బాధితుడు అధికారులను కోరారు.

# రాత్రి వేళల్లో కట్టుదిట్టమైన నిఘా.

బంట్వారం ఎస్సై విమల.




లోకల్ గైడ్/బంట్వారం: మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు రాత్రి వేళల్లో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై విమల తెలిపారు. గత నెలలో చోటుచేసుకున్న ఆవుల చోరీ ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని వెల్లడించారు.సీసీ కెమెరాల ఆధారంగా పూర్తి సమాచారాన్ని సేకరించినట్లు పేర్కొన్న ఆమె, మండలంలోని అన్ని గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మండల ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఎస్సై విమల, స్పష్టం చేశారు.

# మొండిబకాయిలు ఉన్న షాపులకు తాళం.

- పన్నులు చెల్లించకపోతే గ్రాంట్లు నిలిచిపోతాయి.
- వెంటనే ఆస్తి పన్నులు చెల్లించాలి.- మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆస్తి పన్ను మొండిబకాయలు ఉన్న యజమానులకు రెడ్ నోటీసులు జారీ చేయడంతో పాటు తాళాలు వేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సోమవారం రెవెన్యూ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, జవాన్లు మొండి బకాయి దారుల షాపుల దగ్గరకు వెళ్లి తాళాలు వేయడం జరిగింది.దీంట్లో భాగంగా,పోట్లీ మహారాజ్ దేవాలయానికి సంబంధించి షాపులను సీజ్ చేయడం జరిగిందనీ తెలిపారు.అదేవిధంగా పలు దుకాణాలు ప్రైవేటు ఆస్తులకు సంబంధించి మొండి బకాయి ఉన్న వారికి రెడ్ నోటీసులు అందిస్తూ, కట్టకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పన్నులు చెల్లించకపోతే మున్సిపాలిటీ గ్రాండ్లు నిలిచిపోయే అవకాశం ఉందని వివరించారు.పట్టణ ప్రజలు పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, ఆర్ ఐ రాములు, బిల్ కలెక్టర్ నాగేందర్, కపిల్, వాడా ఆఫీసర్ గోపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమేష్,జవాన్లు తదితరులు ఉన్నారు.

# సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్, డ్రైవ్..

173 మందిపై కేసులు నమోదు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ-× రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 173 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడగా, వారిపై కేసులు నమోదు చేశారు. ఇందులో 138 ద్విచక్ర వాహనదారులు, 10 ఆటో డ్రైవర్లు, 22 కార్ డ్రైవర్లు, 3 హెవీ వాహనదారులు ఉన్నారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను పరిశీలిస్తే: 145 మంది: 36 ఎం జి,100 ఎంఎల్ నుంచి 200 ఎంజి/100 ఎంఎల్ మధ్య 15 మంది: 201 ఎంజి/100 ఎం.ఎల్ నుంచి 300 ఎం జి/ఎం.ఎల్ మధ్య13 మంది: 301 ఎంజి/100 ఎంఎల్ నుంచి 550 ఎం జి/100 ఎం ఎల్ మధ్య మద్యం సేవించి వాహనం నడిపినట్లు గుర్తించారు. పట్టుబడిన వారందరినీ చట్టపరమైన చర్యల కోసం కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత- 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నా అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఇక గత వారం (2026 మార్చి 16 నుంచి, 2026 మార్చి 21 వరకు) నమోదైన డ్రంక్ డ్రైవింగ్ కేసులలో మొత్తం 358 కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 356 మందికి జరిమానా 2 మందికి జరిమానాతో పాటు సోషల్ సర్వీస్ శిక్ష విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్తలు పాటించాలని, రోడ్డు భద్రతలో సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాల గొంతును ముస్తారా?

## బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి మిడ్జిల్ :



మిడ్జిల్ మార్చి 23(లోకల్ గైడ్ ):ఎంతమందిని అరెస్టు చేసిన రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తూనే ఉంటుందని, సమస్యలపై పోరాటం చేస్తామంటే అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని, పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కడం ఇకపై మానుకోవాలని పాలమూరు జిల్లా బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి అన్నారు కాంగ్రెస్ సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు పిలుపు మేరకు చలో అసెంబ్లీ కార్యక్రమం కు పిలుపునిచ్చిన సందర్భంలో మిడ్జిల్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి నాలుగో వార్షికోత్సవ కార్యక్రమంలో పూజలో గుడిలో ఉన్న మమ్మల్ని ముందస్తు అరెస్టు చేయడాన్ని త్రీవంగా ఖండించారు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడానికి ఇచ్చిన 6 హామీలు నెరవేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రతి మహిళకు స్కూటీ ఇస్తా అని చెప్పారు,పెన్షన్ పెంచుతామని చెప్పారు, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం ఇస్తామని చెప్పారు, రైతు భరోసా కింద ప్రతి ఆరు నెలకు ఒకసారి ఎకరాకు 6000 రూపాయలు ఇస్తామని ,చెప్పి ఇప్పటికీ రైతు భరోసా డబ్బులు పంపిణీ చేయలేదు విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వడం లేదు మహిళలకు ఉచితంగా వడ్డీ లేని రుణాలు ఇస్తామని వాగ్దానం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ యొక్క మోసాలు చెప్పుకుంటా పోతే చాలా ఉన్నాయని అన్నారు రాబోవు రోజుల్లో ప్రజలు చైతన్యవంతులై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అరెస్టులతోని ఉద్యమాన్ని ఆపలేరు గత బి ఆర్ ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని అరెస్టులు కాదు ఆరు గ్యారెంటీలు అమలు చేయండి అని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అరెస్టులు చేసిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి



నారాయణపేట మార్చి 23(లోకల్ గైడ్ )::నారాయణపేట మండలం ఆపిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం మహిళా సమైక్య భవన నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి భూమి పూజ నిర్వహించా రు.స్థానిక పాత ప్రాథమిక పాఠశాల దగ్గర గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలీస్ వెంకటరెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ కార్మిక సంఘాల వైఫల్యమే అక్రమ అరెస్టులు...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)డ్యూటీలో ఉన్న సింగరేణి సివిక్ కాంట్రాక్టు కార్మికులను అరెస్టు చేయడం జాతీయ కార్మిక గుర్తింపు సంఘాల వైఫల్యమేనని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి మణిరాం సింగ్,ఎఐఎఫ్టీయు రాష్ట్ర నాయకులు ఎం పోషమల్లు,సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్,టి యు సి ఐ రాష్ట్ర నాయకులు గోగర్ల శంకర్ లు అన్నారు.సోమవారం వారు వేమన పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతు కార్మిక వర్గానికి కంటకంగ ఉన్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని,హైదరాబాద్ లోని సెంట్రల్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నా ను అడ్డుకోవడంలో భాగంగానే ఈ అక్రమ అరెస్టులు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తాము కార్పొరేట్ల పక్షమే అని కార్మికుల్ని అరెస్టు చేసి నిరూపించుకుంది అని అన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 29చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చడమే కాకుండా యజమాన్యాల కాళ్ల కింద బానిసలను చేసే ఈ కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పోరాడుతున్నాయని,ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు జరుగుతున్నాయని,బిజెపి ఇతర రాష్ట్రాల్లో మేము అమలు చేయబోమని తీర్మానాలు కూడా చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాయని అన్నారు.ఏప్రిల్ 1నుండి అన్ని రాష్ట్రాల్లో లేబర్ కోడ్ లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని ఇది అమానుషమని అన్నారు.బావ ప్రకటన స్వేచ్ఛను,రాజ్యాంగం కల్పించిన నిరసనలు,ప్రజాస్వామ్య హక్కులపై ప్రశ్నించే హక్కును ఆటంకపరచడమే ఈ అరెస్టులు అని ఈ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

# కట్న వేధింపుల కేసులో భర్తకు జీవిత ఖైదు శిక్ష





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పఠాన్ చేరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కట్న మరణం కేసులో ప్రధాన నిందితుడికి కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించింది. పోలీసుల వివరాల ప్రకారం, కర్నూలు జిల్లా చిన్నకొత్తల గ్రామానికి చెందిన గువ్వల రాజశేఖర్ రెడ్డి (43), సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ప్రస్తుతం పఠాన్ చేరులోని సింఫనీ పార్క్ హోమ్స్‌లో నివసిస్తున్నాడు. 2016లో వివాహం జరిగిన తర్వాత, పెళ్లి సమయంలో రూ.28 లక్షల నగదు, 80 తులాల బంగారం కట్నంగా ఇచ్చినప్పటికీ, మరింత కట్నం కోసం భార్యను నిరంతరం వేధింపులకు గురిచేశాడు. 2020 జనవరి 12న బాధితురాలు తన తల్లికి ఫోన్ ద్వారా వేధింపుల విషయాన్ని తెలియజేసి, అదే రోజు పఠాన్ చేరు లోని తన అత్తింట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కట్న వేధింపుల కారణంగానే తన కుమార్తె ఈ దారుణ నిర్ణయం తీసుకుందని భావించిన బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తులో నిందితుడు నిరంతరం మానసికంగా వేధింపులకు గురిచేసినట్లు తేలింది. ఈ నేపథ్యంలో 2020 జనవరి 29న నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, 2020 మార్చి 10న డీఎస్పీ ఆర్.రాజేశ్వర్ రావు చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారణ అనంతరం సంగారెడ్డి 2 అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి డాక్టర్ పి.పి.కృష్ణ అర్జున్ ప్రధాన నిందితుడు గువ్వల రాజశేఖర్ రెడ్డిని దోషిగా తేల్చి, జీవిత ఖైదుతో పాటు రూ.1,000 జరిమానా విధించారు. మిగతా నిందితులు (ఏ2 నుంచి ఏ4 వరకు) నిర్దోషులుగా విడుదలయ్యారు.

# మాదారం గ్రామ పంచాయతీ అభివృద్ధి పదంలో ముందడుగు

-ఎం పీ నిధులనుండి హ్యాండ్ బోర్ కు కృషి

-సర్పంచ్ ఉమారాణి నరేష్





ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 23 : కారేపల్లి మండలం మాదారం గ్రామ పంచాయతీ అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుంది. సర్పంచ్ ఉమారాణి ఆదేశానుసారం పంచాయతీ పరిధిలోని గోవిందు తండా గ్రామంలో " ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక " కార్యాచరణ కార్యక్రమం లో భాగంగా పారిశుధ్య , డ్రైనేజీ పనులను గ్రామ పంచాయతీ సిబ్బంది తో ఉపసర్పంచ్ లాలు మంగ ఆధ్వర్యంలో ముమ్మారంగా మరమ్మతులు చెయ్యడం జరిగింది . సర్పంచ్ ఉమా నరేష్ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా , ఎమ్మెల్యే సహకారం కోసం వివిధ కార్యక్రమాల్లో బిజీగా ఉన్న నమ్మిన ప్రజలకు ఓమ్ము చెయ్యకుండా రానున్న రోజుల్లో గోవిందు తండా గ్రామ ప్రజలు ఇబ్బంధులకు గురై ఆనారోగ్య నీకి గురికాకుండా ఉపసర్పంచ్ లాలు మంగను శనిటేషన్ పనుల్లో నిమగ్నమై ఉండే విధంగాఅ చరవాణిలో దిశ నిర్దేశం చేస్తూ గ్రామ మాల్లో ఉన్న డ్రైనేజీ లో పేరుకు పోయినా వ్యర్థలను , మట్టిని శుభ్రం చేసి గ్రామ ప్రజల గుండెల్లో అభిమానాన్ని సంపాదించుకుంటుంది . సర్పంచ్ ఉమారాణి నరేష్ లు గ్రామ పంచాయతీ కీ ఎన్నో అభివృద్ధి పనులను , నిరుపేదలకు ఆనారోగ్యం రీత్యా ఎం పీ లతో సంప్రదిపులు జరిపి " ఎల్ వో సీ " లాంటి నిధులను ప్రజలకు సమాకుర్చడం జరిగింది. అదేవిధంగా గ్రామ పంచాయతీ కీ మంత్రి రామసహాయం రఘురాం రెడ్డి నిధులనుండి స్థానిక మజీద్ ఎదురుగా "హ్యాండ్ పంపు " కొరకు 80,000 / వేల రూపాయలను మంజూరు చెయ్యడం లో సర్పంచ్ ఉమానరేష్ ముఖ్య పాత్ర పోషించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రజలు సర్పంచ్ కు అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో మాదారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీరా నరేష్ కుమార్ , గోవిందు తండా నాయకులు బానోత్ కోటేష్ , వార్డ్ మెంబర్ బానోత్ సౌందర్య నగేష్ , వాంకుడోత్ వీరన్న ( వీరు ) తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదం అంతం తోటే భగత్ సింగ్ ఆశయ సాధన సాధ్యం

–డీ వై ఎఫ్ ఐ నాయకులు కే. నరేంద్ర , కొండబోయిన నాగేశ్వరరావు





ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 23 : నిత్యం యుద్దాలకు, ప్రపంచంపై పెత్తనం కై, మార్కెట్ల విస్తరణకై, శ్రమ దోపిడీకి కారణం అవుతూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న సామ్రాజ్యవాదం అంతం తోటే భగత్ సింగ్, రాజ్ గురు , సుఖదేవ్ ల ఆశయ సాధన సాధ్యం అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీ వై యఫ్ ఐ ) మాజీ జిల్లా అధ్యక్షులు కే నరేంద్ర , మాజీ నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం డివైఎఫ్ఐ - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 84 వ వర్ధంతి సందర్భంగా కాగడాల ప్రదర్శన జరిపి సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ దాని అత్యున్నత రూపమైన సామ్రాజ్యవాదం ఉగ్రవాదం అణ్వస్త్రలు ఉన్నాయని పేరుతో ప్రస్తుతం ఇరాన్, లేబనాన్ పై చేస్తున్న యుద్ధం అంతకుముందు ఇరాక్, లిబియా, వెనుజులా పై దాడులు కేవలం ప్రపంచంపై పెత్తనం ఆయుధాలు వ్యాపారం అంతకుమించి ఆయిల్ పై ఆధిపత్యం కోసమే ఈ యుద్ధం జరుగుతున్నదని దీనికి కారణం అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రోత్సాహంతో ఇజ్రాయిల్ టెంపరీ తనం కారణంగా ప్రపంచం మూల్యం చెల్లించుకుంటున్నదని గ్యాస్ కొరత, భవిష్యత్తులో పెట్రోలు డీజిల్ కొరత ధరల పెరుగుదల సంభవించనున్నాయని ఈ ప్రభావం నిత్యవసర సరుకుల ధరల పై కూడా పడతాయని వారు విమర్శించారు. ఒక దేశ అధ్యక్షుని చంపివేసిన అక్రమంగా దాడి చేస్తున్న నోరు మెదపకుండా మౌన మోడీ లాగా వ్యవహరించడం కనీసం ఖండించకపోవడం అమెరికా సామ్రాజ్యవాదానికి భారతదేశ విదేశాంగ విధానాన్ని తాకట్టు పెట్టడమేనని విమర్శించారు. ఇరాన్ భారతనుశత్రుదేశంగా పేర్కొనకపోయినా ఇరాన్ లో 160 మంది పసి పిల్లల చావుకు కారణమైన అమెరికా ఇజ్రాయిల్ చర్యల్ని కనీసం ఖండించకపోవడం మోడీ ప్రభుత్వ అమానవీయుతకు నిదర్శనమని తెలిపారు. ప్రపంచ పెత్తనం కోసం జరుగుతున్న ఈ యుద్ధంలో ఇరాన్ కు వ్యతిరేకంగా ఓటు వేయడం యుద్ధాన్ని సమర్ధించడమేనని ఇది భారతదేశ గత విదేశాంగ విధానానికి ప్రస్తుత విదేశాంగ విధానానికి ఉన్న తేడా అని ఇది సమర్ధనీయం కాదని అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న యుద్ధ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ ,రాజ్ గురు , సుఖదేవ్ ల నిజమైన నివాళి అని ప్రజలంతా యుద్ధం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనే నినాదంతో ముందుకు సాగాల ని వారు పిలుపునిచ్చారు . ఈ వర్ధంతి కార్యక్రమంలో రైతు సంఘం డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆధర్ల వినయ్ కుమార్, జిల్లా నాయకులు వజ్జా రామారావు , ముండ్ల ఏకాంబరం , యువజన నాయకులు అన్నారపు కృష్ణ , పోడు భూముల సంఘం నాయకులు పాసిని నాగేశ్వరరావు , గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ఆధర్ల గౌతం , లచ్చయ్య , ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి కలెక్టర్



వనపర్తి మార్చి 23 (లోకల్ గైడ్) జిల్లాలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కు ఆస్కారం లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్సెస్సీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ విచారణ చేయగా, మొత్తం 251 మంది విద్యార్థులకు గానూ, సోమవారం నిర్వహించిన ఆంగ్ల పరీక్షకు 250 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణపై అధికారులకు కీలక సూచనలు చేశారు. విద్యార్థికి విద్యార్థికిమధ్య కనీస దూరాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి ఎటువంటి మొబైల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. విద్యార్థులకు తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా పరీక్షల నిర్వహణలో ఎటువంటి తప్పులు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, పరీక్ష కేంద్రం సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ అధికారుల దాడులు



మాచారెడ్డి లోకల్ గైడ్ మార్చ్ 23:మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో ఎలాంటి అధికారికంగా లైసెన్సులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్నటువంటి కల్లు దుకాణాలపైన కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతురావు ఆదేశాల మేరకు కల్తీ కల్లు విక్రయిస్తున్న ప్రదేశాలలో ఉన్నటువంటి కళ్ళు దుకాణాలను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై లు విక్రమ్ కుమార్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ నుండి ఎలాంటి అనుమతులు లైసెన్సులు లేకుండా ఇష్టానుసారంగా విచ్చలవిడిగా కల్తీ కల్లును విక్రయిస్తే చట్టపరమైన చర్య చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ( డొమెస్టిక్) సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ హెచ్చరించారు.




వనపర్తి ( లోకల్ గైడ్) మార్చి 23 వనపర్తి పట్టణంలోని పలు హోటళ్లలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్ తమ బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటళ్లలో గృహ వినియోగానికి ఉద్దేశించిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీలలో భాగంగా మొత్తం 19 గృహ వినియోగ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గృహ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారి హెచ్చరించారు. హోటల్ యజమానులు తప్పనిసరిగా వాణిజ్య సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని సూచిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.

## ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు టీబీ నిర్మూలనలో ముందంజలో జిల్లా వైద్యశాఖ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి 23: ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా రేపు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద ప్రత్యేక తెమడ పరీక్షలు, పోర్టబుల్ ఎక్స్-రే యంత్రాల ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ మరియు పల్లె దవఖానాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, నసర్పుర ఖ్వాంజలో జరిగే కార్యక్రమంలో తాను పాల్గొననున్నట్లు తెలిపారు. "అవును! మనం క్షయను అంతం చేయగలం!" అనే నినాదంతో ప్రజలు, ఆరోగ్య సిబ్బంది కలిసి పనిచేస్తే టీబీని పూర్తిగా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చడంలో అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి నాల్గవ వార్షికోత్సవం





శంషాబాద్, మార్చ్ 23 (లోకల్ గైడ్); శంషాబాద్ మండలం నర్కుడ పరిధిలోనిశ్రీ అభయ ఆంజనేయ స్వామి 4వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ పరభవ నామ సంవత్సర పంచమి ఉదయం గణపతి హోమము, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ అభిషేకము, అలంకరణ, పూజాఅన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ క్షేత్ర వ్యవస్థాపకులు , రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ నేతృత్వంలో జరిగినవి. కార్యక్రమంలో అశేషంగా రామ భక్తులు, ఆంజనేయస్వామి భక్త బృందం, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ లింగమూర్తి గొప్ప పాలనా దక్షుడు కేయూ, వైస్ ఛాన్సలర్ కర్నాటి ప్రతాపరెడ్డి....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి23(లోకల్ గైడ్ న్యూస్):కాకతీయ విశ్వవిద్యాలయం పాలకుల్లో ప్రొఫెసర్ లింగమూర్తి గొప్ప పాలనా దక్షుడని కేయూ వీసీ కర్నాటి ప్రతాపరెడ్డి కొనియాడారు. ఇటీవల అకాల మరణం చెందిన కేయూ మాజీ వీసీ లింగమూర్తి సంస్మరణర్థం పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన ఆచార్య లింగమూర్తి యాది సభ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆచార్య లింగమూర్తికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, అనంతరం మాట్లాడుతూ మానవతకు మారుపేరు ఆచార్య లింగమూర్తి అని కొనియాడారు. కేయూ జర్నలిజం విభాగం సెమినార్ హాల్ లో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సలర్ హాజరై లింగమూర్తి చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ప్రస్తుతం వర్సిటీలో ఉన్న పర్మినెంట్ ఉద్యోగులు లింగమూర్తి నియమించిన వాండ్లు 50 శాతం మంది ఉండడం, ఆయన పని తీరుకు ఇది గొప్ప నిదర్శనమన్నారు. ఉద్యోగ నియామకాల్లో వీసీల పాత్ర ఎంతో కీలకమని, వారిపై ఎంతో ఒత్తిడి ఉంటుందన్నారు. ముఖ్యంగా రిక్రూట్మెంట్ ను విజయవంతం చేయడంలో వీసి లింగమూర్తి గణనీయమైన పాత్ర పోషించారని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. 50 సంవత్సరాల కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్రలో అభివృద్ధి కోసం తండ్లాడిన ముగ్గురు,నలుగురు వీసీలలో లింగమూర్తి ఒకరిని ఇలాంటి వీసిలు వస్తే విశ్వవిద్యాలయాలు ఎంతో మెరుగు పడతాయన్నారు. లింగమూర్తి లేని లోటును ఎవరూ తీర్చ లేనిదని, ఆ కుటుంబ సభ్యులు ఈ బాధ నుండి కోలుకునేలా దేవుడు వారికి శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన యూనివర్సిటీకి చేసిన సేవలకు గాను స్మరించుకోవడం కోసం వచ్చే నెల మొదటి వారంలో యూనివర్సిటీ అధికారికంగా లింగమూర్తి సంస్మరణ సభ నిర్వహించనుందని విసి ప్రతాప్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు , టీచర్లకు ఉద్యోగులకు నిస్వార్ధంగా లింగమూర్తి 35 సంవత్సరాల పాటు సేవలందించడం ఎంతో గర్వకారణమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఒత్తిళ్లు, ఇబ్బందులు అధిగమించి ఆయన సుదీర్ఘకాలం పాటు వైస్ చాన్సలర్ గా పని చేయడం చాలా గొప్ప విషయం అని,ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్తామని వీసీ ప్రతాపరెడ్డి అన్నారు. ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ పదవులు వచ్చిన తర్వాత చాలామంది అధికారులు స్వార్థంతో ఆస్తులు పెంచుకునే పనిలో పడతారు కానీ దానికి విరుద్ధం లింగమూర్తి అని అన్నారు. కనీసం తన కుటుంబాన్ని కూడా పట్టించుకోకుండా యూనివర్సిటీకి సేవలందించారన్నారు. పదవిలో ఉన్నప్పుడు ఆర్



బాటలకు పోయే ఎంతోమందితో పోల్చితే,వారి పిల్లల పెళ్లిళ్లు కూడా చాలా సాధారణంగా జరిగాయని తెలిపారు. పదవుల కోసం ఎలాంటి అక్రమాలు చేయలేదని, కొంతమంది స్వార్థం కోసం ఆయనను బ్లాక్ మెయిల్ చేసి ఇబ్బంది పెట్టారన్నారు. ఒక విద్యావేత్తగా, పరిపాలకుడిగా ఆయన ఆదర్శ సేవలు అందించారని కొనియాడారు. ఆ కుటుంబ సభ్యులకు సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని సభలో ఉన్న వారికి సూచించారు. శాతవాహన యూనివర్సిటీ మాజీ వీసీ ఇక్బాల్ అలీ మాట్లాడుతూ ఎస్.ఆర్.ఆర్ కాలేజీలో చదివిన లింగమూర్తి మొదటి నుంచి ఎంతో బ్రిలియంట్ స్టూడెంట్ అని కొనియాడారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఆయన ఎంఫిల్ లో టాపర్ గానిలిచారని, అందరితో నిత్యం కాంటాక్ట్ లో ఉండడం ఆయన గొప్పతనం అని కొనియాడారు. మానవతావాదిగా ఆయన ఎంతో పేరు సంపాదించారని అన్నారు. స్టూడెంట్సు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు, టీచర్లు, ఉద్యోగులు ఆయనలా సేవలందించాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం మాట్లాడుతూ ఆచార్య లింగమూర్తి ఆయనకు తండ్రి లాంటివారని సంబోధించారు. కేవలం లింగమూర్తి గారి వల్లనే తాను ఈ స్థానంలో ఉన్నానని గుర్తు చేసుకున్నారు. 1991 నుంచి తనకు మాజీ విసి లింగమూర్తితో అనుబంధం ఉందని తెలిపారు. ఎస్.డీ.ఎల్.సీ లో సైకాలజీ డిపార్ట్మెంట్ స్థాపించడానికి లింగమూర్తి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన లాంటి ప్రొఫెసర్లు, ఉద్యోగులు రావాలని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మా కుటుంబమంతా సార్ కి సుపరిచితులని తెలిపారు. ఆయన మరణించిన రోజు కొన్ని అనివార్య కారణాలవల్ల తను నాన్ లోకల్ లో ఉండడం వల్ల హాజరు కాలేయకపోయానని ఆయన మరణ వార్త తెలిసి చాలా దుఃఖించానని తెలిపారు. ఆయన సేవలు యూనివర్సిటీ ఉన్నంతకాలం గుర్తుండిపోతాయన్నారు. ఈ యాది సభలో ఆచార్య లింగమూర్తి విశ్వవిద్యాలయానికి చేసిన సేవలకు గాను కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు ఆచార్య లింగమూర్తి ఇంజనీరింగ్ కళాశాలగా పేరు పెట్టాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి ఆచార్య వడ్డే రవీందర్, ఆచార్య ఏం సారంగపాణి, ప్రొఫెసర్ తౌటం శ్రీనివాస్, ప్రొఫెసర్ కుంట ఐలయ్య, ప్రొఫెసర్ బిక్షాలు, ప్రొఫెసర్ స్వర్ణలత, కేయు,పాలకమండలి సభ్యులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ చిర్రరాజు, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య పాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరు శాస్త్రి, ఉపాధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య, డాక్టర్ మమత, భార్గవి శర్మ రమేష్ నాయక్ కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, బోధ నేతర సిబ్బంది నాయకులు వల్లాల తిరుపతి, యాదగిరి, మూర్తి, గిడియన్, పాస్ నాయకులు డాక్టర్ వంగల సుధాకర్, డాక్టర్ ఏ సంపత్ కుమార్, డాక్టర్ ఎం బ్రహ్మం, డాక్టర్ బి వీరేందర్, డాక్టర్ చాగంటి శ్రీనివాస్, డాక్టర్ రాజు నాయక్, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు

# ప్రాణాలతో చెలగాటం? అశ్వారావుపేటలో ఎక్స్పైరీ పానీయాల దందా!

### కాసుల కక్కుర్తితో చిన్నారుల ఆరోగ్యం ఫణంగా!
### ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం!









అశ్వారావుపేట, లోకల్ గైడ్ : వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు ఆశ్రయించే శీతల పానీయాలు ఇప్పుడు విషగుళికలుగా మారుతున్నాయి. అశ్వారావుపేట మండలంలో కొందరు డీలర్ల కాసుల కక్కుర్తి పసి ప్రాణాల మీదకు తెస్తోంది. కాలం చెల్లిన డ్రింక్స్‌ను యథేచ్ఛగా విక్రయిస్తుండటంతో సామాన్య ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారని, మండలంలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన జూపూడి గోపాలరావు తన ఇద్దరు కుమారులు జై ఈశ్వర్ (4), జయదేవ్ (2)లకు స్థానిక షాపులో స్ప్రైట్ బాటిల్ కొనిచ్చారని, అది తాగిన కొద్దిసేపటికే పిల్లలిద్దరూ తీవ్రమైన వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారని, వెంటనే వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలుస్తుంది. బాటిల్‌ను పరిశీలించగా, అది అక్టోబర్ 27, 2025 నాటికే గడువు ముగిసినట్లు తేలింది. అంటే, ఐదు నెలల క్రితమే వాడకూడని పానీయాన్ని ఇంకా మార్కెట్లో అమ్ముతున్నారనే నిగ్గు తేట తెల్లమైందని ప్రజల విమర్శిస్తున్నారు. అశ్వారావుపేటలోని ఒక ప్రధాన కోకాకోలా డీలర్ గత ఏడాది కూడా ఇలాగే ఎక్స్‌పైరీ స్టాక్‌ను గ్రామాలకు సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో ప్రజలు ఆందోళన చేయగా, ఏదో ఒక సాకు చెప్పి తప్పించుకున్న సదరు డీలర్, ఇప్పుడు మళ్లీ అదే దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. మండల వ్యాప్తంగా ఇటువంటి అనేక గ్రామాలకు ఈ కలుషిత పానీయాలు సరఫరా అవుతున్నట్లు సమాచారం. వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తనిఖీలు లేకపోవడం, నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే వ్యాపారులు మూడు పూవులు ఆరు కాయలుగా ఈ అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. తక్షణమే అశ్వారావుపేటలోని శీతల పానీయాల గోడౌన్లపై దాడులు నిర్వహించాలని, కాలం చెల్లిన స్టాక్‌ను విక్రయిస్తున్న డీలర్ల లైసెన్సులను రద్దు చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న ఇలాంటి వ్యాపారాలకు ఫుడ్ సేఫ్టీ అధికారులు స్వస్తి పలకాలని,వేసవి ప్రారంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే, ముందు ముందు ఇంకెన్ని ప్రాణాలు ప్రమాదంలో పడతాయోనని మండల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. చుక్కాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శివోల్ల ఆంజనేయులు తేదీ 23/03/2026 సోమవారం రోజు ఉదయశీచుక్కాపూర్ గ్రామానికి వెటర్నరీ డాక్టర్లు గాలి కుంటూ వ్యాధి నివారణ వ్యాక్సిన్ వేయడానికి రావటం జరుగుతుందనికావున గ్రామ ప్రజలు అందరు పెద్ద ఎత్తున నాలుగు నేలలు నిండిన అన్నీ పశువుల్ని (పశువులు, ఆవులు మరియు గేదెలు) తీసుకుని వచ్చి టీకా వేయించుకొని, టీకాలు వేసే కార్యక్రమంని విజయవంతం చేయగలరని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు తెలిపారు. గమనిక: ఈ వ్యాధికి చికిత్స లేదు, నివారణ ఒక్కటే మార్గం తప్పకుండా గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, మండల పశుసంవర్ధక అధికారి, మాచారెడ్డి డాక్టర్ పి. భగవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ టీకా వేయడం జరుగుతుందని తెలిపారు

## కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ : సోమవారం లోక్‌సభలో కార్పొరేట్ చట్టాల (సవరణ) 2026 బిల్లును కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. సమగ్ర పరిశీలన కోసం ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపాలన్న తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం 2008, కంపెనీల చట్టం 2013లకు మరిన్ని సవరణలను కోరుతోంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను వివరించే ఫైనాన్స్ బిల్లు 2026ను కూడా పరిశీలన కోసం ఆర్థికమంత్రి ప్రవేశపెట్టనున్నారు. కాగా, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టడానిన కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 245-246ను ఉల్లంచి ఈ బిల్లులో ముఖ్యమైన శాసన విధులను మితిమీరి అప్పగించారు. కంపెనీల వర్గీకరణ, మినహాయింపులు, పాటించాల్సిన నిబంధనల నిర్ధారణ, కార్పొరేట్ సామాజిక బాధ్యతకు సంబంధించిన పరిమితి, ఆడిట్ బాధ్యతలు, జరిమానాల చట్రాలు వంటి కీలక విధానపరమైన అంశాలను తగిన శాసన మార్గదర్శకత్వం లేకుండా అనుబంధ శాసనలకు వదిలివేశారని మనీష్ తివారీ విమర్శించారు.

## ప్రపంచంలో 1970ల నాటికన్నా తీవ్రమైన చమురు సంక్షోభం



సిడ్నీ : 1970ల నాటి రెండు సంక్షోభాల కన్నా తీవ్రమైన చమురు సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొంటోందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) చీఫ్ ఫతిహ్ బిరోల్ హెచ్చరించారు. కాన్‌బెర్రాలోని నేషనల్ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఆస్ట్రేలియాలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభం, 1973, 1979 నాటి చమురు సంక్షోభాలు మరియు 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగా తలెత్తిన గ్యాస్ కొరతను కూడా మించిపోయిందని అన్నారు. వాస్తవ పరిస్థితుల ప్రకారం.. ఈ సంక్షోభం ప్రస్తుతం రెండు చమురు సంక్షోభాలు మరియు గ్యాస్ పతనం కలిసినట్లుగా ఉందని అన్నారు. హార్ముజ్ జలసంధిని మూసివేయడం మరియు ఇంధన సౌకర్యాలపై జరిగిన దాడుల కారణంగా ప్రపంచ చమురు సరఫరా రోజుకి సుమారు 11 మిలియన్ బ్యారెళ్ల (బిపిడి) మేర తగ్గిందని, ఇది 1970ల నాటి రెండు సంక్షోభాల కొరత కంటే రెట్టింపును దాటిందని బిరోల్ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన అనంతరం ఏర్పడిన 75 బిలియన్ క్యూబిక్ మీటర్ల కొరతతో పోలిస్తే, లిక్విడ్ సహజవాయువు (ఎల్ఎన్‌జి) సరఫరా సుమారు 140 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేర తగ్గిందని అన్నారు. తొమ్మిది దేశాల్లోని సుమారు 40 చమురు సౌకర్యాలు దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అతిపెద్ద ముప్పును ఎదుర్కొంటుందని, వీలైనంత త్వరగా ఈసమస్య పరిష్కారమౌతుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. అవసరమైతే వ్యూహాత్మక చమురు నిల్వలను విడుదల చేయాల్సిందిగా పలు దేశాలతో తాను చర్చిస్తున్నానని అన్నారు. అయితే ఈ సంక్షోభానికి ఏకైక అత్యంత ప్రధానమైన పరిష్కారం హార్ముజ్ జలసంధిని తెవరడమేనని స్పష్టం చేశారు.

## కెన్యాలో వర్షాలు వరదల వల్ల 80 మందికిపైగా మృతి



నైరోబి : కెన్యాలో వర్షం బీభత్సం సృష్టించింది. వర్షాలు వరదల వల్ల 81 మంది మృతి చెందారని కెన్యా నేషనల్ పోలీస్ సర్వీస్ (ఎన్‌పిఎస్) ఆదివారం వెల్లడించింది. ఈ వర్షాలకు అత్యధికంగా దేశ రాజధాని నైరోబి తీవ్ర ప్రభావితమైంది. నైరోబిలో అత్యధిక ప్రాణ నష్టం జరిగింది. ఈ వర్షాలకు నైరోబిలో 37 మంది చనిపోయారు. ఇక తూర్పు ప్రాంతంలో 21, తీర ప్రాంతంలో 5, న్యాంజా ప్రాంతంలో 7, రిఫ్ట్ వ్యాలీలో 8, కెన్యాలోని మధ్య ప్రాంతంలో 3 మరణాలు సంభవించాయని ఎన్‌పిఎస్ ప్రకటన పేర్కొంది. కాగా, వరదల వల్ల పలు ప్రాంతాల్లో రోడ్లు, మార్కెట్లు, రహదారులు, నీరు, విద్యుత్ మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. 2,690 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే 48 గంటల్లో కూడా నైరోబి, కెన్యా మధ్య, తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కెన్యా వాతావరణ శాఖ (కెఎండి) హెచ్చరించింది.

## కుకీజోచైర్మన్‌పై సాయుధ దుండగుల దాడి..

# భద్రతా దళాల కాల్పులు



ఇంఫాల్ : మణిపూర్‌లోని కుకీజో కమ్యూనిటీ చైర్మన్ హెచ్.థాంగ్లెట్‌పై దాడికి యత్నించిన సాయుధ దుండుగలపై కాల్పులు జరిపినట్లు అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం.. మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ జిల్లా కేంద్రంలోని చైర్మన్ నివాసంలో ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపిస్తూ ఆదివారం మధ్యాహ్నం ఆయుధాలు ధరించిన కొందరు యువకులు ఆయన నివాసంపై రాళ్లు రువ్వడంతో పాటు లోపలికి చొరబడేందుకు యత్నించారు. భద్రతా దళాలు టియర్‌గ్యాస్ ప్రయోగించి, వారిని చెదరగొట్టాయి. వెనక్కి వెళ్లిన దుండుగులు ఆదివారం రాత్రి తిరిగి చైర్మన్ నివాసంలోకి చొరబడేందుకు యత్నించగా, వారిని అడ్డుకునేందుకు కాల్పులు జరిపినట్లు భద్రతా దళాలు పేర్కొన్నాయి. చురాచంద్‌పూర్ జిల్లా సమీపంలోని తుయిబాంగ్ ప్రాంతంలో కొందరు ఆందోళనకారులు టైర్లను తగులబెట్టారని, టియర్‌గ్యాస్‌తోవారిని చెదరగొట్టారని అన్నారు.

## అది భస్మాసుర హస్తంగా మారింది: హరీష్‌రావు



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మాయమాటలతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రైతుల పాలిట అభయ హస్తం భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను రూ.15 వేలకు ఎప్పుడు పెంచుతారో చెప్పాలని నిలదీశారు. తెలంగాణఅసెంబ్లీలో హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు తీరుపై విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రతి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు రూ.12 వేలు ఇస్తామని బడ్జెట్‌లో చెబుతున్నారు. ఈ ప్రభుత్వం రూ.19 వేల కోట్ల రైతు బంధు ఎగ్గొట్టింది. రాష్ట్రమంతా రైతు రుణమాఫీ అమలు కాలేదు. రైతుల పాలిట అభయ హస్తం భస్మాసుర హస్తంగా మారింది. రైతు రుణమాఫీ కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. ఏ నియోజక వర్గంలో చూసినా ఇదే పరిస్థితి నెలకొంది. రుణమాఫీ అమలు పూర్తయిపోయిందని ప్రభుత్వం చెబుతోంది. ఏ గ్రామం వెళ్లినా తమకు రుణమాఫీ కాలేదని రైతులు చెబుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలని కేసీఆర్ రైతు బంధును ప్రవేశపెట్టారు. ఎన్ని విపత్తులు వచ్చినా రైతు బంధును కేసీఆర్ ఆపలేదు. మేము ఒక్క సీజన్ కూడా రైతు బంధును ఎగ్గొట్టలేదు. నాట్లు వేసే సమయంలో ఇవ్వాల్సిన రైతు భరోసాను కోతల సమయంలో ఇస్తున్నారు. మీరు ఎగ్గొట్టిన రైతు భరోసాను ఎప్పుడు ఇస్తారు? బడ్జెట్ ప్రతులను కాపీ పేస్ట్ చేస్తున్నారు. రాజీవ్ యువ వికాసం అంటూ గత బడ్జెట్ లో రూ.6వేల కోట్లు పెట్టారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. గతసారి యువ వికాసం నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?' అని హరీష్ రావు అన్నారు.

# ది న్యూ అడిక్షన్ ఎకానమీ.. మీ మెదడుపై అదృశ్య యుద్ధం!



ప్రపంచం మొత్తం మీ అరచేతిలో ఉందని మీరు సంబరపడుతున్నారా? కానీ వాస్తవానికి ఆ అరచేతిలో ఉన్న స్మార్ట్‌ఫోనే మిమ్మల్ని బందీని చేస్తోందని మీకు తెలుసా? సిలికాన్ వ్యాలీలోని టెక్ కంపెనీలు కేవలం సాఫ్ట్‌వేర్‌ను మాత్రమే తయారుచేయడం లేదు; అవి మన ప్రమేయం లేకుండానే మనల్ని బానిసలుగా మార్చే 'డిజిటల్ డ్రగ్స్'ను డిజైన్ చేస్తున్నాయి. దీనినే నిపుణులు 'అడిక్షన్ ఎకానమీ' అని పిలుస్తున్నారు.

### మీ సమయమే వారి పెట్టుబడి!

సాధారణంగా ఏదైనా వస్తువు కొనాలంటే మనం డబ్బులు చెల్లిస్తాం. కాని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి యాప్స్ మనకు ఉచితంగా సేవలు అందిస్తున్నాయని మనం భ్రమపడుతుంటాం. ఒక వస్తువుకు మీరు డబ్బు చెల్లించడం లేదంటే, అక్కడ మీరే ఒక వస్తువు అని అర్థం. మీ సమయం, శ్రద్ధ, వ్యక్తిగత సమాచారమే వారి పెట్టుబడి. మీరు ఫోన్ చూస్తూ గడుపుతున్న ప్రతి అదనపు నిమిషం ఈ కంపెనీల పాలిట ఒక బంగారు గుడ్డు. మీరు ఎంత ఎక్కువ సమయం స్క్రీన్‌కు అతుక్కుపోతే, ఆ కంపెనీల షేర్ల విలువ అంతగా పెరుగుతుంది. 2026 ముగిసే నాటికి సోషల్ మీడియా యాడ్ మార్కెట్ సుమారు రూ.26 లక్షల కోట్లకు చేరుకోనుందంటే, మన ఏకాగ్రతను వారు ఎంత ఖరీదైన వస్తువుగా మార్చారో అర్థం చేసుకోవచ్చు. మెటా, గూగుల్ వంటి సంస్థలు రోజుకు వేల కోట్లు సంపాదిస్తున్నాయంటే, దానికి ఇంధనం మన మెదడులోని డోపమైన్, మన చేతిలోని సమయమే!

### దిగ్భ్రాంతికర గణాంకాలు

2025--26 నివేదికల ప్రకారం ఇటీవలి గణాంకాలు చూస్తుంటే మనం ఎంతటి ప్రమాదకర స్థితిలో ఉన్నామో అర్థమవుతుంది. సగటు భారతీయుడు రోజుకు దాదాపు 6.5 గంటల సమయాన్ని ఇంటర్నెట్‌పై గడుపుతున్నాడు. ఇందులో మూడు గంటల కంటే ఎక్కువ సమయం కేవలం వినోదం, సోషల్ మీడియాకే పరిమితం. ఒకప్పుడు మనుషుల్లో పన్నెండు సెకన్లుగా ఉన్న అటెన్షన్ స్పాన్, ఇప్పుడు ఎనిమిది సెకన్లకు పడిపోయింది. ఒక గోల్డెన్ ఫిష్ అటెన్షన్ స్పాన్ తొమ్మిది సెకన్లు. అంటే మనం దానికంటే ఘోరంగా ఉన్నామన్నమాట! రోజుకు ఐదుగంటల కన్నా ఎక్కువ స్క్రీన్ టైమ్ ఉన్న టీనేజర్లలో ఆత్మహత్య ఆలోచనలు లేదా తీవ్రమైన ఒత్తిడి వచ్చే అవకాశం 35 శాతం పెరిగినట్లు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ నివేదిక చెబుతోంది. ఆన్‌లైన్ గేమింగ్ అడిక్షన్ వల్ల 2025లో భారతీయ కుటుంబాలు దాదాపు 50 వేల కోట్ల రూపాయలకుపైగా నష్టపోయినట్లు అంచనా.

### బయటపడటం ఇలా...

ఈ 'అడిక్షన్ ఎకానమీ'లో మీ విలువైన జీవితాన్ని, సమయాన్ని తాకట్టు పెట్టకండి. ఈ రోజే మీ డిజిటల్ ప్రయాణాన్ని నియంత్రించుకోండి. స్మార్ట్‌ఫోన్ కంటే మీ స్మార్ట్‌నెస్ గొప్పదని నిరూపించండి! మీ ఫోన్ స్క్రీన్‌ను రంగులు లేకుండా 'బ్లాక్ అండ్ వైట్'లో మార్చండి. రంగులు లేకపోతే మెదడుకు ఆ దృశ్యాలు ఆకర్షణీయంగా అనిపించవు, తద్వారా ఫోన్ వాడకం 30 శాతం తగ్గుతుంది. ప్రతి 20 నిమిషాలకు ఒకసారి, 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు చూడండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, మెదడుకు చిన్న విరామాన్ని ఇస్తుంది. డైనింగ్ టేబుల్, బెడ్రూమ్‌లో ఫోన్‌ను అనుమతించకండి. ముఖ్యంగా నిద్రపోయే గంట ముందు ఫోన్‌ను పక్కన పెట్టడం వల్ల 'మెలటోనిన్' హార్మోన్ ఉత్పత్తి సక్రమంగా జరిగి గాఢ నిద్ర పడుతుంది. మీ ఫోన్లోని సెట్టింగ్స్‌లో 'డిజిటల్ వెల్--బీయింగ్' ఆప్షన్ ద్వారా ప్రతి యాప్‌కు సమయాన్ని కేటాయించుకోండి. సమయం ముగియగానే యాప్ లాక్ అయ్యేలా చూసుకోండి. ఖాళీ సమయం దొరకగానే ఫోన్ తీయకండి. ఆ ఖాళీ సమయాన్ని ఆలోచనల కోసం, ప్రకృతిని గమనించడం కోసం కేటాయించండి. సృజనాత్మకత ఎప్పుడూ ఖాళీ మెదడులోనే పుడుతుంది.

## సైబర్ బాధిత దేశాల్లో రెండో స్థానంలో భారత్

## ఏఐని ఆయుధంగా మలుచుకుంటున్న నేరస్తులు..

## కృత్రిమ మేధ సాయంతో కొత్త తరహా నేరాలకు శ్రీకారం

# అమెరికా తర్వాత మనమే..



పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్, నకిలీ జాబ్ ఆఫర్స్.. తీరు ఏదైనా సైబర్ మోసాలు ఇప్పుడు నిత్యకృత్యం అయ్యాయి. ఇంటర్నెట్ వినియోగం అధికం అవుతున్న కొద్దీ నేరాల సంఖ్య పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సైబర్ మోసాలకు అత్యధికంగా గురవుతున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో నిలిచిందంటే ముప్పు తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సైబర్ నేరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం గణనీయంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. సైబర్ నేరగాళ్ల లక్ష్యంగా ఉన్న దేశాల్లో అమెరికా తర్వాత భారత్ నిలిచింది. భారత్‌లో ఆంగ్లం మాట్లాడే డిజిటల్ వినియోగదారులు అధికంగా ఉండటం, ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీలు వేగంగా విస్తరిస్తుండటమే ఇందుకు ప్రధాన కారణమని అమెరికాకు చెందిన టెక్నాలజీ దిగ్గజం మెటా పేర్కొంది. ప్రస్తుతం ఈ ముఠాలు ఒక ప్రొఫెషనల్ వ్యాపార సంస్థల తరహాలో అత్యంత వ్యవస్థీకృతమై పనిచేస్తున్నాయని తెలిపింది. వీరు తమ లక్ష్యిత వ్యక్తులను గుర్తించడానికి, భారీ స్థాయిలో మోసాలకు పాల్పడటానికి సోషల్ మీడియా, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్స్, ఇతర డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తున్నారని 2026 ప్రథమార్థానికి సంబంధించిన అడ్వర్సరియల్ థ్రెట్ రిపోర్ట్‌లో వెల్లడించింది.

### కోట్లాది ఖాతాలకు చెక్..

కంపెనీ విధానాలను ఉల్లంఘించిన, అలాగే మోసాలు, మోసపూరిత పద్ధతులు అవలంబించిన వ్యక్తులు, ప్రమాదకరమైన సంస్థలకు చెందిన 15.9 కోట్ల పైచిలుకు అడ్వర్టై?టజింగ్ ఖాతాలను, 1.09 కోట్ల కంటే ఎక్కువ ఫేస్‌బుక్, ఇన్‌స్ట్?రగామ్ ఖాతాలను, 6,00,000 ఫేస్‌బుక్ పేజీలను 2025లో తొలగించినట్టు మెటా ప్రకటించింది. గత ఏడాది మోసపూరిత అడ్వర్టై?టజింగ్ ఖాతాల్లో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రాకముందే 92% తొలగించినట్టు తెలిపింది.

### కొత్త తరహా మోసాలు..

ప్రజల బలహీనమైన పరిస్థితులను, మానసిక ఆందోళనను ఆసరాగా చేసుకుని కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని మెటా తెలిపింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి తక్కువ ధరలో అద్దె ఇళ్ల కోసం వెతికే వారిని లక్ష్యంగా చేసుకుని నకిలీ అద్దె ఇళ్ల ప్రకటనలను పోస్ట్ చేసే నెట్‌వర్క్‌లను పరిశోధకులు కనుగొన్నారు. మరో కలవరపరిచే ధోరణి ఏమంటే నకిలీ అంత్యక్రియల లైవ్‌స్ట్రీమ్ మోసాలు. ఇందులో అంత్యక్రియల సేవా నిర్వాహకులుగా నటిస్తూ ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను సైబర్ నేరగాళ్లు సంప్రదిస్తారు. లేని స్మారక సేవలను ప్రత్యక్ష ప్రసారం చేస్తామని చెప్పి అందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని మెటా తెలిపింది.

### సులభంగా నేరాలు..

భారత్‌లో సైబర్ నేరాలకు సంబంధించిన ఆర్థిక నష్టాలు భారీగా పెరిగాయి. 2024లోనే అంచనా వేసిన నష్టాలు రూ.22 వేల కోట్లు దాటాయి. ఇది సైబర్ దాడుల తీవ్రతను నొక్కిచెబుతోంది. ప్రస్తుతం అనేక ఫిషింగ్ మోసాలు ఏఐ ద్వారా రూపొందించిన సందేశాలతో జరుగుతున్నాయి. దీనివల్ల వాటిని గుర్తించడం మరింత కష్టతరంగా మారుతోంది. జెనరేటివ్ ఏఐ వల్ల మోసగాళ్లకు నేరం చేయడం సులభతరమైంది.

### ఏఐ ఆధారిత యాప్స్‌తో..

వాస్తవికమైనవిగా భ్రమించేలా సందేశాలను, నకిలీ ప్రొఫైల్స్‌ను, అత్యంత క్లిష్టమైన ఫిషింగ్ వెబ్‌సైట్స్‌ను సృష్టించడానికి నేరగాళు ఏఐని ఉపయోగిస్తున్నారు. డీప్‌ఫేక్ సాంకేతికత అసలైన కంటెంట్‌కు, మార్చిన కంటెంట్‌కు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని కనుగొనడం మరింత క్లిష్టతరం చేసింది. అశ్లీల చిత్రాలను రూపొందించే ఏఐ ఆధారిత యాప్స్ వెల్లువెత్తడం కూడా ఒక పెద్ద ముప్పుగా మారింది. ఈ సాధనాలతో వ్యక్తుల సమ్మతి లేకుండా నకిలీ నగ్న చిత్రాలను సృష్టిస్తున్నారు. వీటి ద్వారా వ్యక్తుల గోప్యతకు, వ్యక్తిగత భద్రతకు తీవ్రమైన ముప్పును కలిగి స్తున్నారు. వీటిని బహిర్గతం చేస్తామంటూ బెదిరించి వేధింపులకు, బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇటువంటి యాప్స్‌ను అరికట్టడానికి, వీటిని ప్రచారం చేసే లక్షలాది ప్రకటనలను తొలగించామని, ఆ సేవలను ప్రోత్స హించే అనేక ఖాతాలు, నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకున్నామని మెటా నివేదించింది.

### ఆగ్నేయాసియా నుంచి..

భారతీయ వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్న అనేక నెట్‌వర్క్‌లు ఆగ్నేయాసియాలోని మయన్మార్, కంబోడియా, లావోస్ వంటి ప్రాంతాల్లో వ్యవస్థీకృత స్కామ్ కేంద్రాల నుంచి పనిచేస్తున్నాయి. మోసగాళ్ల ముఠాలు ఒకే చోట స్థిరంగా ఉండటం లేదు. వీరు నిరంతరం తమ ప్రాంతాలను మారుస్తూనే మోసపూరిత విధానాలను మరింత మెరుగుపరుస్తున్నారని మెటా వెల్లడించింది.

## సెంచరీ(మి.యూ.)కి చేరువలో ఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగం

## మార్చి మొదటి వారంలోనే రికార్డు స్థాయికి చేరిన కరెంట్ వాడకం

## ఈపీడీసీఎల్ పరిధిలో 16 శాతం పెరిగిన విద్యుత్ డిమాండ్

## 34 డిగ్రీల ఉష్ణోగ్రతలే వినియోగ పెరుగుదలకు ఒక కారణం

## గ్యాస్ కొరతతో ఎలక్ట్రిక్ స్టౌలు, ఇండక్షన్‌ల వినియోగం మరో కారణం

# గ్యాస్ తంటాలు.. విద్యుత్ మంటలు



విశాఖపట్నం: ఎక్కడో విదేశాల్లో బాంబు దాడులు జరుగుతుంటేం ఇక్కడ విద్యుత్ మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. సాగర నగరంలో ఒకవైపు భానుడు నిప్పులు చెరుగుతుంటేం మరోవైపు అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ మేఘాలు ఇళ్లల్లో 'విద్యుత్ మంటలు' రేపుతున్నాయి. ఈ అసాధారణ పరిస్థితుల ప్రభావంతో నగరంలో విద్యుత్ వినియోగం గతంలో ఎన్నడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. మండుతున్న ఎండల నుంచి ఉపశమనం కోసం ఓవైపు ఏసీలు, కూలర్లు గిర్రున తిరుగుతుండగాం మరోవైపు యుద్ధం కారణంగా ఏర్పడిన గ్యాస్ కొరతకు ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టౌవ్‌ల వినియోగం ఊపందుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో గతేడాదితో పోలిస్తే ఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయికి చేరుకుంది. గత పది రోజులుగా రోజువారీ వినియోగంలో సుమారు 16 శాతం అదనపు లోడు నమోదవుతోంది.

### మార్చిలోనే మండుతున్న ఎండలు

నగరంలో ఎండల ప్రభావం మంటపుట్టిస్తోంది. నడివేసవి రాకముందే ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరుకుంటున్నాయి. దీంతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయికి చేరుతోంది. గాలిలో ఉష్ణోగ్రతలు 32--34 డిగ్రీల లోపే నమోదవుతున్నా.. ఉక్కబోత మాత్రం 40 డిగ్రీల ప్రభావాన్ని చూపిస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి వేసవి మరింత ఇబ్బందికరంగా ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలు ప్రజల్లో ఇప్పుడే గుబులు పుట్టిస్తున్నాయి. వేడి నుంచి ఉపశమనం పొందడానికి అంతా ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను విపరీతంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈపీడీసీఎల్ పరిధిలో మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ మొదటి వారం నుంచి విద్యుత్ వాడకం పెరుగుతుంది. కానీ ఈసారి మార్చి మొదటి వారం నుంచే డిమాండ్ గరిష్ట స్థాయికి చేరింది.

### 16 మిలియన్ యూనిట్లు అదనం

ఈపీడీసీఎల్ పరిధిలో మార్చి నెలలో ప్రతి రోజూ సగటున 78 నుంచి 81 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతుంటుంది. అయితే భానుడి ప్రతాపంతో ఈ వినియోగం గణనీయంగా పెరిగిపోయింది. గత కొద్ది రోజులుగా రోజువారీ సగటు విద్యుత్ వినియోగం కంటే 14 నుంచి 16 మిలియన్ యూనిట్లు అధికంగా నమోదవుతోంది. ప్రతి రోజూ వినియోగం సెంచరీకి (100 మిలియన్ యూనిట్లు) చేరువలో ఉండటం గమనార్హం. ఈ నెల 7వ తేదీన 96.50 మిలియన్ యూనిట్లు, 12వ తేదీన 96.37 మిలియన్ యూనిట్లుగా నమోదుకావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

### 'ఇండక్షన్' వినియోగం పెరుగుదల

విద్యుత్ వినియోగం పెరగడానికి కేవలం ఎండలు మాత్రమే కారణం కాదు.. విదేశాల్లో జరుగుతున్న యుద్ధం కూడా పరోక్షంగా ఈపీడీసీఎల్‌పై భారం వేసింది. యుద్ధం కారణంగా వంటగ్యాస్ సరఫరాలో అనిశ్?చతి, పెరిగిన సిలిండర్ ధరల ప్రభావం నేరుగా సామాన్యుడి వంటగదిపై పడింది. చాలామంది వినియోగదారులు వంటగ్యాస్‌కు బదులుగా ఇండక్షన్ స్టౌవ్‌లు, ఎలక్ట్రిక్ స్టౌవ్‌లు, ఇమ్మెర్షన్ హీటర్లను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా గృహ వినియోగంలో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. ఒక్కో ఇంట్లో వినియోగించే ఇండక్షన్ స్టౌవ్‌లు గ్రిడ్‌పై తీవ్రమైన అదనపు భారాన్ని మోపుతున్నాయి.

### అధికారుల కసరత్తు

శ్రీకాకుళం, విజయనగరం, రాజమండ్రి, ఏలూరు జిల్లాలతో పోలిస్తే విశాఖ నగరంలో డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. సాధారణంగా విశాఖలో ఈ సమయంలో 25 నుంచి 28 మిలియన్ యూనిట్ల వినియోగం ఉండాలి.. కానీ ఈసారి అది 31 మిలియన్ యూనిట్లు దాటుతోంది. పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడానికి ఏపీఈపీడీసీఎల్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. సాయంత్రం వేళల్లో (పీక్ అవర్స్) గరిష్ట డిమాండ్ 4800 మెగావాట్ల మార్కును దాటుతోంది. ఈ పరిస్థితుల్లో ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు తలెత్తకుండా తనిఖీలు చేపట్టడంతో పాటు, నిరంతర సరఫరా కోసం గ్రిడ్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించారు.

### విద్యుత్ పొదుపు పాటించాలి

డిమాండ్ పెరుగుతున్నా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. నిరంతరం సర్కిల్స్ వారీగా సమీక్షలు నిర్వహిస్తూ.. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. వినియోగదారులు కూడా అనవసరమైన విద్యుత్ వాడకాన్ని తగ్గించి సహకరించాలి.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
మంగళవారం - 24 - మార్చి - 2026

# తికమకపెట్టే ప్రశ్నలకు ఏఐ స్కోర్ ఎంతంటే..

## 'హ్యూమనిటీస్ లాస్ట్ ఎగ్జామ్'ను అధిగమించగలదా?




కృత్రిమ మేధ (ఏఐ) అసాధ్యాలను సుసాధ్యం చేస్తోంది. ఒకప్పుడు క్లిష్టంగా భావించిన మ్యాసివ్ మల్టీ టాస్కింగ్ ల్యాంగ్వేజ్ అండర్‌స్టాండింగ్ (ఎంఎంఎల్‌యూ) వంటి పరీక్షల్లో 90 శాతానికి పైగా స్కోరు సాధించి మనుషుల మేధస్సును సవాలు చేస్తోంది. అయితే, ఏఐ సామర్థ్యాన్ని కొలిచే పాత కొలమానాలు సరిపోవని భావించిన శాస్త్రవేత్తలు దానికి అత్యంత కఠినమైన పరీక్షలు సిద్ధం చేశారు. అదే 'హ్యూమనిటీస్ లాస్ట్ ఎగ్జామ్(హెచ్‌ఎల్‌ఈ). ఎంఎంఎల్‌యూ అనేది ఏఐ మోడల్స్ తెలివితేటలను, విజ్ఞానాన్ని, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని కొలవడానికి ఉపయోగించే ఒక అత్యంత ప్రజాదరణ పొందిన బెంచ్‌మార్క్ పరీక్ష. ప్రస్తుతం టెక్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారిన హెచ్‌ఎల్‌ఈ పరీక్ష వివరాలు, ఏఐ మోడల్స్ పనితీరుపై కథనం.

### ఏమిటీ హెచ్‌ఎల్‌ఈ? ఎందుకంత కఠినం?

ప్రపంచవ్యాప్తంగా 50 దేశాలకు చెందిన 500 సంస్థల నుంచి దాదాపు 1,000 మంది నిపుణులు సిద్ధం చేసిన 2,500 ప్రశ్నల సమాహారమే ఈ హెచ్‌ఎల్‌ఈ. సెంటర్ ఫర్ ఏఐ సేఫ్టీ, స్కేల్ ఏఐ పరిశోధకులు దీన్ని రూపొందించారు. ఏఐ మోడల్స్‌లోని లోపాలను ఎత్తిచూపడం, వాటి అసలు సామర్థ్యాన్ని పరీక్షించడం దీని లక్ష్యం. 100కు పైగా విభాగాల్లోని నిపుణులు పంపిన ప్రతి ప్రశ్న ప్రస్తుత ఏఐ మోడల్స్‌ను ఓడించడమే కాకుండా ఇద్దరు నిపుణుల సమీక్షను దాటాల్సి ఉంటుంది. ఈ ప్రశ్నలు ఎంత కఠినంగా ఉన్నాయంటే ఆయా రంగాల్లోని నిపుణుల మధ్యే 15.4% నుంచి 18% వరకు భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంటే, ఏ ఒక్క మనిషి కూడా అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పడం అసాధ్యం.



### గెలుపు ఎవరిది?

ఈ పరీక్ష ప్రారంభమైనప్పుడు (జనవరిలో 'నేచర్' పత్రికలో ప్రచురితమైన సమయానికి) అత్యుత్తమ ఏఐ మోడల్స్ కూడా 10 శాతం కంటే తక్కువ స్కోరుకే పరిమితమయ్యాయి. కానీ, గత కొద్ది నెలల్లోనే ఈ పరిస్థితి వేగంగా మారుతోంది.

### ఆందోళన కలిగిస్తున్న అంశాలు

ఈ పరీక్షలో బయటపడిన ప్రధాన లోపం 'కాలిబ్రేషన్ ఎర్రర్'. సమాధానం తప్పు అని తెలిసినా ఏఐ మోడల్స్ అది 100% సరైనదని మొండిగా వాదిస్తున్నాయి. ఇది భవిష్యత్తులో వైద్య రంగం లేదా ఆర్థిక రంగంలో ఏఐని వాడేటప్పుడు తీవ్రమైన ప్రమాదాలకు దారితీయవచ్చు. 'ఒక తప్పు సమాధానాన్ని తప్పు అని ఏఐ గుర్తించలేకపోవడం అనేది సాంకేతిక లోపం కాదు, ప్రస్తుత ఏఐ డిజైన్ లోనే ఉన్న ఒక నిర్మాణాత్మక సమస్య' అని నిపుణులు చెబుతున్నారు.

### కొలమానమే కరిగిపోతోందా?

ఏఐ సామర్థ్యం ఎంత వేగంగా పెరుగుతుందంటే దాన్ని కొలిచే 'యార్డ్‌స్టిక్' కూడా సరిపోవడం లేదు. అందుకే పరిశోధకులు 'హెచ్‌ఎల్‌ఈ రోలింగ్' పేరుతో నిరంతరం అప్‌డేట్ అయ్యే డైనమిక్ టెస్టింగ్ విధానాన్ని ప్రకటించారు. ఇందులో అత్యుత్తమ స్కోరు సాధించినంత మాత్రాన దానికి జనరల్ ఇంటెలిజెన్స్ వచ్చినట్లు కాదని, కేవలం అకడమిక్ ప్రశ్నల్లో నిపుణత సాధించినట్లేనని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఏది ఏమైనా మనిషి సృష్టించిన పరీక్షను మనిషి కంటే వేగంగా ఏఐ ఛేదిస్తుండటం విశేషం.

# హీట్‌కు హాట్ సొల్యూషన్ ఇదిగో కూల్ గ్యాడ్జెట్లు!



వేసవి వచ్చిందంటే బయట అడుగు పెడితే చాలు, సూర్యుడు తన వేడి గాలిని ముఖంపై కొడుతూ 'ఇంట్లోనే ఉండు' అని హెచ్చరిస్తూనే ఉంటాడు. కాని, టెక్నాలజీ తెచ్చిన ఈ చిన్న గ్యాడ్జెట్లు, సూర్యుడు తన వేడి ఎంత పెరిగినా 'ఉఫ్' నుంచి 'ఆహా!'గా మార్చేస్తాయి.

### ఫోనుకి బుజ్జి ఏసీ!

సమ్మర్‌లో గేమ్స్ ఆడుతున్నప్పుడు లేదా వీడియోలు చూస్తున్నప్పుడు మీ ఫోన్ వేడి పెనంలా మారిపోతుందా? అయితే మీ ఫోన్ చల్లబరచడానికి వచ్చేసింది ఈ మొబైల్ కూలింగ్ ప్యాడ్! ఇది మామూలు ఫ్యాన్ కాదు, ఇందులో ఉన్న అడ్వాన్స్ సెమీ కండక్టర్ టెక్నాలజీ మీ ఫోన్ టెంపరేచర్‌ను కేవలం సెకన్లలోనే తగ్గించేస్తుంది. అంటే బయట ఎండలు మండిపోతున్నా, మీ ఫోన్ మాత్రం వింటర్ వాతావరణంలో ఉన్నట్టే చిల్ అవుతుంది! దీనికి ఉన్న ఎల్‌ఈడీ డిస్‌ప్లే ఫోన్ ఎంత చల్లగా ఉందో ఎప్పటికప్పుడు చూపిస్తుంది. పైగా ఇందులోని మ్యాగ్నెట్ ఫీచర్ వల్ల ఫోన్ వెనుక సులభంగా అతుక్కుపోతుంది, మీరు గంటల తరబడి గేమింగ్ చేసినా లేదా లైవ్ స్ట్రీమింగ్ చేసినా ఫోన్ హ్యాంగ్ అవ్వదు, బ్యాటరీ కూడా వేడెక్కదు. ఆండ్రాయిడ్ లేదా ఐఫోన్.. ఏదైనా సరే, సెట్ అయిపోతుంది. ధర రూ. 700 మాత్రమే!

### మ్యాజిక్ గ్లాసెస్!

ఫోన్ చూసి చూసి మీ కళ్లు 'ఫ్రై' అయిపోతున్నాయా? బయటకి వెళ్దామంటే సూర్యుడు సెగలతో సినిమా చూపిస్తున్నాడా? ఇలా ఒకేసారి కళ్లకు రక్షణ, మైండ్‌కి రిలాక్సేషన్ ఇచ్చేందుకు వచ్చేసింది ఈ స్మార్ట్ బ్లూటూత్ గ్లాసెస్! ఇందులో ఇన్--బిల్ట్ స్పీకర్లు కూడా ఉన్నాయి. అంటే మీరు కళ్లజోడు పెట్టుకుంటే చాలు, పక్కన ఎవరికీ వినిపించకుండా మీ చెవుల్లో మ్యూజిక్ వినిపిస్తుంది. ఫోన్ తీయకుండానే కాల్స్ కూడా మాట్లేడేయొచ్చు. సాంగ్స్ మార్చుకోవచ్చు. ఇక ఇందులో ఉన్న ఫోటోక్రోమిక్ లెన్సులు ఇంట్లో ఉన్నప్పుడు బ్లూ లైట్ నుంచి, అదే అడుగు బయట పెట్టగానే సెకన్లలో కూలింగ్ గ్లాసెస్‌లా మారి కళ్లకు రక్షణ ఇస్తాయి. పైగా వర్షం పడినా, చెమట పట్టినా ఏమీ కాకుండా దీనికి వాటర్ రెసిస్టెన్స్ కూడా ఉంది. ధర రూ. 1,200 మాత్రమే!

### మంచు కురిపించే గొడుగు!

బయట ఎండలు మండిపోతుంటే.. గొడుగు పట్టుకున్నా సెగలు తగులుతూ చిరాగ్గా ఉందా? అయితే మీ పర్సనల్ ఏసీలాంటి ఈ బీఎన్‌ఎఫ్ సన్ అంబ్రెల్లాని చూస్తే మీరు ఫిదా అయిపోతారు! దీని లోపల ఒక బుజ్జి ఫ్యాన్ ఉండటమే కాకుండా, ఇది చల్లని నీటిని మంచులా చల్లుతుంది. అంటే ఎండలో వెళ్తున్నా, మీ గొడుగు కింద ఒక చిన్న మంచువాన కురుస్తుంది. కేవలం నాలుగు ఏఏ బ్యాటరీలు ఉంటే చాలు.. గాలికి తిరగబడని విండ్‌ప్రూఫ్ డిజైన్‌తో, అటు గాలిని.. ఇటు మంచు జల్లులను మీకు అందిస్తుంది. ఫ్రెండ్స్‌కి గిఫ్ట్ ఇవ్వడానికి కూడా ఇది ఒక అదిరిపోయే ఆప్షన్. ధర రూ. 5,900.

# సెమీకాన్ మార్కెట్ 300 బిలియన్ డాలర్లు

## 2035 నాటికి మార్కెట్ అంచనా
## ఏఐ, డేటా సెంటర్స్ వృద్ధి దన్ను
## డెలాయిట్ నివేదిక



న్యూఢిల్లీ: దేశీ సెమీకండక్టర్ల మార్కెట్ 2030 నాటికి మూడు రెట్లు పెరిగి 120 బిలియన్ డాలర్లకు చేరనుంది. అలాగే 2035 నాటికి 300 బిలియన్ డాలర్ల స్థాయికి వృద్ధి చెందనుంది. కృత్రిమ మేధ వినియోగం పెరుగుతుండటం, ఆటోమోటివ్ పరిశ్రమ వృద్ధి చెందుతుండటం, డేటా సెంటర్లు విస్తరిస్తుండటం తదితర అంశాలు ఇందుకు దన్నుగా నిలవనున్నాయి. టెక్నాలజీ, మీడియా, టెలికమ్యూనికేషన్స్ భవిష్యత్తుపై డెలాయిట్ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం ప్రస్తుతం 90 శాతం సెమీకండక్టర్లను భారత్ దిగుమతి చేసుకుంటోంది. అయితే, 2035 ఆఖరు నాటికి దేశీ డిమాండ్‌లో 60 శాతం చిప్స్‌ను స్థానికంగానే ఉత్పత్తి చేసుకోనుంది. 'భారత్‌లో సెమీకండక్టర్ మార్కెట్ 2024--25 ఆర్థిక సంవత్సరంలో సుమారు 45--50 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉండగా, గత మూడేళ్లుగా వార్షికంగా 20 శాతం మేర వృద్ధి చెందుతోందని అంచనా. ఈ నేపథ్యంలో ఏఐ, ఆటోమోటివ్స్, డేటా సెంటర్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ ఊతంతో 2030 నాటికల్లా 120 బిలియన్ డాలర్లకు, 2035 నాటికి 300 బిలియన్ డాలర్లకు చేరొచ్చు' అని డెలాయిట్ పేర్కొంది. దేశీయంగా సెమీకండక్టర్ల డిమాండ్‌లో మొబైల్ ఫోన్లు, ఆటోమోటివ్, కంప్యూటింగ్, డేటా సెంటర్లలాంటి సెగ్మెంట్ల వాటా 70 శాతం పైగా ఉండనుంది.

### ఐదేళ్లలో 50 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ..

ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) కింద ఇప్పటికే 10 ప్రాజెక్టుల్లోకి 19 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. వీటిలో ఎనిమిది ఔట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ ..టెస్ట్ (ఓఎస్ఏటీ) ప్లాంట్లు, ఒక సెమీకండక్టర్ ఫ్యాబ్ ఉన్నాయి. సుమారు 20--25 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో మరో 18--20 ప్రతిపాదనలు వివిధ దశల్లో ఉన్నాయి. 'వచ్చే ఐదేళ్లలో భారత్‌లో సెమీకండక్టర్ పరిశ్రమలోకి మరో 50 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రావొచ్చు. అలాగే 2030--2035 మధ్య ఇంకో 75--80 బిలియన్ డాలర్లు వచ్చే అవకాశం ఉంది. దీంతో ఈ వ్యవస్థ మరింతగా విస్తరిస్తుంది' అని నివేదిక వివరించింది.

### భారీగా ఉద్యోగాలు..

సెమీకండక్టర్ల వ్యవస్థ విస్తరించడంతో భారీ స్థాయిలో ఉద్యోగాల కల్పన కూడా జరగనుంది. 2035 నాటికి పరిశ్రమలో సుమారు 20 లక్షల ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఇందులో 30% ఉద్యోగాలు తయారీ కార్యకలాపాల్లో, 30% డిజైన్ సర్వీసుల్లో, మిగతా 40 శాతం ఇతరత్రా విభాగాల్లోనూ ఉంటాయి. ఈ నేపథ్యంలో పరిశ్రమ ఏటా 4,00,000--5,00,000 మందికి పరిశ్రమ సంబంధిత కోర్సులు, నైపుణ్యాల్లో శిక్షణనివ్వాల్సి ఉంటుందని నివేదిక వివరించింది. అయితే, ఈ సానుకూల పరిణామాలన్నీ కూడా వ్యూహాలను సరిగ్గా అమలు చేయడంపైనే ఆధారపడి ఉంటాయని వివరించింది. స్థలం, యుటిలిటీలు, మౌలిక సదుపాయాలకు సింగిల్ విండో విధానాన్ని అమలు చేసేందుకు కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం మరింత మెరుగుపడాల్సి ఉంటుందని పేర్కొంది. అలాగే, వార్షికంగా బడ్జెట్లో కేటాయింపులు, నిర్దిష్ట కాలపరిమితితో కూడుకున్న ప్రోత్సాహక స్కీములకే పరిమితం కాకుండా నిధుల లభ్యతపరంగా కచ్చితత్వం ఉండేలా జాతీయ స్థాయి ప్రోగ్రాంను రూపొందించాలని సూచించింది.

# ఇంధన భద్రతకు 'సౌర' భరోసా




ప్రస్తుత అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, గల్ఫ్ రీజియన్‌లో మారుతున్న పరిణామాలు ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థ ఎంత సున్నితమైందో మరోసారి గుర్తుచేశాయి. శిలాజ ఇంధనాల దిగుమతులపై భారీగా ఆధారపడే భారతదేశం వంటి దేశానికి ఇంధన భద్రత అనేది కేవలం ఆర్థిక అంశం మాత్రమే కాదు, అది ఒక వ్యూహాత్మక ప్రాధాన్యత. ఈ నేపథ్యంలో సౌరశక్తి వినియోగాన్ని గరిష్ట స్థాయికి చేర్చుకోవడమే మన ముందున్న ఏకైక మార్గం.

### దశాబ్ద కాలంలో ఇలా..

గడిచిన పదేళ్లలో భారత్ సౌరశక్తి రంగంలో అసాధారణ వృద్ధిని సాధించింది. భారీ సోలార్ పార్కులు, రూఫ్-టాప్ ఇన్‌స్టాలేషన్ల ద్వారా దేశీయ సోలార్ పవర్ సామర్థ్యం 130 గిగావాట్లకు చేరుకుంది. అయితే, సామర్థ్యం పెరుగుతున్న కొద్దీ ఆ విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించడంలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి.

భారీ ప్రాజెక్టులు.. వికేంద్రీకృత వ్యవస్థ

భారీ సోలార్ ప్లాంట్లు (ఎల్ఎస్ఎస్) తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వాటికి ప్రధాన అడ్డంకి ట్రాన్స్‌మిషన్ (సరఫరా) వ్యవస్థ. మారుమూల ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను నగరాలకు చేరవేయడానికి భారీ వ్యయంతో కూడిన కారిడార్లు అవసరం. దీనివల్ల విద్యుత్ నష్టాలు పెరగడం, మౌలిక సదుపాయాల కల్పనలో ఆలస్యం కారణంగా విద్యుత్ తరలింపు నిలిచిపోతోంది. దీనికి ప్రత్యామ్నాయంగా 'పీఎం సూర్య ఘర్' వంటి పథకాలు గృహ వినియోగదారులను ప్రోత్సహిస్తున్నాయి. ఇందులో భాగంగా విద్యుత్ ఎక్కడైతే ఉత్పత్తి అవుతుందో అక్కడే వినియోగిస్తున్నారు. దీనివల్ల గ్రిడ్‌పై ఒత్తిడి తగ్గుతుంది.

### గ్రిడ్ నిర్వహణలో సాంకేతిక ఇబ్బందులు



సాధారణంగా విద్యుత్ గ్రిడ్లు ఒకే దిశలో (పవర్ ప్లాంట్ నుంచి వినియోగదారుడికి) ప్రవహించేలా రూపొందించబడ్డాయి. కానీ రూఫ్-టాప్ సోలార్ వల్ల విద్యుత్ రెండు వైపులా ప్రవహిస్తుంది. దీనివల్ల గ్రిడ్ అస్థిరతకు దారితీసే ప్రమాదం ఉంది. సంపన్న వినియోగదారులు సోలార్ వైపు మళ్లడంతో డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు నష్టపోతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. కొన్ని రాష్ట్రాలు అదనపు ఛార్జీలు విధిస్తూ సోలార్ వినియోగాన్ని పరోక్షంగా నిరుత్సాహ పరుస్తున్నాయనే వాదనలున్నాయి.

### సవాళ్లు - పరిష్కారాలు

సౌర విద్యుత్ ఉత్పత్తి మధ్యాహ్నం వేళలో గరిష్టంగా ఉంటుంది, కానీ ఆ సమయంలో గృహాల్లో వినియోగం తక్కువగా ఉంటుంది. సాయంత్రం వేళల్లో డిమాండ్ పెరిగినప్పుడు సౌర ఉత్పత్తి ఉండదు. దీనినే అంతర్జాతీయంగా 'డక్ కర్వ్' సమస్య అంటారు. దీనిని అధిగమించడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. పగటిపూట మిగిలిన విద్యుత్‌ను భద్రపరిచి రాత్రి వేళల్లో వాడుకోవాలి. విద్యుత్ సమృద్ధిగా ఉన్న సమయంలో రేట్లు తగ్గించి వినియోగదారులను ఆ సమయంలోనే ఎక్కువ విద్యుత్ వాడేలా ప్రోత్సహించాలి.

### సరికొత్త వ్యూహం.. సోలార్, ఈవీ అనుసంధానం

ప్రస్తుతం భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కొరత. ప్రభుత్వం పీఎం-డ్రైవ్ పథకం ద్వారా ఛార్జింగ్ స్టేషన్లను విస్తరించాలని చూస్తోంది. సగటున ఒక ఇంటిపై ఉండే 3 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ నుంచి వచ్చే మిగులు విద్యుత్ తక్కువగా ఉండొచ్చు. కానీ ఒక అపార్ట్‌మెంట్ లేదా కాలనీలోని ఇళ్లన్నీ కలిపి ఆ మిగులు విద్యుత్‌ను అక్కడే ఉండే పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ పాయింట్లకు మళ్లించవచ్చు. తూత్తుకుడిలోని వీవోసీ పోర్ట్ ఇప్పటికే ఈ నమూనాను విజయవంతంగా అమలు చేస్తోంది. స్థానిక సౌర విద్యుత్‌ను అక్కడే ఈవీ వినియోగానికి అనుసంధానించడం ద్వారా భారీగా ఖర్చు తగ్గించుకున్నారు. భారతదేశ ఇంధన భవిష్యత్తు సౌరశక్తి, ఎలక్ట్రిక్ వాహనాల అనుసంధానంలోనే ఉంది. డిస్కంలు సోలార్‌ను ఒక ముప్పుగా కాకుండా ఒక అవకాశంగా భావించి స్మార్ట్ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. అప్పుడే నిజమైన ఇంధన స్వయంసమృద్ధిని సాధించగలం.

# 'అసలుకు అచ్చుగుద్దినట్లు చేస్తే ఊరుకోం'

## సీడ్యాన్స్ 2.0ను నిలిపేసిన చైనా
## కాపీరైట్ నిబంధనల ఉల్లంఘనలే కారణం




**ప్రపంచవ్యాప్తంగా టిక్‌టాక్, క్యాప్‌కట్ వంటి యాప్‌లతో సంచలనం సృష్టించిన చైనా కంపెనీ 'బైట్‌డ్యాన్స్'కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తన ప్రతిష్టాత్మకమైన ఏఐ వీడియో జనరేషన్ మోడల్ 'సీడ్యాన్స్ 2.0' గ్లోబల్ లాంచ్‌ను కంపెనీ నిరవధికంగా నిలిపివేసింది. హాలీవుడ్ అగ్రశ్రేణి నిర్మాణ సంస్థల నుంచి కాపీరైట్ ఉల్లంఘన నోటీసులు రావడమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది.**

### వివాదానికి కారణం ఇదే..

సీడ్యాన్స్ 2.0 సృష్టించే వీడియోలు అచ్చం హాలీవుడ్ భారీ బడ్జెట్ చిత్రాలను తలపిస్తున్నాయి. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన కొన్ని క్లిప్స్ చిత్ర పరిశ్రమను విస్మయానికి గురిచేశాయి. అందులో హాలీవుడ్ నటులు బ్రాడ్ పిట్, టామ్ క్రూజ్ మధ్య జరిగిన పోరాట దృశ్యాలు రియలిస్టిక్‌గా ఉన్నాయి. ఐకానిక్ క్యారెక్టర్లుగా పేరున్న స్పైడర్ మ్యాన్, వెనమ్ వంటి సూపర్ హీరోలతో పాటు ప్రముఖ యానిమేషన్ క్లిప్‌లను ఈ ఏఐ మోడల్ అత్యంత నాణ్యతతో సృష్టించింది. దాంతో తమ మేధో సంపత్తిని అనుమతి లేకుండా ఈ మోడల్‌కు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించారని హాలీవుడ్ స్టూడియోలు మండిపడుతున్నాయి.

### హాలీవుడ్ దిగ్గజాల ధ్వజం

ప్రముఖ నిర్మాణ సంస్థ డిస్నీ గత నెలలోనే బైట్‌డ్యాన్స్‌కు 'సీజ్ అండ్ డెసిస్ట్' (నిలిపివేత) లేఖను పంపింది. తమ కంటెంట్‌ను అనుమతి లేకుండా వాడుకున్నారని డిస్నీ ఆరోపించింది. మరోవైపు, పారామౌంట్ స్కైడాన్స్ సైతం రంగంలోకి దిగింది. 'స్టార్ ట్రెక్, ది గాడ్ ఫాదర్, సౌత్ పార్క్ వంటి మా ఐకానిక్ చిత్రాల హక్కులను బైట్‌డ్యాన్స్ ఉల్లంఘించింది' అని పారామౌంట్ స్పష్టం చేసింది. సీడ్యాన్స్ 2.0 ప్రస్తుతం చైనాలో మాత్రమే అందుబాటులో ఉంది. ఈ ప్లాట్‌ఫామ్‌ను ప్రొఫెషనల్ ఫిల్మ్ మేకింగ్, ఇ-కామర్స్, అడ్వర్టైజింగ్ రంగాల్లో విప్లవాత్మక మార్పుల కోసం రూపొందించారు. ఒకవేళ ఇది గ్లోబల్ మార్కెట్లోకి వస్తే హాలీవుడ్ ఉనికికే ప్రమాదమని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కలెక్టరేట్ భవన ఆవరణలో రోడ్ల నిర్మాణం చేపట్టాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట మార్చి 23 (లోకల్ గైడ్:నారాయణపేట జిల్లానూతన కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. సోమవారం సింగారం మలుపు దారి వద్ద నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టరేట్ భవనాన్ని కలెక్టర్ సోమవారం పరిశీలించారు. భవనం ఆవరణ లో అంతర్గత రహదారుల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రధాన రహదారికి కలెక్టరేట్ భవన సముదాయం వరకు సమాంతరంగా రోడ్డు వేయాలన్నారు. అలాగే భవన సముదాయానికి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను అక్కడి నుంచి తొలగించి కొద్ది దూరంలో ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. భవనం చుట్టూ నాలుగు వైపులా మొక్కలు పెట్టి గ్రీనరీ ఏర్పాటు చేయాలని డీఆర్డీవో మొగులప్ప కు చెప్పారు. కలెక్టరేట్ సముదాయంతో పాటు బయట రోడ్లు, ఇతర పనుల్లో వేగం పెంచాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీ.ఈ.ఈ రాములు, పంచాయతీ రాజ్ ఈ ఈ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి......

జిల్లా ఎస్పీ నితికా పంత్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ నితికా పంత్ ప్రజావాణిలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని,వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎఎస్పీ,డిఎస్పీ,సిఐలతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య పరిస్థితి,పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటు,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలియజేశారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తు ప్రతి సోమవారం ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని,బాధితులు,సమస్యలు ఉన్నవారు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ చైర్మన్‌గా నియమితులైన

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు శుభాకాంక్షలు తెలిపిన

కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ చైర్మన్‌గా నియమితులైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారుగారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ గా ఆయన కాంగ్రెస్ పార్టీ పెద్దల సమక్షంలో ప్రమాణ స్వీకార చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాన్ని అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపామన్నారు. రాష్ట్ర ఓబిసి సెల్ చైర్మన్ గా నియామకం కావడం ఎమ్మెల్యే శంకరన్న నిబద్ధతకు తన పనితనానికి పార్టీ అధిష్టానం గుర్తించి రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ గా నియమించడం సంతోషంగా ఉందని తాండ్ర విశాలారెడ్డి తెలిపారు. పార్టీకి, ముఖ్యంగా ఓ బీసీల వర్గాల అభివృద్ధికి శంకరన్న నాయకత్వం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే తో పాటు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా, అదనంగా రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ గా పదవి రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అయన కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మార్చి 25న పెన్షనర్లు నిరసన దినం పాటించండి.

హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొండూరు గోపాల్ రెడ్డి....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి23(లోకల్ గైడ్ న్యూస్):భారత పార్లమెంట్ పెన్షనర్లకు వ్యతిరేకంగా వాలిడేషన్ ఆక్ట్ ను ఆమోదించి సంవత్సరం అయినందుకు నిరసనగా దేశంలోని పెన్షనర్లు అందరూ 25 మార్చిన నిరసన దినం పాటించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొండూరు గోపాల్ రెడ్డి కోరారు. వ్యాలిడిషన్ యాక్ట్ చట్టరూపం దాల్చి ఈ నెల 25వ తేదీకి



ఒక సంవత్సరం అవుతున్న సందర్భంగా ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు హనుమకొండ రామ్ నగర్ లోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పెద్ద ఎత్తున పెన్షనర్లతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈనెల 25న జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు నిర్వహించే నిరసన దినాన్ని విజయవంతం చేయడానికి చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి. కుమారస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందుల సంజీవరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ఎం.డి.ఖాజా నయీముద్దీన్, ఉపాధ్యక్షురాలు పగడాల సరళ, నారాయణరావు, వివిధ యూనియన్ల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గం హాజరయ్యారని తెలిపారు.

## షాద్ నగర్ దేవి గ్రాండ్ లో "టీడబ్లుజెఎఫ్" సమావేశం..

బ్లాక్మెయిల్ గాళ్ల భరతం పడదాం..

జర్నలిస్టుల సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఖాజాపాషా కేపి

జర్నలిస్టులు ఐక్యతగా ఉండాలి: రాష్ట్ర సభ్యులు కెపి

జర్నలిజాన్ని పార్ట్ టైం వృత్తిగా స్వీకరించండి – మోహన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)నకిలీల పేరుతో మోసాలు చేస్తున్నారు.. పేరున్న పత్రికల పేర్లు చెప్పి దందాలు నడిపిస్తున్నారు.. బ్లాక్మెయిల్ తో పాటు దాడులకు పాల్పడుతున్నారు.. జర్నలిజం స్థాయిని దిగజారుస్తున్న ఇలాంటి వ్యక్తులపై నడుంబిగించాల్సిన అవసరం ఉంది.. కలిసికట్టుగా పోరాడుదాం.. ఇలాంటి నకిలీ గాళ్ళ



గుట్టును రట్టు చేద్దాం.. అని సీనియర్ జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఎండి ఖాజాపాషా (కెపి) పిలుపునిచ్చారు. షాద్ నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ లో సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ సమావేశాన్ని డివిజన్ అధ్యక్షుడు జే. రాఘువేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నకిలీ జర్నలిస్టుల కారణంగా జర్నలిస్టులం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. మూడు దశాబ్దాల పైగా జర్నలిజంలో విలువలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగామని, ఇలాంటి విలువలు లేని వ్యక్తుల వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బతకడానికి చాలా మార్గాలు ఉన్నాయి.. జర్నలిజాన్ని కేవలం సేవల కోసం మాత్రమే ఉపయోగించాలని సూచించారు. జర్నలిజంను పార్ట్ టైం గా చేసుకొని ప్రతి ఒక్కరు ఏదో ఒక వృత్తి ద్వారా సంపాదించుకోవాలని అన్నారు. అదేవిధంగా జర్నలిజంపై తగిన శిక్షణ పొంది జర్నలిజం స్థాయిని పెంచాలని సూచించారు. వార్తలు రాసే వారే జర్నలిస్టులని, బ్లాక్మెయిల్ చేసేవారు నకిలీ జర్నలిస్టులని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం అంకిత భావంతో పని చేసినప్పుడే జర్నలిస్టుగా గుర్తింపు పొందుతామని వెల్లడించారు. సభ్యులు కోరినట్లు ఏప్రిల్ మొదటి లేదా రెండో వారంలో జర్నలిస్టులకు తరగతులు నిర్వహించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

### జర్నలిస్టులు అని దాడులు చేస్తారా.. జర్నలిస్ట్ కేపి

జర్నలిస్టులు అంటే సంఘటన స్థలానికి వెళ్లాలి.. ఫోటోలు, వీడియోలు తీయాలి.. వార్తలు రాయాలి.. అంతేతప్ప అవతలి వ్యక్తుల మీద దాడి చేసే హక్కు ఎవరిచ్చారు.. ఇలా దాడులకు పాల్పడే వారిని జర్నలిస్టులు అంటారా.. అని జర్నలిస్ట్ కేపీ విరుచుకుపడ్డారు. ఫరూక్ నగర్ మండలం విఠ్యాల గ్రామంలో కొందరు జర్నలిస్టుల పేరు మీద ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరు అసలు జర్నలిస్టులో.. ఎవరు నకిలీ జర్నలిస్టులో.. అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నకిలీల కారణంగా అసలైన జర్నలిస్టులు బదనాం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రిపోర్టర్లు అంటేనే తరిమికొట్టే పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. షేక్ జర్నలిస్టుల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. జర్నలిస్టులు కనీస డిగ్రీలతో తమను తాను తీర్చిదిద్దుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. గతంలో ఎల్బీనగర్ విలేకరుల వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చినందుకు స్థానిక విలేకరిపై దాడికి ప్రయత్నించారని గుర్తు చేశారు. ఇలాంటి వాటిని నిరోధించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని, పోలీసులను, అధికారులను కలిసి వినతి పత్రాలు అందించాలని సూచించారు. డబ్బులకు అలవాటు పడి విలువలను చంపుకునే సంస్కృతికి ప్రతి ఒక్కరూ స్వస్తి చెప్పాలని సూచించారు. ఏ సమస్య ఉన్న జర్నలిస్టులందరికీ తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### శిక్షణ ఇవ్వండి..

జర్నలిస్టులకు సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని సరైన మార్గంలో నడిపే ప్రయత్నం చేయాలని అధ్యక్ష కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, నరేష్, సీనియర్ జర్నలిస్ట్ రంగనాథ్, సంజీవ్ కుమార్, బాల రాజేష్, లక్ష్మణ్, రమణ, ఖాజా సోహెల్, సాయినాథ్ రెడ్డి, షకీల్, రాము, జిల్లా నాయకులు నర్సింహ రెడ్డి, ఖాజా సోహెల్, పలువురు జర్నలిస్టులు సమావేశంలో అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల జాబితా ఒకటి తయారు చేసి అధికారులకు, పోలీసులకు ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ బ్లాక్మెయిల్ కార్యకలాపాలకు పాల్పడుతున్న జర్నలిస్టుల ఆట కట్టించాలని మరికొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల్లో ఐక్యత లేకపోవడం వల్ల కూడా వేరే వాళ్ళు, నకిలీలు రంగ ప్రవేశం చేస్తున్నారని మరికొందరు పేర్కొన్నారు. ప్రెస్ కార్డులు ఇవ్వడం ద్వారా అసలైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని మరికొందరు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి నరేష్ జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, టి. సంజీవ్ కుమార్, సరాపు రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు రాకే ష్ , ఖాజా సోహెల్, చందర్ రాజు, భాస్కర్, నరేందర్, సురేందర్, ధరశీపాల్, షకీల్, ఆనంద్, అజీమ్, శేఖర్, రాజు, రియాజ్, అశోక, ఆవుల రమేష్ , దర్శనం శంకర్, జగన్, మురళీ తదితరులు పాల్గొన్నారు..

## షాద్ నగర్ లో ఘనంగా భగత్ సింగ్ విగ్రహావిష్కరణ

విప్లవ వీరుల ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్



( లోకల్ గైడ్ షాద్ నగర్)భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహావీరులు భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో వారు ముఖ్య వక్తలుగా ప్రసంగించారు.వక్తలు తమ ప్రసంగాల్లో భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్‌లు కేవలం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరులు మాత్రమే కాకుండా, సమాజంలో సమానత్వం, శోషణ రహిత వ్యవస్థ కోసం పోరాడిన గొప్ప విప్లవకారులని పేర్కొన్నారు. వారు భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపుతూ యువతలో ఆలోచనా స్వేచ్ఛ, ధైర్యం, త్యాగస్ఫూర్తిని నింపారని అన్నారు.భగత్ సింగ్ తన రచనలు, ప్రసంగాల ద్వారా సామాజిక అసమానతలు, కుల వివక్ష, ఆర్థిక దోపిడీపై తీవ్రంగా స్పందించారని, ఆయన కలలుగన్న సమాజం శోషణలేని సమాజమని వక్తలు వివరించారు. నేటి పరిస్థితుల్లో దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా రంగంపై తగ్గుతున్న నిధులు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, సామాజిక అసమానతలు, ఇవి భగత్ సింగ్ భావజాలానికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వక్తలు ప్రభుత్వాలపై విమర్శలు గుప్పిస్తూ విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు హక్కులుగా అందాల్సిన సేవలను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో భగత్ సింగ్ చూపిన మార్గంలోనే యువత పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ... విద్యారంగాన్ని రక్షించడానికి విద్యార్థి ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజా ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ మాట్లాడుతూ భగత్ సింగ్ భావజాలం కేవలం చరిత్ర పాఠాల్లో



కాకుండా నేటి సమాజంలో కూడా ఆచరణలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు, యువజనులు విమర్శనాత్మక ఆలోచనతో సమాజ సమస్యలను అర్థం చేసుకుని పోరాటాలకు నాయకత్వం వహించాలని సూచించారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటప్ప మాట్లాడుతూ... నాడు తెల్ల దొరలకు వ్యతిరేకంగా అమరులు భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ పోరాడుతూ అతి చిన్న వయసులో ఉరికొయ్యలని ముద్దాడితే నేటి పాలకులు మళ్లీ విదేశీ గుత్త పెట్టుబడిదారులకు దాసోహం అవుతూ ఆర్థిక సంపదను దోచిపెట్టాడే కాకుండా దేశ సార్వభౌమత్వాన్ని కూడా అమెరికా లాంటి దేశాలకు తాకట్టు పెట్టుకున్న సందర్భంలో యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు కార్మిక సంఘాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమము జె వి వి కురుమయ్య అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల విద్యాధికారి టీ మనోహర్ జె వి వి రాష్ట్ర కార్యదర్శి పి వెంకటరమణ గ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నర్సింలు జేఏసీ నాయకులు జనార్దన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్,టీ జి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ ,జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, యువసత్తా లక్ష్మణ్ కుమార్, సిఐటియు నాయకులు చంద్రమౌళి, ఐద్వా లక్ష్మి , వివిధ ప్రజా సంఘాలు నాయకులు మహమ్మద్ బాబు కావాలి రాజు అదిల్, చరణ్,బబ్లు, అజయ్ రెడ్డి, చెర్రీ యశ్వంత్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అధిక మొత్తంలో పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది

## తెలంగాణ రాష్ట్ర ఓబిసి విభాగం చైర్మన్ గా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రమాణ స్వీకారం

శుభాకాంక్షలు తెలిపిన కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్‌గా నియమితులైన షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా కలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గాంధీభవన్ లో ఆయనను కలుసుకుని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్టీకి, ముఖ్యంగా ఓబీసీ వర్గాల అభివృద్ధికి శంకర్ నాయకత్వం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో ఆయనకు ఉన్న అనుభవం, కృషి ఈ కొత్త బాధ్యతలో మరింత ప్రతిఫలిస్తుందని తెలిపారు.అలాగే, శంకర్ ఈ పదవిలో విజయవంతంగా పనిచేసి పార్టీకి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు..

## లక్కీడ్రా విజేతలకు బహుమతుల పంపిణీ



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం కల్చరల్ : నగరంలోని బోనకల్ రోడ్డు శ్రీరాం హిల్స్ లోని ఎస్ ఆర్ కాంప్లెక్స్ లో హైదరాబాద్‌కు చెందిన 'స్పార్క్లా జ్యువల్స్' ఆధ్వర్యంలో ఈ నెల 21,22వ తేదీల్లో నిర్వహించిన 'స్వర్ణ ఉత్సవం' ప్రదర్శన ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీడ్రా విజేతలకు సోమవారం నగదు బహుమతులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అందజేశారు.వినియోగదారులకు చేరువగా వినూత్న డిజైన్లు..ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ జ్యువెలరీ సంస్థ స్పార్క్లా వారు ఖమ్మం నగర వాసుల కోసం ప్రత్యేకంగా ఈ ప్రదర్శనను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, సరికొత్త మోడళ్లు, ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన ఆభరణాలను అందుబాటులోకి తీసుకువచ్చారని కొనియాడారు. కేవలం వ్యాపారమే కాకుండా, లక్కీడ్రా ద్వారా వినియోగదారులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందించడం సంతోషకరమన్నారు. ఇలాంటి ప్రదర్శనలు స్థానిక ప్రజలకు నాణ్యమైన బంగారు ఆభరణాలను ఎంచుకునేందుకు చక్కని వేదికగా నిలుస్తాయని ఆయన వివరించారు.లక్కీడ్రా విజేతలు వీరే..లక్కీడ్రాలో శ్రీరాం హిల్స్‌కు చెందిన వై. కృష్ణ ప్రసాద్ ప్రథమ బహుమతిగా రూ. 25,111 నగదును అందుకోగా, ఎ. వరలక్ష్మి ద్వితీయ బహుమతిగా రూ. 15,111 నగదును గెలుచుకున్నారు.

## తల్లిదండ్రుల స్మృతిలో సేవా చైతన్యం గొప్పది

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేసిన సర్పంచ్ బుగ్గ కృష్ణయ్య



( లోకల్ గైడ్ షాద్ నగర్)మొగిలిగిద్ద గ్రామ పంచాయతీ అభివృద్ధి పట్ల నిబద్ధతను చాటుతూ, తన తల్లిదండ్రులు బుగ్గ పోచయ్య గోపమ్మ గారి జ్ఞాపకార్థం గ్రామ సర్పంచ్ బుగ్గ కృష్ణయ్య గారు వైకుంఠ రథాన్ని గ్రామానికి అందజేశారు. గ్రామ ప్రజలకు అవసరమైన ఈ సదుపాయం ద్వారా సేవా భావాన్ని మరింత



బలపరిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు రథాన్ని ప్రారంభించి, కృష్ణయ్య గారి సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు ముందుండి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సర్పంచులు గీత వీరేశం, కృష్ణవేణి నరేందర్, గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\